ఆంధ్ర సచిత్ర వార పత్రిక



29-7-77 75 పైసలు


ఇంటికి ఒక ప్రెస్టీజ్‌ని
తీసుకువెళ్ళండి
Prestige
–దాని ధరలో ¼ ధరకే
లక్ష్మీవిలాస బ్యాంక్ లిమిటెడ్ మిగిలిన మొత్తం
8 నెలల కాలంలో 6 వాయిదాలలో చెల్లించడానికి
మీకు సహాయం చేస్తుంది.
LVB

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాదుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం 29–7–'77
పింగళనామ సం. నిజ ఆషాఢమాస శు చతుర్థశి
సంపుటము 70 సంచిక 48

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

★

పోస్టులో ఏడాది చందా రు. 41–60
ఆరు మాసాలచందా రు. 20–80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
పద్మప్రియ
(ఫొటో : వేవి)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :



ఫాలాక్షుని డైరీ

అట్టమీదబొమ్మ

మీ 1.7.77 ఆంధ్రసచిత్రవారపత్రిక ముఖచిత్రం చాలా అత్యంత ఆకర్షణీయంగా, హుషారైన, చలాకీగా ఉండే ఒంటరిగారి పోటోచూడ ముచ్చటగా ఉంది మీరు యీ మధ్యనే ముఖచిత్రం మీద ఇంట్రెస్టు చూపిస్తున్నారు. తేది 10 6 77, 17.6 77, 24.6 77, 1 7 77 ముఖచిత్రములు టాప్. కలకాలం కూడా మీరు ఇలాంటి చిత్రాలు ప్రచురిస్తారని ఆశిస్తాను.

ఇక పోతే మీరు ఈ మధ్య కొన్ని కార్టూన్స్ మరి చెత్తవి కూడా ప్రచురిస్తున్నందులకుబాధగా ఉంది. సినీమా విశేషాలలో శ్రీ శ్రీనివాస్, మరి దాసరికి గడుసరిఅని, శోభన్ కి హీమాన్ అని ఇలాకొన్ని పేర్లు పెడుతూ దాసరి శోభన్ నే ఎంతసేపు పొగడటం ఏమి బాగా లేదు. ఈ విషయంలో శ్రీనివాస్ శ్రద్ధ వహించాలి

కథలు, నవల్స్ మామూలే. పైన నేను వ్రాసినవి నా అభిప్రాయాలు మాత్రమే.

కె సాయికుమార్, (విశాఖపట్నం)

కథలు

మీ (మా) తే1 5.7.77 దీ వారపత్రిక శ్రీవిద్య ముఖచిత్రంతో పంచరంగుల రామచిలుకలా వచ్చి నా అరచేతులో వ్రాలింది. ఇన్నాళ్ళు ముఖచిత్రాలు సెక్సీగా ఉంటున్నాయి. విచారిస్తున్న నాకు పై ముఖచిత్రం చూసిన తరువాత ఎంతో సంతోషంగా ఉంది. పగిలిపోయిన రికార్డు కథ చాలా బాగుంది. 11వ పేజీలో కాటూరిగారు వ్రాసిన కార్టూన్ ఎంతో విలువైంది. పాలాక్షునిడైరీ విశేషాలు మాకు ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని, ఆందోళన్ని కలిగిస్తున్నాయి. శ్రీనివాస్ గారు అందిస్తున్న సినిమా విశేషాలు ఎంతో ఆసక్తిదాయకంగా ఉన్నాయి. కానివిమర్శిస్తె మరింత బాగుంటుంది. అని యిది ఎన్నోసారి వ్రాయడమో నాకు గుర్తులేదు.

కోట వెంకటరమణ, (బరంపురం)

సీరియల్

నేను ప్రతిసారి పత్రిక కొని చదువుతాను ముఖచిత్రం సింపుల్ కపాడియా చాలా బావుంది. ఒకకన్య చెప్పినకథ సీరియల్ చాలబావుంది. కార్టూన్లు మరీ బోరుగా ఉంటున్నవి. కళాకారులిద్దరూ కథ పర్వాలేదనిపించింది.

వి. శేషగిరిరావు, (గంగవరం)

కార్టూను

చిటుకుల చిటపటలు (కార్టూన్) బాలా బాగుంది. మొత్తానికి పత్రిక బాగుందని చెప్పాలి.

ఎం. విశాకరరెడ్డి, (వావిళ్ళ)

ప్రభుత్వ ఓడల్లో దొంగ రవాణా!

76 సంవత్సరం ఏప్రియల్ నుంచి, 77 మార్చి వరకూ ఎమర్జన్సీ అమలు కాలంలో విదేశీ సరుకుల రహస్య రవాణాలను ఆపే యత్నంలో జరిపిన దాడులలో 40 ఓడలు దొరికాయట ఈ సంఖ్యలో ఓ రెండు భారత ప్రభుత్వానికి చెందినవే నట! హవ్వరా!

ప్రపంచ చరిత్రలో అపూర్వం

తమిళనాడు పొలిటిక్స్ ఆ దశ ఏ నాడో దాటి పొలి(ట్రి)టిక్స్ దశకు పోయాయి. కాంగ్రెసు దిగి డి. ఎం. కె గద్దె ఎక్కింది. ఆనక డి. ఎం. కె. దిగి ఎ. ఐ. ఏ. డి. ఎం. కె. గద్దె ఎక్కింది ప్రఖ్యాత తమిళ నటుడు ఎం. జి. రామచంద్రన్ ఆ పార్టీ ఐదేళ్ళ క్రితం స్థాపించాడు. ఆ పార్టీ యీ ఐదేళ్ళలో పెరిగి యీ నాడు తమిళనాడును చేపట్టింది. నటుడు రామచంద్రన్ యీనాడు తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు. ఓ నటుడు ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవడం ప్రపంచ చరిత్రలో నేయిది మొట్ట మొదటి సారనిఅందరూ అంటున్నారు. ఇరుక్కలాం.

కంప్యూటర్లని మించిన మేధాశక్తి!

భారతదేశానికి చెందిన శకుంతల అనే ఆవిడ కంప్యూటర్లకన్నా వేగంగా ఎట్టి క్లిష్టమైన లెక్కనైనా చటుక్కున నోటి లెక్క చెప్పేసంతసునాయాసంగా, కరెక్టుగా చెప్పగలదట. ఆవిడ అపార మేధస్సును యావత్ ప్రపంచమూ ముక్కున వేలేసుకుంటూ ఒప్పుకున్నారట. అయితే కంప్యూటర్ల కన్నా తక్కువ కాలంలో అంత కరెక్టుగా చెప్పగల యీమె మెదడు ఎటువంటి శక్తి కలదో అని ఆశ్చర్యపోయి, ఆ మెదడును పరిశీలిస్తే అని అమెరికా డాక్టర్లు, మనోతత్వ వేత్తలూ ఆలోచిస్తున్నారట.

యువరాజా వితరణ!

సౌదీ అరేబియానుంచి లండను వెళ్ళిన ఓ రాజకుమారుడు లండనులో పన్నెండు వేల పౌనులు పెట్టి ఓ రోల్స్ రాయిస్ కారు కొనుక్కుని, ఓ డ్రయివర్ని పనిలో చేర్చుకుని, ఆ కారులో వారం పది రోజులు లండనంతా తిరిగి, విసుగొచ్చి నేను మా వూరు పోతాను. నన్ను విమానాశ్రయంలో దింపై అని డ్రయివరుతో చెప్తే ఆ డ్రయివరు అంతపనీ చేసి, విమానమెక్కబోయే ముందా యువరాజుతో 'రాజాగారూ, కారెలా సంపాలి' అనడిగితే యువరాజు ముక్కున వేలేసుకుని "కారా. పంపడవేస్టి: నువ్వే తీసేస్కో" దాన్ని అనేసి చక్కా పోయాట్ట! యువరాజుకదా మరి!!

పోలీసులకు పని కల్పించిన ప్రేమాయణం!


ఇంగ్లండ్ బెడ్ ఫోర్డ్ లో ఓ ప్రేమికుల జంట వీధికి వెళ్లి జామ్మున ఒకరినొకరు ముద్దు పెట్టేసుకుని, ఆనక కామం వుద్రేకంగా మారి, అదెక్కువ అవడం వల్ల ఇద్దరూ బట్టలిప్పుకుని దిగంబరులై ఒకరినొకరు పెనవేసుకుపోయారట. ఈ దృశ్యం ఓ పోలీసాయెక్కనబడి బొత్తిగా నచ్చక అక్కడికి వెళ్ళి అదిలించి చూసి, అరిచి చూసి, ఊహూ కుదరక చెయ్యి చేసుకున్నదట. అయినా వారిద్దరూ తమ పట్టు వదలనందువల్ల ఆ పోలీసు తన పట్టు వదలక పోను చేసి తన బలగాన్ని పిలిపిస్తే వారంతా కలిసి ఆ దిగంబర ప్రేమికులను పట్టి లాగి, విడదీసి "హాటేజ్డిస్" అని కూకలేసి, పోలీస్ స్టేషనుకు తీసుకుపోయార్ట! ఏప్పీ అలాగేనా, లేక బట్టలేశా! సిల్లీ క్వెశ్చన్.


'టైమ్స్' రికార్డు!

'టైమ్స్' అనే ఆంగ్ల దిన పత్రిక ప్రతిరో ప్రచురింపబడిన ప్రకటనల ద్వారా ఆరోజు ఆ పత్రిక ఆదాయం నాలుగున్నర కోట్ల రూపాయలట! ప్రపంచ చరిత్రలో నేయిలాంటి సంపాదన ఒకే రోజునున్న పత్రికింతవరకూ లేదట. బాపురే! దిష్టి గొట్టకు!!

బ్రిటన్ లో 5 లక్షలమంది భారతీయులు

ఆ దేశపు లెక్కల ప్రకారం బ్రిటనులో ఐదు లక్షలమంది భారతీయులున్నారట. ఫ్రాన్స్ లో ఇరవైయ్యైదు వేల మంది భారతీయులు నివసిస్తున్నారట.





"కరుణా డార్లింగ్."

సంబోధన చూడగానే కరుణ గుండెలు గుబగుబలాడేయి. అటు ఇటు వెంపల పొదువున కళ్ళుపాకించి "ఎవరూ చూడలేదుకదా' అనుకుంది.

ఆమె బుగ్గలు ఎరబడ్డాయి

సిగ్గుతోకాదు. గొంగళిపురుగులు పాకినట్టు ఫీలవడం వల్ల 'ఎవడీ డార్లింగ్ దౌర్భాగ్యుడు' మనుకుని గార్డెన్‌లో చొరబడి పచ్చికలో ఒంటరిగా కూర్చొని పుస్తకం మధ్య ఉత్తరం వుంచి చదువుకుంది

"కరుణా డార్లింగ్" పనిలేని వాళ్ళు పదిసార్లు దిద్దినట్లు బండరాత?

ఎవరీ ఆగంతకుడు అనుకుంటున్నావా? ఈ పిలుపులోనే హద్దులు మీరినట్లు బాధపడుతున్నావా? నేను మాత్రం - హక్కుగా భావిస్తున్నాను.

'ఇంతకీ నేను 'చిట్టిబాబుని'గుర్తొచ్చానా? వారం రోజుల క్రితం అమ్మాయిగార్ని పెళ్ళి చూపుల్లో వరించి నా వరం చేసుకోవాలని నిర్ణయించుకున్న అదృష్టశాలిని. "నువ్వే నచ్చావు' అని ఆ క్షణంలోనే ఎలుగెత్తి చాటాలనుకున్నా. సంతోషం పట్టలేక పోయా. కాని ఎక్కడా దొరక్కుండా తర్వాత నా నిశ్చయం ఉత్తరం ద్వారా తెలియచేస్తానని బింకంగా పెళ్ళికొడుకు హోదాలో చెప్పడానికి ఎంత నిగ్రహించుకోవలసి వచ్చిందో నీకేం తెలుసు?

నా నిర్ణయానికి నువ్వు గర్వపడాలి. పద్దెనిమిది మందిని కాదని కాలదన్ని యివాళ నిన్ను ఇష్టపడ్డానంటే నీకు గర్వకారణం కాదూ?

నాలుగేళ్ళుగా నేను జరుపుతున్న ఆడపిల్లలవేటలో నీ నంబర్ 'నైన్‌టీన్' పెళ్ళి చూపుల్లో ఈ విషయం మీకు తెలుసు పద్దెనిమిది మంది నా 'ఓ.కే.'కోసం తహతహలాడారు. ఏం ప్రయోజనం. ఒక్కళ్ళూనా రిక్వైర్‌మెంట్స్‌కి సరితూగలేదు.

అంతా మోద్దురాచిప్పలా తలొంచుకుని నేలకు తాపడం అయిపోయిన వాళ్ళే తలలు వంచుకున్నా! నచ్చుతానోలేదోనన్న తాపత్రయం కొండ చిలువను పుల్లతో పొడిచి ఆడించే పాముల వాడిలా బలవంతంగా ఇంటర్వ్యూ చేయవలసి వచ్చింది. పేరడిగితే సిగ్గు చదువడిగితే సిగ్గు, భయం. గుడ్డి మూగ చెవిటి లక్షణాలు కనిపెట్టాలన్నా ఆవగింజంత అవకాశం ఇవ్వకుండా ఏకచ్ఛత్రాధిపత్య ప్రవర్తన.

అతిమర్యాద. బానిస ప్రభవం తలో,

అసహజత్వం— నాన్సెన్స్- ఒక్కరూ దు ందమున్నంటే చదువుండక చదు వు అందముండక, రెండూ వుంటే 'కు తెలియక చిరాకు పుట్టించేసారు.

అస్సరాల్ - పెళ్ళిచూపులకని టాక్సీలకనీ డబ్బు నెలు ఖర్చుపెట్టిన అమ్మానాన్న నాకు నచ్చిన పడది దొరకదని బెంగపెట్టుకున్నారు. స్నేహితులు 'ఎక్కడో బోల్తా పడ్తావురో!'' అంటూ ఎగతాళిచేశారు. అందర్నీ తోసి పుచ్చాను అలాంటి అమ్మాయి దొరికేవరకూ ఎందరైనా చూస్తానని సాధిస్తాను అప్పుడే నా పెళ్ళి' అని సవాలు చేసాను.

వాటన్నిటికి రిప్లై—నువ్వు!

నువ్వు అందరిలా తలదించుకోక ఎదిరించి చూసావు చలాకీగా తిరిగావు. ఏపని చేసినా అందంగా కనిపించావు అందుకే అంతగా నచ్చావు

ముందేచెప్పాను. ఇదినాకు గర్వకారణం. నాలాంటి వాడు లభించడం నీ అదృష్టం.

ముగించేముందు 'చిన్నముద్దు' ఈ కవర్లో ఎంక్లోజ్ చేసున్నా, అంటే ఏవిటోకాదు— ఉత్తరం ముద్దుపెట్టుకొని పోస్టుచేసున్నా. తిరిగి నువ్వు ముద్దుపెట్టుకుంటే నాముద్దు నీకు చేరినట్టే

నీ

చిటిబాబు

ఒకానొక పెళ్ళికొడుకు

గుత్తుల భాస్కరరావు



కరుణ ఉత్తరం ముద్దు పెట్టుకోకుండా చేతులమీద బలి పడ్డట్టు.. కాగితంవదిలేసింది ముద్దు అందుకోడానికి సిగ్గువేసికాదు చివర్న అది ఎంగిలి కాగితమని తెలిసినందుకు!

* * *

సాయంత్రం.

ఇంట్లో అందరూ షాపింగ్‌కువెళ్ళారు.

'డబదబ' తలుపు బాదిన శబ్దం

'వస్తున్నా' అని కేకపెట్టి ఒక్క అంగలో వెళ్ళి తలుపు తీసింది కరుణ ఎదురుగా—

చిట్టిబాబు

అదిరి పడింది కరుణ.

సింహం జూలు తలకట్టుతో— అట్ట పెన మంత అద్దాలతో - రైలు ప్రయాణం తాలూకు బొగ్గుపొడిఫినిషింగ్‌తో ఎదురుగా పచ్చని మిది సంబంధాల ముద్దుల పెళ్ళికొడుకు

ప్రయాణం బడలిక నీరసంతో కొంత వాడిపోయి వున్నాడు

''కరుణా మీ ఫాదర్ వున్నారా?''

''అమ్మానాన్నా యిప్పుడే బజారుకు వెళ్ళారు కూర్చోండి''

''వెల్...ఇంటో ఎవరూ లేరన్నమాట'' అంటూ హాల్లో కూర్చున్నాడు చిట్టిబాబు

''అరగంటలో వచ్చేస్తారు వెయిట్ చెయ్యండి'' అంటూ లోపలికి వెళ్ళబోయింది.

''కరుణా నీతోనే మాట్లాడాలి'' అన్నాడు

''నాతోనా ?'' అంటు కరుణ ఆగి ఎదురుగా సోఫాలో కూర్చొని 'చెప్పండి' అన్నట్టు చూసింది

''నా లెటర్ అందింది కదూ''

''అందింది''

''దాంతోపాటు మరో ఉత్తరం మీ నాన్న గారికి పంపాను నువ్వు నచ్చావంటూ రెండు రోజుల తర్వాత మీ నాన్న దగ్గర నుండి జవాబు వచ్చింది నీకు మేనరికం వుందనీ... ఈ పెళ్ళి చూపుల వేడికి వాళ్ళు దిగవచ్చి నీ కోసం పట్టుబడుతున్నారని .. తప్పలేదని జరిగిన అపోకర్యానికి క్షమించమని'' వాశారు.

నాకు వళ్ళు మండిపోయింది ముందే మేనరికం వున్నవాళ్ళు పెళ్ళి చూపుల దుకు ఏర్పాటు చెయ్యాలి ? మమ్మల్ని ఫూల్స్ చేయడానికా ? ఇదేనా పెద్దమనిషి తరహా ?

ఒకానొక పెళ్ళికొడుకు

ఆయనతో ముఖాముఖీ తేల్చుకోవాలని వచ్చాను. పద్దెనిమిది మందిని కాదని నిన్ను అంగీకరించి నట్లు తెలుసుగా'' అని ఆ మాటలకు ఆయాసపడి మొహం జేబురుమాలుతో తుడుచుకున్నాడు.

వింది కరుణ.

విని ప్రశ్నించింది. ''చిట్టిబాబుగారూ నేను మీకు ఎందుకంతగా నచ్చాను ?''

కోపంలోవున్న చిట్టిబాబు ఆ మాటకు చప్పగా చల్లారిపోయాడు. అతని మొహం క్రమంగా ప్రసన్న మయింది కళ్ళద్దాలు ఒకసారి తీసి తుడుచుకుని, మొహంపై చిరునవ్వు పులుముకుంటూ.

''కరుణా !'' అన్నాడు. అతని గొంతు వికారంగా వణికింది ''ఐలెక్యూ వెరీమచ్'' ఆనందపారవశ్యంగా అన్నాడు.

''మీ ఆరాధనకు గర్వపడుతున్నా చిట్టిబాబూ - కాని ఎందుకు నచ్చానో చెప్పారు కాదు.''

అతను గొంతు సవరించుకున్నాడు.

''ఇంతవరకూ చూసిన వాళ్లంతా తలొంచుకుని కట్టురాళ్లలా పడివున్న వాళ్లే. కన్నెత్తి చూసిన వాళ్ళు తక్కువ. నాకోసం వాళ్ళు పడ్డ ఆరాటం, కంగారు, బెరుకు - నాకు అసహ్యం పుట్టించాయి. జాలి కూడా కలిగిం[illegible] చురుకు చలాకీతనం [illegible] చురుగ్గా వున్నందుకేనా నచ్చాను ?''

''ఒక్క చురుకేనా? చిలిపితనం - అందానికి అందం - చదువుకు చదువు సంస్కారం - సంసహృదయం - అన్నీ నీలో కనిపించాయి అందుకే నచ్చావు.''

''పద్దెనిమిది మందిలో ఏ ఒక్కర్లోనూ ఈ లక్షణాలు కనిపించలేదంటే నేను ఒప్పుకోను వాళ్లలా తలొంచుకొబట్టే విపులంగా చూసే అవకాశం మీకు కలగలేదు ఒక్కరూ నచ్చే అదృష్టం వాళ్లకి కలగలేదు ''

''తలొంచుకుంటే నే? శక్తి వంచన లేకుండా అందర్నీ నిశితంగా పరిశీలించాను. అంతే ఓడిపోయారు ఒక్కర్లోనూ ఒరిజినాలిటీ లేదు ''

''ఒరిజినాలిటీ ఎలా వుంటుంది చిట్టిబాబూ - తమ ఇష్టాఇష్టాలతో ప్రమేయం లేకుండా మీ నిర్ణయం మీద ఆధారపడ ఎదురు తెన్నులు చూసేవాళ్ళకు ఒరిజినాలిటీ ఎలా వుంటుంది? మీరు తలవంకిస్తే చాలు... పెళ్ళికి సిద్ధపడ్డవాళ్ళు - వాళ్లపరిస్థితులకు బానిసలు కానీ మీకే బానిసల్లా అవుపించారు ''

''కరుణా - మనవిషయంవదలి సంభాషణ అడ్డదారులు పట్టిస్తున్నావ్''

''ఇది అనవసర ప్రసంగంకాదు. మనకు కావలసిన అంశం''

''ఏన్నికఅనేది నాకుసంబంధించినవిషయం వీళ్ళందర్నీ డిస్పాయింట్ చేశానని నువ్వెందుకు అనుకుంటున్నావ్? నచ్చని స్త్రీని చేసుకొని జీవితాంతం బాధపడ్డంకంటె విరివిగా ఏందర్నైనా చూసుకొని ఎన్నుకునే అవకాశం మగవాడికివున్న వ్యవస్థలో కొందర్ని నిరాశ పరచడం తప్పదు నా అన్వేషణలో మన తగిలావు. నచ్చావు.''

''చిట్టిబాబూ. మీరు ఎందర్నో చూసుకొని ఏరుకునే ప్రొవిజన్ మన సాంఘ వ్యవస్థలో వుండగా నన్నేనచ్చుకొని ఎందుకు వేలాడుతున్నారు. మరో స్త్రీకోసం ప్రయత్నించ కూడదూ?'' చిట్టిబాబు బిత్తరపోయాడు. అతని కంఠం గాద్గదమయింది. ''నువ్వులేకపోతే నాకు జీవితంలేదు కరుణా. వెతకబోయిన తీగదొరికిందని సంబరపడ్డా - చివరకు సాధించానని పొంగిపోయా.. కరుణా నిన్ను నేను ప్రేమిస్తున్నా నేను నిన్ను చూడకముందు నుంచీ ఆరాధిస్తున్నా...నీవు నాకలల పంటవి ఊహాలసుందరివి.. మనల్ని విడదియ్యాలని ఎవరో ప్రయత్నం చేస్తున్నారు. నువ్వు నాతో నచ్చేయ్ మేనరికం కాదని వలచి వరించి అపురూపంగా అభిమానించే నాతో రాలేవా? [illegible]స్వాన్నిగౌరవించుకువ్యక్తిత్వంలేకులేదా?''

''స్టూపిట్! మిస్టర్ చిట్టిబాబు! వ్యక్తిత్వం గల ఆడదాన్ని మీరు సహించలేరు [illegible]రించలేరు నేను మీకునచ్చాను నాకుమీరు నచ్చారని ఎలా చెపుతున్నారు? నచ్చిన ఆడదాన్ని లేవదీసుకొని పోగల చేవవున్న మీరు మార్కెట్‌లో ఎందుకు ప్రవేశించారు ?

నిత్యజీవితంలో ఎందరో సౌందర్యవతులు కనిపిస్తారు. ఎవరో ఒకర్ని ప్రేమించి పెళ్ళి చేసుకుంటే బావుండేది హద్దుమీరి అవతలి వాళ్ల మనసు తెలుసుకోకుండా 'డార్లింగ్' అని వ్రాయడం - నువ్వు అని పిలవడం ముద్దులు పోస్టు చేయడం మీ వెకిలితనానికి, సంస్కార హీనతకు చిహ్నాలు.''

చిట్టిబాబు విస్తుపోయాడు.

''నీ ధోరణి అర్థంకావటంలేదు కరుణా''

''ఇంకా అర్థం కాలేదా? మీకర్థమయ్యేలా ఎలా చెప్పాలో నాకు అర్థం కావటం లేదు. అంతకంటే ముఖ్యం.. మేనరికం అని నాన్న గారు అబద్ధం ఆడవలసిన అగత్యం ఏవిటో బోధపడటం లేదు.''

''అంటే''

''చూశారా? మీరు పద్దెనిమిది మంది ఆడపిల్లల్ని నిర్దాక్షిణ్యంగా మొహాన కొట్టి నట్టు నచ్చలేదని నిరాశపరిచారు. ఒక్క మగ వాణ్ణి రిజెక్ట్ చేయడానికి ఆడపిల్లల తండ్రి ఎంత అవస్థ పడుతున్నాడో''

''... ... ...''

''మీరు నాకు నచ్చలేదు. అదీ అసలు విషయం.''

యోగులు

ఈ యోగులంతా వింత బైరాగులు
వారు ఆలపించేవన్నీ జీవనరాగాలు
అయినా అవి వింటేచాలు అంతా
విరాగులు

ఈ యోగులంతా పరమ 'ర్యాగ్'లు
వారు ధరించేవన్నీ దుర్గంధపు 'ర్యాగ్'లు
అయినా అవి బ్రహ్మానందపు విందుకర్హ
మైన 'రిగ్'లు.


ఈ యోగులంతా రాదారి 'క్రుక్'లు
వారు దాడికై వాడు తాళపత్రపు
ముక్కలు
అయినా అవి ఛేదించు అజ్ఞానపు
'కృకాలు'

ఈ యోగులంతా గొప్ప 'రుక్'లు
వారికి జీవిత చదరంగంలో లేవు
'రూక్'లు
అయినా గెలిపించువారిని సత్యపు
ముక్కలు.

ఈ యోగులంతా అంటు రోగులు
వారి కాయాలన్నీ నియమాల గాయాల
చిరుగులు
అయినా అవి తొరగు ధర్మామృతపు
నురుగులు.

ఈ యోగులంతా మహా భోగులు
వారికి ఇలలోలేవు బహు భోగభాగ్యాలు
అయినా వారు అలౌకికానందానుభవ
భాగ్యులు.

— తాళ్ళూరి లాబన్‌బాబు



(గతసంచిక తరువాయి)

"రెడీయేనా ?" తల దువ్వుకుంటున్న రవి వెనగ్గా వచ్చి అడిగింది కస్తూరి.

"నేను రెడీ దువ్వెన లద్దం ముందు పడేసి, కస్తూరి వేపు తిరిగి నవ్వుతూ అన్నాడు రవి.

"నేనూ రెడీయే!" నవ్వుతూ అంది కస్తూరి.

"టిఫిన్ బాక్స్ తీసుకున్నావా ?"

"తీసుకున్నాను."

"డబ్బులు ?"

"తీసుకున్నాను"

"ఇంకా యమైనా మర్చిపోయావేమో చూసుకో!" సీరియస్‌గా అన్నాడు రవి.

"ఏమీ మర్చిపోలేదే !"

"ఏంటి ?"

"ఇది—" కస్తూరిని దగ్గరకి లాక్కున్నాడు రవి.

"అబ్బ! వదలండి! ఆఫీసుకెళ్ళేప్పుడిలా చెయ్యొద్దని చెప్పానా?" అతని చేతుల్లోంచి తప్పించుకుంటూ అంది కస్తూరి.

గొలుసు కథ

"ఆఫీస్ కెళ్తున్నావ్ కాబట్టే తిరిగి నువ్వొచ్చేవరకూ నెమరు వేసుకోడానికి ఓ చిన్న అనుభూతి" చిన్నగా నవ్వాడు.

"సరే ... సరే ... పదండి. టైమై పోతోంది" టైమ్ చూసుకుంటూ అంది. కస్తూరి వెనకే రవి బయటికొచ్చి తాళం వేశాడు.

ఇద్దరూ బయల్దేరారు.

"ఇవాళ సాయంత్రం ప్రకాశరావు వాళ్ళింటికి వస్తానని చెప్పాను. తిరిగి ఇంటి కొచ్చేప్పటికి ఏడవుతుంది" రవి అన్నాడు.

"అన్నట్టు మీతో చెప్పడం మర్చిపోయాను. రేఖ అని మా బాంక్‌లో పని చేస్తోంది. వాళ్లింటికోసారి రమ్మని రోజూ ప్రాణం తీస్తోంది..."

"అంత అభిమానంతో రమ్మంటుంటే వెళ్లబోయవా ?"

"మీరు వెళ్లమంటే వెళ్దామనుకుంటున్నా నివాళ."

"భలేదానివే! దీనిక్కూడా నా పర్మిషన్ కావాలా ?" నవ్వాడతను.

"మీకు చెప్పకుండా ఎక్కడికి వెళ్లడమూ నా కిష్టం వుండదు."

"సరె అయితే—పర్మిషన్ గ్రాంటెడ్" గట్టిగా నవ్వాడు రవి. ఆమె మాటలతని కెంతో తృప్తి నిచ్చాయ్.

"నేనొచ్చేసరికి షుమారు ఏడుగంటలు కావచ్చు" అతని మాటల్ని అనుకరిస్తూ అందామె.

అతను నవ్వాడు. ఆమె నవ్వింది.

సరిగ్గా వాళ్ళు బస్‌స్టాప్‌కి చేరుకోవడం బస్ రావడం ఒకేసారి జరిగాయ్!

"వస్తా!" కస్తూరి గబగబా బస్ కేసి నడిచింది.

బస్ వెళ్ళిపోగానే అక్కడ్నించి నెమ్మదిగా బయల్దేరాడు.

'కస్తూరిలాంటి భార్య దొరకడమే నా అదృష్టం! తనెప్పుడూ నొప్పించదు సరికదా — ప్రతిక్షణం తననానందింపజేయాలని ఆరాటపడుతూంటుంది. జన్మ జన్మకీ తనకామే భార్యగా కావాలి! అదే తను

క స్తూ రి

కోరుకునేది !' అతనికెంతో తృప్తిగా కన్పించింది.

*   *   *

"కస్తూరీ! పది కావస్తోంది" కేకేసేడు రవి.

"వస్తున్నా ఏమండీ! మీరిచ్చిన డబ్బైపోయింది. పది రూపాయలుంటే ఇవ్వండి" రవి నడిగింది వస్తూ కస్తూరి.

రవికి విపరీతంగా నవ్వొచ్చింది.

"నేను నీకు డబ్బు లివ్వడమేంటి కస్తూరీ ! నువ్విచ్చిన పర్స్‌పర్స్ ఆ పెట్లోనే పెట్టాను. ఎంత కావాల్సొస్తే అంత తీసుకో! నన్నడగడం దేనికీ!"

కస్తూరి కోపమొచ్చింది.

"ఆ పర్సక్కడ వుందన్న విషయం నాకూ తెల్సు. నా కవసరమైనప్పుడు డబ్బు మిమ్మల్నడిగి, మీదగ్గర్నుంచే తీసుకోవడం నాకానందం" కోపంతో మూతిముడుచుకుంటూ అంది.

"సరి సరి. ఇంతలోనే అలకా! దేవీగారి ఆజ్ఞ" లోపలికెళ్ళి రెండు పదిరూపాయల కాగితాలు తెచ్చి ఆమెకిచ్చాడు. అతని చేతిలోంచీ ఆ డబ్బందుకుంటున్నప్పు డామె కళ్ళు ఆనందంతో మెరవడం అతను గమనించకపోలేదు. ఆమె ప్రవర్తన అతనికి వింతగా అన్పించినా, చాలా ఆనందానిచ్చింది.

తలుపు తాళంవేసి బయలుదేరారు— ఆమె ఆఫీసుకి, అతను ఆమెని బస్‌స్టాండ్ దాకా సాగనంపడానికి!

ఏమాత్రం మార్పు లేకుండా వాళ్ళిద్దరికీ రోజులెంతో సంతృప్తికరంగా దొర్లిపోతున్నాయ్.

*   *   *

రవి చిరాగ్గా వాచీ చూసుకున్నాడు.

ఆరున్నర కావస్తోంది!

దాదాపు అరగంట క్రితమే కస్తూరి ఇంటికి వచ్చుండాల్సింది.

సిగిరెట్ వెల్గించాడతను.

లేచి బయటకి నడచి రోడ్డువేపు చూశాడు. ఆఫీసుల్నుంచీ వచ్చేవాళ్ళూ; సినిమాలకి, షికార్లకీ వెళ్ళేవాళ్ళూ—రద్దీగా వుందిరోడ్డు.

పది నిముషాలలాగే నిలబడి ఎదురుచూశాడతను. ఎక్కడా కస్తూరి వస్తున్న జాడ లేదు.

ఏమైపోయింది!

బాంక్ క్లోజయ్యేది అయిదున్నరకి. ఎంతాలశ్యమైనా ఆరుగంటలకల్లా ఇంటి దగ్గరుండాలి. ఎక్కడి కెళ్ళుంటుంది? ఎక్కడికెళ్ళినా ఏంఫరవాలేదు మరోరోజైతే తనేం పట్టించుకునే వాడుకాదు. కానీ ఇవాళ ప్రకాశరావు వాళ్ళింటికి తామిద్దరూ వస్తామని ప్రామిస్ చేశారు. సాయంత్రం ఆరుంబావుకల్లా వాళ్ళింట్లో వుంటామన్నారు. అక్కడ్నించీ నల్గురూ కల్సి సినిమా, వాళ్ళింట్లోనే భోజనం— వాళ్ళవిడ బర్త్‌డే సందర్భంగా అన్నీ తనే ఏర్పాటు చేస్తానన్నాడు. అన్నిటికీ తామిద్దరూ వప్పుకున్నారు

తీరా ఇప్పుడు—

అసహనంగా ఇంట్లోకి నడిచాడు.

ఒకవేళ ఏ స్నేహితురాలింటికైనావెళ్ళిందేమో?

అంతలోనే గుర్తొచ్చింది రవికి. ఊహూఁ! తన నడగందే ఎక్కడికీ వెళ్ళదు, ఏపనీ చేయదు. ఆమె స్వభావం తనకి బాగా తెల్సు. మరి ఎక్కడి కెళ్ళినట్లు?

సెకండ్లు నిముషాల స్పీడ్స్ గడచిపోతోంది.

మళ్ళీ వాకిట్లో కొచ్చి నిలబడ్డాడు.

దూరంగా సందు మొదట్లో రెడ్‌శారీ తళుక్కుమంది 'కస్తూరి వచ్చేస్తోంది' అతనికి రిలీఫ్‌గా అన్పించింది.

ఆమె గబగబా వచ్చేస్తోంది.

'ఆరుంబావు లోపలే వాళ్ళింటికి వచ్చేస్తామన్నారు. ఆమెకావిషయంగుర్తుండి వుండదా ఏంటి? కాకపోతే బహుశా ఏ బస్సందక్కో లేటయుంటుంది. వెంటనే ఆటోలో పోతే ఆరుముప్పై అయిదుకల్లా వాళ్ళింట్లో వుండొచ్చు' తృప్తిగా గాలి పీల్చుకున్నాడతను.

ఆమె దగ్గర కొచ్చేసింది.

అతన్లో అసహనం తిరిగి తలెత్తింది. విపరీతమైన చిరాగ్గా అన్పించింది. ఆమె కస్తూరి కాదు మరెవరో! రెడ్‌శారీని చూసి భ్రమపడ్డాడు!

ఇక అక్కడ నిలబడలేక పోయాడతను. లోపలికొచ్చేశాడు. కుర్చీలో కూలబడి సిగరెట్ అంటించాడు. అతని ఆలోచన్లు,

ధర్మపథం —బులుసు వేంకటరమణయ్య.

మహాత్ముల పక్షపాతం

కొందరు మహనీయులు బీదలనూ, సామాన్యులనూ ఏమాత్రం గమనించకుండా ధనవంతులనే గౌరవంతో చూస్తూ వారిలోనే సంభాషిస్తూ ఉండడం మనం చూస్తూఉన్నాం. ఇది పక్షపాతం మాదిరిగానే కనిపిస్తూంది. ఉదార హృదయం కలిగి నిస్సంగులైన మహనీయులు ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? అనే సందేహం కలుగడం సహజమే!

అయితే, ఇందులో ఒకఆంతర్యం ఉన్నది.

ఆ పూటకు లేని వాడికి ఆపూటకు తిండి దొరికితే సంతృప్తి కలుగుతుంది. తర్వాత రెండోపూటకు తగిన ప్రయత్నంలో అతడు మునిగి ఉంటాడు. అట్టివానికి మతబోధ చేస్తే ప్రయోజనం వుండదు. "మీరు చెప్పేమాటలు మాకు తిండిపెడతాయా?" అని యెదురు ప్రశ్నకూడా వేయవచ్చు. ఇక సామాన్యుడి సంగతి. ఏపూట కాపూట తిండికోసం వెతుక్కోనక్కర్లేదు గాని, సంసారపు సమస్యలు ఎన్నో అతణ్ణి ఎదుర్కొంటాయి.

ఆ సమస్య తీరేక మతాన్నిగురించి ఆలోచించవచ్చునని అనుకొంటాడు. ఒకటిపోతే మరొకటి ఎదురురౌతూనే ఉంటుంది. దానికి అంతమనేది ఉండదు. అలాంటివారికి మతబోధ చేసినా తలకెక్కదు. ఇక మతబోధ ఎవరికి చెయ్యాలి? ఎన్నో సమస్యలకు మూలమైన డబ్బుకు లోపం లేని ధనవంతులకే కదా?

ధనవంతులలో కూడా అందరికీ మత విషయమై ఆసక్తిఉండదు. కొందరికి మాత్రమే అది ఉంటుంది. సాధారణంగా వేలు సంపాదించేవారికి లక్షలు సంపాదించాలనీ,లక్షలుసంపాదించేవారికి కోటికి పడగలు ఎత్తాలనీ ఉంటుంది. కేవల ధనాశాపరుల దగ్గిరికి మహనీయులు పోనేపోరు. ధనవంతుడు కోరినట్లయితేనే అతనికి చేసే వేదాంతబోధసార్థక మవుతుంది. ఆ ధనవంతుని మనసును ఆధ్యాత్మికంగా మళ్ళించడానికిన్నీ వీలవుతుంది. అట్టిధనవంతుడు వేదాంతతత్వాన్నిబాగా అవగాహనచేసుకోవడమే కాకుండా ధర్మకార్యాలకు ఉదారంగా ధనం ఖర్చుపెట్టగలడు. దేవాలయాలు, సత్రాలు కట్టించగలడు. ఇట్టి ధర్మకార్యాలవల్ల పేదలకు కూడా కొంత జీవనోపాధి కలుగుతుంది. ఈ విధంగా మహనీయులు పేదలను ప్రత్యక్షంగా ఉపేక్షించినట్లు కానవచ్చినా పరోక్షంగా వారియెడల వాత్సల్యంచూపి ఉపకారం చేసినట్లు తెలుస్తున్నది కదా! స్వార్థరహితులైన ఆ మహనీయులకు ఒక పక్షం వారియెడల అనాదరణ, మరొక పక్షంవారియందు ఆదరాభిమానాలు ఎంత మాత్రం ఉండవు. ఈవిధంగా అనుకోవడం భ్రాంతి మాత్రమే! ఇట్టి మహాత్ముల మూలంగానే ధనవంతుల ధనం సద్వినియోగ మవుతుంది.

ఆదుర్దాలతో సంబంధం లేకుండా టైమ్ గడిచిపోతోంది.

వాకిట్లో ఆటో ఆగిన శబ్దంతో ఆత్రంగా అటు చూశాడు. ప్రకాశరావు, అతని భార్య ఆటోలోంచి దిగుతున్నారు.

వాళ్లను చూడగానే తుళ్ళిపడ్డాడు రవి. గబగబా గుమ్మం దగ్గర కెళ్ళాడు

"మీకోసం చూసిచూసి విసుగెత్తి మేమిలా వచ్చాం. నువ్వేమో ఇక్కడ తీరిగ్గా కూర్చుని సిగరెట్లు తాగుతున్నావ్!" అన్నాడు ప్రకాశరావు.

"నా తప్పేంలేదు. నేను మీ యింటికి రావడాన్కి అయిదున్నరకల్లా తయారై రెడీగా వున్నాను. కానీ కస్తూరి యింకా రాలేదు" సంజాయిషీ యిస్తున్నట్లుగా అన్నాడు రవి.

"ఓహో..." అర్థమైందన్నట్లుగా తలెగరేశాడు ప్రకాశరావు.

"ఒకవేళ బస్సందలేదేమో ననుకుంటున్నాను" సర్ది చెప్పడాన్కి ప్రయత్నిస్తున్నాడు రవి.

"చూశావా విజయా! నేను చెప్పలేదు" తన భార్యవేపు తిరిగి నవ్వుతూ అన్నాడు

కస్తూరి

ప్రకాశరావు. ఆమెకూడా చిన్నగా నవ్వి పూరుకుంది.

"దట్సాల్ రైట్ రవీ! రెండు టికెట్లు వేస్టవుతాయ్. అంతేగా! నువ్వు మాత్రం ఏం చేయగలుగుతావ్? మరోసారికలుద్దాం" బయటికి నడిచాడతను.

"వస్తామండీ!" అతని వెనకే ఆమె కూడా బయటికి నడిచింది.

ఆటో వెళ్లిపోయింది.

ప్రకాశరావు ప్రవర్తన రవినిబాధించింది

'అయినా వాడి తప్పేముంది? ఎంతో సర్దాగా ఏర్పాటుచేసి ప్రోగ్రామంతా అప్సెటైపోతే ఎవరికి మాత్రం కోపంరాదు అసలు తప్పంతా కస్తూరిది. ప్రోగ్రామ్ ఫిక్స్ చేసుకున్న తర్వాత అంత కొంపలు మునిగిపోయే రాచకార్యా లేమొచ్చాయో!' రవి కోపమంతా కస్తూరి మీదకి మళ్లింది.

పడక్కుర్చీలో కూలబడి— వెనక్కివాలి కళ్ళు మూసుకున్నాడు.

"సారీ అండీ! అనుకోకుండా లేటైపోయింది" గబగబా లోపలికొస్తూ అంది కస్తూరి. ఆమె మాటలు వినబడనట్లు కళ్ళు తెరవకుండా అలాగే వుండిపోయాడు రవి.

"ఇంకా లేమెందుకు? లేవండి. ప్రకాశరావుగారింటికి వెళ్దాం" అతని చేయిపుచ్చుకుని లేపుతూ అంది కస్తూరి

"ఇప్పుడెందుకిక?" చిరాకణచుకుంటూ అన్నాడు రవి.

"ఆలస్యమంతా నాదని చెప్తాగా" నొచ్చుకుంటున్నట్లందామె.

"ఉహూ! వద్దులే!"

"బయల్దేరబోయే ముందు నా చిన్నప్పటి ఫ్రెండ్ లక్ష్మి బాంక్ కి వచ్చిందండీ! వాళ్లిప్పుడు వైజాగ్ లో వుంటున్నారు. వాళ్లాయన ఆఫీస్ పని మీద ఇక్కడి కొస్తూంటే సర్దాగా తనూ వచ్చిందట. చదువుకునే రోజుల్లో మేమిద్దరం ఎంతో చనువుగా వుండేవాళ్లం..."

రవి మనసు కలుక్కుమంది.

'అంటే...అంటే...తన నడగకుండా, తనకు తెలీకుండా తిరిగేయటం ప్రారంభించిందన్నమాట! తనంటే ఆమెకి గౌరవం సన్నగిల్లుతున్నట్లనిపించిందతకి.

"మమ్మల్నందర్నీ మర్చిపోయి ఇప్పటి వరకూ ఆమెతో కబుర్లు చెప్తూ కూర్చు న్నావన్నమాట" బలవంతాన నవ్వు తెచ్చు కుంటూ అన్నాడతను.

"తర్వాత వస్తానంటున్న కొద్దీ వాళ్ళు దిగిన హోటల్‌కి లాక్కెళ్ళింది. అప్పటి స్నేహితురాళ్ళ గురించి ఒకటే కబుర్లు! మళ్ళీ రేపు కలుస్తానని దాన్ని వదిలించు కొచ్చేసరికి తల ప్రాణం తోకకొచ్చింది."

"సరే పోన్లే! ఆ గొడవ వదిలేయ్! మార్కెట్‌కి వెళ్దామా ఇంట్లో కూరలు లేనట్లున్నాయ్" మాట మారుస్తూ అన్నాడతను.

"ఇప్పుడే మొహం కడుక్కుని వస్తా" అంటూ లోపలి కెళ్ళింది కస్తూరి.

*   *   *

మర్నాడు సాయంత్రం కూడా కస్తూరి ఇంటి కొచ్చేసర్కి ఆలస్యమైంది.

"సారీ అండీ! ఇవాళ కూడా లేటైంది. లక్ష్మివాళ్ళు రేపు రాత్రికి వెళ్ళిపోతున్నార్ట. అందుకని ఇవాళ సాయంత్రం కూడా బాంక్ కొచ్చి షాపింగ్‌కు లాక్కెళ్ళింది." అంది వస్తూనే కస్తూరి.

రవి మాట్లాడలేదు.

'కస్తూరిలో ఏదో మార్పొస్తోంది' బాధగా కణతలు నొక్కుకుంటూ అను కున్నాడు రవి.

"ఏంటలా వున్నారు?" గాబరాగా అడిగింది కస్తూరి.

"ఏంలేదు. కొద్దిగా తలనొప్పిగా వుంది అంతే!" చిరాగ్గా అన్నాడతను.

"వుండండి అమృతాంజనం తెస్తాను"

"ఇప్పుడేమీ అక్కర్లేదు. కాసేపు నన్ను పలకరించకు" అతని ప్రవర్తన ఆమెకి వింతగా అన్పించింది.

రవి కళ్ళు మూసుకొని పడుకున్నాడు.

కస్తూరి లోపలికి వెళ్ళిపోయింది.

*   *   *

మర్నాడాదివారం —

"మా ఫ్రెండ్ లక్ష్మిని, వాళ్ళాయన్ని కాఫీకి పిలుద్దామండి" రవితో అంది కస్తూరి భోజనాలయ్యాక.

హఠాత్తుగా తన ఫ్రెండ్ ప్రకాశరావు ఏర్పాటు చేసిన ప్రోగ్రావ్ు సంగతి గుర్తు కొచ్చింది రవికి.

"ఈ పూట నాకు వేరే పనుంది" ఖచ్చితంగా అన్నాడు.

"రాత్రికి వాళ్ళు వెళ్ళిపోతున్నార్ట. ఈ పూట వాళ్ళని పిలుద్దామండీ"

"అయితే వెళ్ళి పిలు నాతో చెప్పడం ఎందుకు?"

"అదేంటండీ! అట్లామాట్లాడతారు! మీతో చెప్పకుండా నేనేం చేస్తున్నాను?" ఆమె అలా అనేసరికి కొద్దిగా బాధని పించింది రవికి. కానీ మొహంలోని భావాలేవి ఆమెకి కనబడనీకుండా జాగ్రత్తపడ్డాడు.

'తనిప్పుడు లొంగకూడదు. లొంగితే పూర్తిగా నెత్తినెక్కేస్తుంది. ఆమెలో వస్తున్న ఈవిపరీతమార్పుపూర్తిగాపోవాలి అప్పుడే మళ్ళీ మామూలుగా వుండేది!' గట్టిగా నిశ్చయించుకున్నాడు రవి.

"ఇవాళ నాకు వేరేపనుందని చెప్పాగా?"

"సరే, నేనే వెళ్ళి పిలుస్తాను."

"మరైతే ఇందాకట్నించీ నన్ను రమ్మని ఎందుకు ప్రాణం తీసావ్?"

"ఇద్దరూ వెళ్ళి పిలుస్తే బాగుంటుం దనుకున్నాను. మీరు రానంటున్నారుగా! అందుకని నేనే వెళ్తానన్నాను"

"నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో" ఆమాటతో ఆమెక్కూడా కోపం వచ్చింది. అక్కడ్నించీ లోపలి కెళ్ళిపోయింది.

కాసేపాగి—


హోటల్‌కెళ్ళి లక్ష్మిని, ఆమెభర్తని తీసు కొచ్చేసరికి ఇంటికి తాళం వేళ్ళాడుతోంది.


గుండె ఝల్లు మందామెకి!

'ఆయన వెళ్ళిపోయారన్నమాట! తను తన స్నేహితురాల్ని ఆమె భర్తని ఆయనకి పరిచయం చేయడాన్కి తీసుకొస్తున్నానని తెల్సికూడా కావ లనే వెళ్ళిపోయారు!' సిగ్గు అభిమానంతో కుంచించుకు పోయిందామె.

ఇంతలో మంగళచెల్లెలు పరుగెట్టు కొంటూ వచ్చి, "ఆంటీ! అంకుల్—ఏదో అర్జంటు పనిమీద వెళ్తున్నాను, రాత్రికి లేటుగా వస్తానని నీతోచెప్పమన్నారు" అంది తాళం చెవిస్తూ.

లక్ష్మి ఆశ్చర్యంగా చూసింది కస్తూరి వంక. కస్తూరి తనమొహంలోని భావాలేవి ఆమెకి కనబడనీకుండా చిన్నగా నవ్వి, "మర్చిపోయాను. వాళ్ళ ఫ్రెండ్‌వరికో సీరియస్‌గా వుందంట. హాస్పటల్ కెళ్ళుం టారు." తాళం తీసి లోపలికి నడుస్తూ అందామె. ఆమె వెనకే వాళ్ళిద్దరూ కూడా లోపలికి కొచ్చారు.






'వర్ణ' చిత్రాలు

[వీరాజీ]

ఉల్లి మీమాంస!

సన్‌డే మార్కెట్‌లో కూరగాయలమ్మడం
తప్పైనా ఉల్లిపాయలమ్మే అప్పలమ్మ
ససేమిరా ఇవ్వనంది పోలీసు మామూలు
ఉల్లిపాయ కూరగాయ కాదేకాదు పొమ్మంది

'పచ్చిపాయ' 'మందు'కి అనుపానంగా
వాడుతున్నందున అది మరి 'పండే'గా!



కస్తూరి

కస్తూరి మనసంతా వికలమైపోయింది. స్నేహితురాలితో సరిగా మాట్లాడను కూడా మాట్లాడలేకపోయింది. కాసేపు కూర్చుని, కాఫీలు తాగి వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు.

రవి తిరిగి ఇంటికొచ్చేసరికి రాత్రి తొమ్మిది దాటింది. రాంగానే బట్టలు మార్చుకుని వెళ్ళి పడుకున్నాడు. ఆమెని పల్కరించలేదు.

కస్తూరిని అతని ప్రవర్తన మరింత బాధపెట్టింది.

'అతను చేసింది తప్పే కావచ్చు! అంత మాత్రాన అతన్ని బాధించాలని గాని, సాధించాలనికాని అన్పించ లేదామెకి. భార్యాభర్తలన్న తర్వాత ఒకరు తప్పుచేస్తే మరొకరు సర్దుకు పోవాలి. లేకపోతే చిలికి చిలికి గాలి వానవుతుంది. అతను ముభావంగా వున్నా తనే కల్పించుకుని మాట్లాడింది కస్తూరి. అతన్నలా వుండొద్దని మామూలుగా వుండమని బ్రతిమాలింది. దాదాపు వో గంట ఆమె అలా బ్రతిమాలిం తర్వాత ఆమెతో కొద్దిగా మాట్లాడాడు. ఆమె ఎంతో సంతోషపడిపోయింది.

*   *   *

సినిమాకెళ్ళాలనే వుద్దేశంతో తర్వాతి రోజు సాయంత్రం పెందలాడే ఇంటికొచ్చేసింది కస్తూరి.

రవి ఎక్కడికో వెళ్ళినట్లున్నాడు. ఇల్లు తాళం వేసుంది.

ఆమె ఉత్సాహమంతా నీరు కారిపోయింది.

రవి తిరిగి ఇంటి కొచ్చేసరికి ఎనిమిది కావస్తోంది.

"ఏమండీ! ఎక్కడి కెళ్ళారండీ? సినిమా కెళ్దామని అర్జంటు పనున్నా పెందలాడే వచ్చేశాను" రవి రాంగానే అడిగింది కస్తూరి.

"రోజూ నువ్వు మీ ఆఫీసు నించీ మీ ఫ్రెండ్స్‌ని పలకరించి తీరిగ్గా వస్తున్నావ్‌గా? నే నింట్లో నీ కోసం పడిగాపులు కాయడ మెందుకు? అందుకనే అలా బయటి కెళ్ళాను." చిరాగ్గా అన్నాడు.

కస్తూరికి ఆ మాటలు బాధని కల్గించాయి. అనవసరంగా మాట్లాడి విషయాన్ని పెంచదల్చుకోలేదు. అందుకనే ఆ విషయాన్ని మారుస్తూ — "రేపు ఫస్ట్ షో కెళ్దాం. మీరు మరే ప్రోగ్రామ్ పెట్టుకోకండి." అభ్యర్థిస్తున్నట్లుగా అడిగింది.

"చూస్తాను" బట్టలు మార్చుకోడానికి లోపలి కెళ్ళిపోయాడు రవి. అతని వెనకే భోజనం వడ్డించడానికి లోపలి కెళ్ళింది కస్తూరి.

*   *   *

కస్తూరి బాంక్ నుంచి వచ్చేసరికి రవి ఇంట్లోనే వున్నాడు. ఆమెకెంతో సంతోషం వేసింది.

ఇద్దరూ కల్సి సినిమాకి బయల్దేరారు. సినిమాహాలు దగ్గర రవి టికెట్లు తీసుకొస్తూంటే కస్తూరి వో సూట్ వేసుకున్న పెద్దమనిషితో మాట్లాడుతోంది. అతనెవరైందీ అర్థం కాలేదు రవికి.

"ఈయనే మా శ్రీవారు. పేరు రవికుమార్! వీరు కూడా మా బాంక్‌లోనే ఆఫీసరుగా పని చేస్తున్నారు. రమణారావ్ గారు!" అంటూ పరస్పరం పరిచయం చేసింది కస్తూరి.

"గ్లాడ్ టు సీయు" చేయి చాపుతూ అన్నాడతను.

అయిష్టంగానే చేయి చాపి కరచాలనం చేశాడు రవి.

"మీ రెక్కడ వర్క్ చేస్తున్నారు?" అడిగాడు రమణారావ్.

అతను వుక్కిరి బిక్కిరయ్యాడు. ఏం చెప్పాలో తెలీలేదు. అసలిలాంటి పరిస్థితి కలిగించిన కస్తూరి మీద వళ్ళు మండిపోయిందాతనికి "ప్రస్తుతానికి ఖాళీగానే.."

"బిజినెస్ ఏదైనా ప్రారంభించాలనే ఉద్దేశంలో వున్నారు" కస్తూరి సర్దిచెప్పాలని అనేసింది. రవికి ఇది మరీ ఎబ్బెట్టుగా అన్పించింది.

"విష్ యు ఆల్ ది బెస్ట్" నవ్వాడతను.

ముగ్గురూ హాల్లోకి నడిచారు. కస్తూరి ముందుసీట్లో కూర్చున్నాడతను. వెనక్కి తిరిగి కస్తూరితో ఏవేవో ఆఫీసువిషయాలు చర్చించడం మొదలు పెట్టాడు. చుట్టుపక్కలున్నవాళ్ళందరూ అతన్ని, కస్తూరిని వింతగా చూట్టం తనకి చిన్నతనంగా అన్పించింది రవికి. అసలు తనక్కడలేనట్లే

యధేచ్ఛగా నవ్వుకొంటూ, హాయిగా మాట్లాడుకున్నారిద్దరూ— ఇంటర్వెల్ లోనూ, సినిమా అయిపోయింతర్వాత కూడా!

'అలా సొంత పెళ్ళాంలా మాట్లాట్టానిక్కి వాడికి బుద్ధి లేకపోతే కస్తూరి కేమైంది? పక్కన తనున్నాడే, బోరు కొడుతుందేమోనన్న జ్ఞానమైనా వుండక్కర్లేదూ? ఆఫీసర్లతో మాట్లాట్టమే తన కంత ఇష్టమైతే తనూ వో ఆఫీసర్ని పెళ్ళాడాల్సింది. తనసెందుకు పెళ్ళాడాలి? ఇలా చిత్రహింసల కెందుకు గురి చేయా ?' రవి మనసు పూర్తిగా చికాకైపోయింది

తర్వాతెప్పుడైనా తప్పకుండా వాళ్ళింటికి రమ్మని ఇద్దర్నీ మరీమరీ ఆహ్వానించి,ఇంటి అడ్రసు చెప్పి వెళ్ళిపోయాడు రమణారావ్.

''రమణారావ్ గారికి బాంకింగ్ లో అన్ని విషయాలూ బాగా తెల్సండి...'' ఇంటి కొచ్చింతర్వాత కూడా అతని గురించేదో చెప్పబోయింది కస్తూరి.

''సినిమాహాల్లో తిరిగ్గా మాట్లాడుకున్నారుగా! ఇంకా ఇంటిదగ్గర కూడా ఆ బోరెందుకు? అయినా మీరిద్దరూ కులాసాగా కబుర్లు చెప్పుకోడానిక్కి సినిమా కెళ్ళినప్పుడు నన్నెందుకు పిలవాలి? పూర్ణ చెయ్యడానిక్కేగా!'' కోపంగా అన్నాడు రవి.

అతని మాటలకు కస్తూరి తెల్లబోయింది!

ఈమధ్య అతని ప్రవర్తనలో వస్తున్న మార్పుని గమనిస్తూనే వుంది. ఆఖరికి ఇటువంటి మాట ఎక్కూడా మాట్లాడతాడని ఆమె కల్లోకూడా అనుకోలేదు. అయినా తమాయించుకొని అతనితో మాట్లాడాలని చూసినా రవి ఆమెతో మాట్లాడలేదు. ఆ రాత్రి ఇద్దరికీ సరిగా నిద్రపట్టలేదు.

అలవాటు ప్రకారం మర్నాడుదయం పాలవాడి కేకతోనే మెలుకువ వచ్చినా ముసుగు తీయలేదు రవి. కస్తూరే లేచి పాలు పోయించుకుంది. రోజూ ఆమెతో పోటీగాలేచి ప్రతి పన్లోనూ ఆమెకి సహాయ పడేవాడు. కానీ ఆ రోజు తొమ్మిది గంటల క్కాని అతని మొహమ్మీదనించీ ముసుగుని తొలగించలేదు.

లేచి సరాసరి బాత్ రూమ్ లోకి వెళ్ళాడు.

కస్తూరి వంటపన్లో వుండి అతన్ని గమనించలేదు. తనే పేస్ట్ తీసుకొని మొహం కడుక్కున్నాడు.

''నాకు కాఫీ ఇవ్వడంకూడా నీకు చిన్నతనంగానే వుంటుందనుకుంటాను.'' టవల్తో మొహం తుడుచుకుంటూ వంటింటి గుమ్మందగ్గరకొచ్చి అన్నాడు రవి

ఆ మాటకి కస్తూరి మనసు చివుక్కుమంది.

'పేస్టందివ్వడం, టవలందివ్వడంలాంటి చిన్న చిన్న పన్లుకూడా ఆయనకి చేయడం నకిష్టం! రోజూ అలా చేస్తుంటే నా ప్రతిపనీ నువ్వేచేసి రోజురోజుకి నన్ను మరీ బద్ధకస్తుడ్ని చేసేస్తున్నావంటూ చిన్న చిన్న పన్లనితన్ని చేయనిచ్చేవారుకారు అయినా తన తృప్తికోసం క్రమం తప్పకుండా ప్రతి వస్తువూ ఆయన కందించేది. ఇవాళ వంటపన్లోపడి తనాయన లేవింది చూళ్ళేదు. లేకపోతే చూస్తూ వూరుకునేదా? అయినా ఇటువంటి చిన్న చిన్న విషయాలక్కూడా ఇలా దెప్పిపొడుపులు ప్రారంభించాలా?' కస్తూరికి చాలా బాధనిపించింది.

గబగబా ఫ్లాస్క్ లోని కాఫీగ్లాసులో పోసి అతనికి తెచ్చిచ్చింది. ఒక గుటకమింగి ''ఇది కాఫీకాదు కషాయం'' నోట్లోని కాఫీని

కొత్త సీరియల్

'శాంతితీరం'

వివరాలు: పై వారం

కిటికీలోంచి బయట కుమ్మేసి, గ్లాస్ ని క్రిందపెట్టి హాల్లోకి వెళ్ళిపోయాడు.

కస్తూరి అప్రతిభురాలైపోయింది. ఏడుపొచ్చింది.

'పెళ్ళై దాదాపు సంవత్సరం కావస్తోంది. ఈ సంవత్సరం నించీ ఆయన్నెంతో అపురూపంగా చూసుకుంటోంది తను! ఎవరి మాటల కెక్కడ బాధపడ్తారోనని ఎంతగానో ఆదరిస్తోంది. ప్రతిదానికీ ఆయన్ని వెనకేసుకు రావడంవల్ల అమ్మ, నాన్న, అన్నయ్య, తమ్ముడు, చెల్లెలు అందరూ తన్ని వేరేగా అనుకుంటున్నారు. అయినా తను లక్ష్యపెట్టలేదు కారణం? కేవలం ఆయన ఏమ్మాత్రం బాధపడటం ఇష్టంలేక! ఆయనకోసం తనింతగా ప్రాకులాడుతున్నా ఆయన గుర్తించడంలేదు... ఆయనకివన్నీ ఎందుకు తెలీదూ—అన్నీ తెల్సు! తెల్సేఇలా చేస్తున్నారు. అసలాయన్లో ఇంత అహం పెరగడాన్కి కారణమే తను! అయిందానికి, కానిదానికి — ప్రతిదానికీ ఆయన్ననవసరంగా ఆకాశానికెత్తి చివరికీ పరిస్థితి తెచ్చుకుంది. ఇప్పుడెంత బాధపడి మాత్రం ఏంలాభం?' కళ్ళు తుడుచుకుంది.

టైమ్ చూసుకొంది. తొమ్మిదిన్నర కావస్తోంది. వంట హడావిడిలో పడిపోయింది.

''నాకు స్నానానికి నీళ్ళు పెట్టు'' రవి వంటింట్లోకి వచ్చి అన్నాడు.

''ఆఫీసుకి టైమైపోతోందండి. ఇంకా వంట కాలేదు...''

''ముందు నీళ్ళు పెట్టు'' గద్దించాడు.

వెంటనే మారు మాట్లాడకుండా కూర గిన్నెని పక్కనబెట్టి, నీళ్ళు పెట్టింది.

వంట పూర్తయేసరికి పది కావస్తోంది

టైమైపోవడంతో రవికి కంచంలో వడ్డించి, దానిమీద మూతపెట్టి — తను భోంచేయకుండానే ఆఫీసుకి బయల్దేరింది కస్తూరి. అప్పుడే స్నానంచేసి వచ్చిన రవి కస్తూరి బాంక్ కెళ్తున్నానని చెప్పినా మాట్లాడలేదు.

కస్తూరి చిన్నబుచ్చుకొని బయల్దేరింది. ఆ రోజు ఆఫీస్ పని మీద కూడా అంతగా శ్రద్ధ చూపలేక పోయింది.

సాయంత్రం ఇల్లు చేరుకొనేసరికి తాళం వేసుంది.

మంగళా వాళ్ళింట్లోంచీ తాళంచెవి తీసుకొని లోపలికి నడిచింది.

'తన్నించీ దూరంగా వుండడం కోసమే ఈ సమయాల్లో బయటి కెళ్తున్నారు' బాధగా అనుకొంది కస్తూరి.

అలవాటు ప్రకారం ఫ్లాస్క్ దగ్గరకెళ్ళి మూత తీసింది. దాంట్లో కాఫీలేదు! రవి కాఫీ పెట్టుకు తాగాడనడాన్కి గుర్తుగా గిన్నె, గ్లాసులు వున్నాయ్! 'అంటే...తన వరకూ మాత్రమే పెట్టుకు తాగారన్న మాట!' గొణుక్కొంది. నీర్సంగా వచ్చి హాల్లో కుర్చీలో కూలబడింది.

అలసటకి, చికాకు తోడై మరింత నీరస పరిచాయామెని. దాదాపు వో అరగంటసేపు

అలాగే కూర్చుండి పోయింది. తప్పదు కనక తిరిగి వంటపని మొదలు పెట్టింది.

పదిగంటల సమయంలో గాని రవి ఇంటికి రాలేదు. వచ్చింతర్వాత కూడా కస్తూరిని పలకరించలేదు. బట్టలు మార్చుకొని, తనే భోజనం పెట్టుకొని పడుకున్నాడు. కస్తూరి వడ్డించడానికి రాబోతే వద్దని కసిరేడు.

అతని ప్రవర్తన కస్తూరిని మరింత కృంగదీసింది. ఆ రాత్రి భోంచేయకుండా అలాగే పడుకొంది ఆలోచిస్తూ.

ఏ అర్ధరాత్రికో నిద్ర పట్టింది.

రోజులు గడిచిపోతున్నాయ్ గాని, అతన్లో ఏ మాత్రం మార్పు కన్పించడంలేదు. పైపెచ్చు మరింత దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. కస్తూరికి తన జీవితమ్మీద అసహ్యం పుట్టుకొస్తోంది. అటువంటి మొండి మనిషితో తనెంతకాలం ఈ జీవితం గడపాలో ఆమెకి అర్థం కావడంలేదు.

ఆ రోజు —

కస్తూరి బాంక్ నుంచి ఇంటికొచ్చేసరికి ఆరుంబావైంది. రవి ఎక్కడికో బయటికెళ్ళినట్లున్నాడు. అలసటగా వుండి హాల్లో కుర్చీలో కూర్చొంది. కళ్లు మూతలు పడిపోతున్నాయ్. అలాఎంతసేపుందోగాని —

"అక్కయ్యా!" అన్న పిలుపుతో



మేనెల 7వ తేదీని మద్రాస్‌లో ప్రముఖ కవి శ్రీ ఆత్రేయగారి స్వగృహంలో జరుపుకున్న వారి 56వ జన్మదినోత్సవం సందర్భంగా చి మురళీకృష్ణ తనవీణా గానంలో ఆహూతులను ఉర్రూతలూగించాడు. ఈ 7సం ల చిన్నారిని శ్రీ ఆత్రేయ ఆశీర్వదిస్తూ ఉచితరీతిని సత్కరించారు.

ఉలిక్కిపడింది.

ఎదురుగా చెల్లెలు అరుణ.

"ఇప్పుడొచ్చావేంటే!" అర్థంకాక అడిగింది కస్తూరి.

"పెదనాన్న, అమ్మ ఇక్కడేదో పెళ్ళికి పొద్దున వచ్చార్ట. ఇంతకు ముందే! మనింటికి వచ్చారు. మళ్లీ రాత్రి బండిలో వెళ్లిపోతున్నారట. అందుకని నిన్ను పిల్చుకు రమ్మన్నారు" కస్తూరి పెదనాన్నగారికి పిల్లలు లేకపోవడంతో మొదట్నించీ వీళ్లంటే ప్రేమ!

"వస్తున్నా.. కూర్చో" కస్తూరి మొహం కడుక్కోడానికి లేచింది. పది నిముషాల్లో ఇద్దరూ కల్సి బయల్దేరారు. అక్కడ ఓ అరగంట కూర్చొని బయల్దేరింది కస్తూరి. కానీ భోజనం చేయకుండా వెళ్లడానికి వీల్లేదన్నారంతా! శేఖర్ బావగార్ని కూడా పిలవడానికి వచ్చాడు కాని అప్పటికి రవి ఇంకా ఇంటికి జేరుకోలేదు.

భోజనాలైంతర్వాత కస్తూరిని రిక్షా ఎక్కించి పెదనాన్న, అమ్మల్ని బండెక్కించడానికి బయల్దేరాడు శేఖర్.

రిక్షాలో కూర్చొందన్న మాటేగాని ఆమె మనసు భయంతో ముడుచుకు పోయింది.

'ఎనిమిదైంది. ఆయనీపాటికి వచ్చేసుంటారు' గుండెలు గుబగుబలాడు తున్నాయ్.

పడక్కుర్చీలో పడుకొని, తీక్షణంగా పైకప్పు కేసి చూస్తూ — వేడెక్కిన మెదడ్ని సిగిరెట్ల మీద సిగిరెట్లని కాలుస్తూ మరింత వేడెక్కిస్తున్నాడు రవి. తలుపు తడుతున్న శబ్దం వినపడుతున్నా అతని ఏకాగ్రతలో మార్పులేదు. మధ్య మధ్య "ఏమండీ!" అన్న పిలుపు కూడా అతని చెవులకి వినిపిస్తూనే వుంది.

సిగిరెట్ పెట్టెలోకి వేళ్లు పోనిచ్చి సిగిరెట్లు అయిపోయినట్లు గమనించాడు. విసురుగా దాన్ని నేలకేసి కొట్టాడు కాళ్లక్రింద— బాండెడ్ లేబర్‌లా కదలక మెదలకవున్న స్టూల్ని బలంగా ఒక తన్ను తన్నాడు.

మళ్లీ తలుపు చప్పుడైంది.

ఈసారి "ఏమండీ—" పిలుపు మరింత గట్టిగా విన్పించింది.

పళ్లు కొరుకుతూ ఒక్క వుదుటున లేచాడు రవి. అలా విసురుగా లేవడంతో కుర్చీగుడ్డ కుట్లుతెగి, లోపలికి పడబోయి, నిలద్రొక్కుకొని లేచాడు. కోపంగా కుర్చీగుడ్డని కూడా ఒక తన్ను తన్నాడు. పర్రుమని చిరిగిపోయింది!

తలుపు చప్పుడెక్కువైంది.

"ఏమండీ—" గట్టిగా వినబడుతోంది.

ఒక్క దూకులో తలుపు దగ్గరకెళ్లి తెస్తూనే కస్తూరిని లోపలికి లాగి, చాచి లెంపకాయ కొట్టాడు. "అర్ధరాత్రి వరకూ ఎక్కడ షికార్లు కొట్టొస్తున్నావ్?" గర్జించాడు.

తల తిరిగిపోయింది కస్తూరికి. దవడ మీద అయిదువేళ్లూ అంటుకుపోయి, దెబ్బ పడ్డచోటునించి ఆవిర్లొస్తున్నాయ్. కళ్లమ్మట నీళ్లు చిమ్మాయ్. దిగ్భ్రాంతిగా.

"ఛీ! వెధవ బ్రతుకు! చదువుకోగానే, కాస్త డబ్బు సంపాదించగానే సరిపోదు. మానాభిమానాలుండాలి" కాలోత్తి ఆమెని గుమ్మంలోంచి బలంగా పక్కకినెట్టి బయటికెళ్ళిపోయాడు రవి.

'ఏం జరిగింది? మహలక్ష్మి పిన్ని పరిస్థితికీ, తన ఈనాటి స్థితికీ తేడాఏముంది? తనేం జరక్కూడదని ఇన్నాళ్లూ అనుకొందో అదే జరిగిపోయింది!— ఎక్కడుందీ లోపం?" గొణుక్కుంది కస్తూరి.

'లోపం నీదికాదు కస్తూరీ! మీ మహలక్ష్మి పిన్నిదీ కాదు! నిజానికి మీ యిద్దరికీ తేడాయే లేదు!— ఇద్దరూ భర్తని అధికుడ్నిచేసే ప్రవర్తించారు—

ఈ లోపం మీదికాదు— మనచుట్టూ మసిలే మనుషుల్లోది!— మన వాతావరణమే ఈ తారతమ్య భావాల్తో కలుషితమైపోయింది. ఆ కాలుష్యాన్ని నిర్మూలించనిదే ఎన్ని ఆదర్శాలున్నా ఫలించవ్! సమానత్వం నీ ఆదర్శమైనా ఆచరణలో అది అసాధ్యమైంది. కారణం? అతన్ని నీలో జేర్చుకోడానికి నువ్వు దిగజారావ్, అతన్ని పైకెత్తావ్!

సమాజంలో మార్పు రాందే జీవితాల్లో మార్పు రాదు. ఈ గాలిలోని విషం చావందే ఆదర్శ జీవితాలకి మనుగడలేదు.' అంత రంగంలోంచి ఎవరో ఘోషిస్తున్నారు. ఆ ఆత్మఘోషకి తలవొగ్గుతూ అలాగే వుండిపోయింది కస్తూరి!

[అయిపోయింది]

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. వి.ఎస్ — గుంటూరు

నాకు చిన్నప్పటినుంచీ వక్తగా పేరుంది కాని పెళ్ళయిన దగ్గిరనుంచి మాట్లాడు దామంటే వినే వాళ్ళు లేరు...

చిట్టితల్లీ—వినని వాళ్ళని ఎవరూ వినరు నీ బాధ! నువ్వేపడాలి! అయినా వక్తృత్వానికీ ఇంటికీ ముడి పెడితే ఎలా? ఇంట్లో లెక్చర్స్ దంచుతూంటే పిల్లాపాపలగతేం కాను భర్త సంగతి సరేసరి ఏ క్లబ్బుకో పారిపోతాడను కో!

జి. సిహెచ్ — దేవరకొండ

కె. రా. గారూ, పెద్దలు నొప్పింపక తానొవ్వక అన్నారు కదా మీరీ విషయం తెలిసి కూడా

అది ఆకాలపు పెద్దల తత్వం ఏవడెలాపోతే మనకేం మనం మంచి వాళ్ళుగా చెలామణి అయితే చాలదా అన్న 'తప్పించుకు తిరిగే' తత్వం. ఈ తరానికా తత్వం పొసగదు. నొప్పించినా నిజం గుర్తింపచేస్తే కనీసం భవిష్యత్తులోనైనా ప్రయోజనం వుంటుంది.

సిహెచ్. కె. ఆర్ — విజయవాడ

రోజూ అద్దంలో చూసుకుంటూ వుంటే ఆయుష్షు తగ్గిపోతుందా?

తగ్గిపోదు మన ముఖంచూసి మనకే బోరు కొడుతుంది!

తుఫాన్ — హైదరాబాదు

నాపేరు తుఫాన్ నేరాసేది జాగ్రత్తగా చదవండి. ప్రస్తుతం నేను పది సంవత్సరాలనుంచి ఆడవారి జీవితాలను పరిశోధిస్తున్నాను.

ఇంకా డాక్టరేట్ రాకపోవడం ఆశ్చర్యంగా వుంది తుఫాన్! పది తరాలు కాదు పది యుగాలు కాదు, పది మహాయుగాలు నుంచీ జరిపినా ఆ పరిశోధన పూర్తి అయేది కాదు! అంచేత నా మాట విని నీ థీసెస్ కాస్త లిమిట్ చేసుకుంటే మంచిది. 'పది సంవత్సరాల్లో నే చూసిన ఆడవాళ్ళు' అనో, 'పది సంవత్సరాలలో నాకు తెలిసిన స్త్రీ తత్వం' అనో కుదించిరాస్తే సరి శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది

పి. ఎల్ — విజయవాడ


క్షమించండి. జాబులో నమస్కరించడం నాకు నచ్చని పని నాకు నచ్చని పని నిర్మొహమాటంగా తిరస్కరించడం బాగా అలవాటు.

అయితే బాగుపడతావు చిట్టితల్లీ వయస్సులో తమకంటే పెద్దలకి నమస్కరించడం— (అది ఎదురైతేనో, ఉత్తరంలోనైతేనో— అన్న ప్రశ్నకి చోటులేదు) మన సంప్రదాయం. అలాంటి వంక దండాలు పెట్టక్కరలేదు! వ్యక్తిగత భేదాభిప్రాయాలకీ, ఈ నమస్కరించడానికి— సంబంధం లేదని తెలుసుకోవడం కూడా ముఖ్యం.

ఎస్. వి. ఎస్ — బొంబాయి

పచ్చిమిరపకాయకు పడుచుపిల్లకు సంబంధం ఏమిటి?

రెండూ—ఘాటు!



బటూరా

కావలసిన వస్తువులు:— మైదా- $\frac{1}{2}$ కిలో, బంగాళాదుంపలు- $\frac{1}{2}$ కిలో, డాల్డా- $\frac{1}{4}$ కిలో, ఉప్పు— 1 టేబుల్‌స్పూన్, సోడాగుండ — చిటికెడు.

బంగాళాదుంపలను బాగా వుడికించి, తొక్కలు తియ్యాలి. అటుపైన మైదా పిండిలో తగుమాత్రం నీళ్ళుపోసి, వాటిలో వుడికించిన బంగాళదుంపలను వేసి గట్టిగా కలపాలి రొట్టెల పిండి మాదిరిగా కలిపిన తరువాత పూరీల మాదిరిగా వత్తాలి. ఆ పైన డాల్డాలో వీటిని వేయించితే 'బటూరా'లు తయారవుతాయి. ఇవి పూరీల కన్నా బాగుంటాయి.

— శ్రీమతి కె. సీత

టి. వి. ఆర్ — నెల్లూరు

మిమ్మల్ని నేను గౌరవిస్తాను నా అభిమాన రచయిత్రిగా

నన్ను నేనుగా అభిమానించుకుంటాను ఆరుద్రగారి భార్యగా!

డి. ఎస్. ఎమ్ — పలమనేరు

స్త్రీలకు మగవారు ఎంత సహాయం చేసినా త్వరగా మరిచి పోతారు ఎందుకు?

స్వార్థం లేని సహాయం వుండదు కనుక?

చక్రధారి, దానవీరశూర కర్ణ, కురుక్షేత్రంలపై మీ అభిప్రాయం?

క్షమించాలి ఆరోగ్యం బాగుండలేదు ఇంకా వక్రిస్తుందేమోనని నేను తెలుగు సినిమాలు కాస్త తగ్గించాను!

ఎన్. ఆర్. బి — మగటపల్లి

విత్తం కొద్దీ భోగం అంటారే, మరి డబ్బున్న వాళ్ళ మనసుకు శాంతి లేదంటారేం?

డబ్బుతో సుఖం కొనుక్కోవచ్చు కాని మనసు మాత్రం దానంతట అదే పనిచేయడంవల్ల శరీరానికి సంబంధించే సుఖదుఃఖాలకి అతీతంగా అది తన సణుగుడు సణుగుతూనే వుంటుంది దాన్నే అప్పుడప్పుడు అంతరాత్మ అంటూ వుంటారు

ఎమ్. ఎస్. ఆర్ - కందిగప్ప

స్త్రీకి బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కొడుకు రక్షిస్తాడు. కావున ఏ కాలమందు స్త్రీకి స్వాతంత్ర్యం అక్కరలేదు

అయితే బాల్యంలో తల్లి యవ్వనంలో భార్య, వద్ధాప్యంలో కూతురు పోషిస్తే మీకూ స్వతంత్రం అక్కరలేదేమో— ఆలోచించారా ఎప్పుడయినా? తిండికి బట్టకీ, నిలువనీడకీ కాదు— జీవి నోచుకోవలసింది మనిషిగా వ్యక్తిగా ఊపిరిపిల్చడానికి కూడా నోచుకోవాలి

ఒక కన్నెపిల్ల కథ

మద్దా వెంకటరమణారావు

(గత సంచిక తరువాయి)

నాకో చిత్రమైన కల వచ్చింది

అదొక అంగడి అందులో ఎన్నో అందమైన ఆటబొమ్మ లున్నాయి లైఫ్ సైజువి ఆ బొమ్మలని చేసినవాడు వాటిని పూరిగుడిసెలో చేసి వుండవచ్చు. కాని అవి పూరిగుడిసెలో తయారయేయని ఈ అంగడిలో పెట్టేసేక ఎవరికీ తెలియదు నిజానికి ఆ బొమ్మలే, మేడలలో తయారైన బొమ్మలకన్న మంచి ఆకృతీ, అందం, పొందికా కలిగి వున్నాయి అవి మేడలో పుట్టేయా, మిద్దెలో పుట్టేయా అన్నదాన్నిబట్టికాదు వాటి గుణ నిర్ణయం — వాటి రూపురేఖా విలాసాలబట్టే గుణనిర్ణయం ఆ ధర యివ్వగ గినవాడే వాటిని కొనగలడు మాటవరసకి నా బొమ్మ వుంది ఆ బొమ్మ ధర వుంది కింద ఈ బొమ్మ కొనేవాడికి నెలకి వెయ్యిరూపాయల జీతం ఉండాలి ఫలానా ఎదువుండాలి — ఇల్లూవాకిలీ ఉండాలి— అందం, గుణం వుండాలి అని రాసివుంటుంది అటువంటివాడే నన్ను తీసుకవెళ్ళగలడన్నమాట ఆ అంగడికి వచ్చిన మగాళ్ళు తమ తమ యోగ్యతలని వెల్లడి చేసుకుంటారు—అందమైన బొమ్మకోసం, నా జీతం వెయ్యి, రెండువేలు అంటూ ఎగబడతారు కలలో, నేనొక అద్దాల షోకేస్ వెనక ఒక బొమ్మలా నిలబడ్డాను

కారులమీద కొంతమంది పెళ్లికొడుకులు దిగేరు స్కూటర్లమీద మరికొంద రొచ్చేరు సైకిళ్లమీదా, కాలినడకనీ కొన్ని వేలమందొచ్చేరు అద్దాల షోకేసుల వెనుక నిల్చున్న పెళ్లికూతుళ్లని ఎంచుక తీసుకపోదామని వచ్చేరు

"ఓహో! ఎవ్వరీ సుందరి!" "ఆ సుందరి పేరు అనసూయ — గుణసంపదలరాసి" "ఆమె తల్లిదండ్రులు?" "తండ్రి ఆచార్యదేవుడు తల్లి భరద్వాజముని సంతతిది..." "నాకీ సుందరే కావాలి!" "ఎందరో వచ్చేరండి తమరి యోగ్యతలు చెప్పకుంటారా?" అని అడిగేడు సేల్స్‌మన్ "నేను పాతికేళ్ల చిన్నవాడిని మంచి ఆరోగ్యం కలవాడిని ఎం ఏ ఎకనమిక్స్ ఫస్టుగా పాసయినవాడిని ప్రస్తుతం ఒక బ్యాంక్ మేనేజర్‌గా వుంటున్నాను నా జీతం రెండువేలకి దగ్గర కారుంది — పువ్వులలో పూజిస్తాను!" "అహా? అలా అయితే మీరు తగరు పూలతో పూజించడానికా పెళ్లి చేసుకుంటారు బొమ్మగా మార్చేస్తారా? మనిషిగా చూడరా?" "మాటవరసకలా అన్నాను" "సరే మీ పేరు నమోదు చేసేం మిమ్మల్ని ఎంచుతే ఆమె పేరు పక్కని మీ పేరు కూడా కొట్టి పెళ్లి పత్రం పంపుతాం" లలా ఎందరో వస్తున్నారు నాకోసం కాని ఒక్కరూ నాకంటికి ఆనలేదు డబ్బుతో నాకేం పని? ఆ మనుషుల మనసుల వెనకేముందో నాకేం తెలుసు? వాళ్ల జీవితాలు నాకేం తెలుసు?

అప్పుడొక యువకుడొచ్చేడు కాలినడకని పంచె కట్టుకున్నాడు — ఒంటిమీద కండువా కప్పుకున్నాడు — ముఖంలో తేజస్సు — ఎదురుగా నిల్చున్నాడు "ఎవ్వరీ కన్య? ఈమె పేరేమి?" చెప్పవలసిందంతా చెప్పేరు అతని యోగ్యతలు అడిగేరు "నేనొక బ్రహ్మచారిని యోగ్యురాలైన కన్యకోసం వెతుకుతున్నాను" "మీ వృత్తి? మీ ఆర్జన?" "ప్రకృతిని తిలకించటం నా వృత్తి - ఈ చరాచర ప్రపంచపు ప్రవృత్తి తెలుసుకోడం." "నీకు ఎందుకూ పెళ్లి?" "పెళ్లి ప్రకృతి ధర్మం. నేను కృష్ణానదీతీరాన ఒక పల్లెటూరిలో ఒక రావిచెట్టు కింద పూరిపాక వేసుకొని పిల్లలకి పాఠాలు చెప్తున్నాను తిండికీ బట్టకీ లోటులేదు నాతో వస్తే. అనురాగంతో చూస్తాను"

నేను వెళ్దామని ఒక అడుగు ముందుకు వెయ్యగానే ఆపేరు నీ దారి అటు పట్నంవేపు అంటూ తిప్పేరు వారి ముఖాలలో నాకు నిర్మలత్వం అగపడలేదు డబ్బుందనే గర్వం — ఇళ్లూ, వాహనాలూ వున్నాయనే తామసం డబ్బుతో ఏమన్నా కొనీగలమన్న ధీమాతో ఆ ముఖాలు నల్లగా కనిపించేయి కళ్లు భయంకరంగా వున్నాయి "వద్దు వద్దు!" అంటున్నా నన్ను అందరూ పట్టుకొని ఒక భయంకరాకారుడి చేతి కందించేరు నా మెడకో తాళి కట్టి నన్ను పట్టుకపోయేడా మనిషి నా గుండెలు చీల్చడానికి ఆ రాక్షసుడి వాడి గోళ్లు వచ్చేయి ముందుకు మరొక చేతిలో వాతలుపెట్టే ఎర్రటి రాగికాడ వుంది కెవ్వున కేకవేసేను వదిన పరుగున వచ్చి లేపింది "ఏమిటే పీడకల లేవే." భయంతో వణికిపోతూ లేచేను

ఉత్తరం రాసిన మర్నాటినించీ జవాబుకోసం ఎదురుచూడసాగేడు అన్న నా పెళ్లికోసం అన్ని ప్లాన్లూ వేసేడు లెక్కలుకట్టేడు

అందరూ నేవింక వెళ్ళిపోతానన్నట్టే మాట్లాడేరు

అలివేణి కూడా నేనింక వెళ్లిపోతానని నిర్ధారణకొచ్చింది అందుకు రవీంద్ర గురించి నాకు చెప్పడానికి నిశ్చయించింది "నీకు రవీంద్ర గురించి చెప్తానన్నానుకదూ? పద డాబామీదకి" అంది ఇద్దరం డాబామీదకి వెళ్లి కూర్చున్నాం

"చెప్పు! రవీంద్ర గురించి" అని అడిగేను

"రవీంద్రది ఈ ఊరు కాదు ఇక్కడ అతని బంధువులున్నారు"

"అతనేం చేస్తున్నాడు?"

"ప్రస్తుతానికి ఏమీ లేదు"

"అంటే?"

"నిరుద్యోగి"

"పోనీ ఏం చదివేడు?"

"చదువుకీ, ప్రేమకీ సంబంధమేమిటే అనసూయా? ఒక మగాడ్ని పెళ్లాడితే అతని చదువు తక్కువని తక్కువగా ప్రేమిస్తావా?"

"నువ్వు పెళ్లి చేసుకున్నావా అతడ్ని?"

"లేదు ప్రేమకీ పెళ్లికీ ఏం సంబంధం వుంది? పెళ్లి చేసుకున్నాక ఎంతమందికి ఒకరి మీద ఒకరికి ప్రేమ వుంటోంది? ఎంతమంది ప్రేమించుకున్నవాళ్లు పెళ్లి చేసుకుంటున్నారు?"

"మీకు పెళ్లి చేసుకొనే వుద్దేశం లేదా?"

"ఎందుకు లేదు? వుంది కాని పెళ్లి అవలేదనుకో? అంతమాత్రాన అతనికి నామీద ప్రేమ పోతుందా? అతనిమీద నా ప్రేమ తరిగిపోతుందా?"

నాకేమీ అర్థం కాలేదు ఈ పరిస్థితి పెళ్లి చేసుకొనే వుద్దేశం లేకుండా ఒక ఆడదీ మగాడు ప్రేమించుకోవచ్చు? ప్రేమ, పెళ్లికింద మారదా ఈ ఇద్దరూ యిలా దగ్గరికి వచ్చేక విడిపోగలరా విడిపోయినా ప్రేమించుకోగలరా?"

జరిగిన కథ-11: అనసూయ అక్కకీ, అన్నకీ పెళ్లయిపోతుంది తండ్రి వుద్యోగంనుంచి రిటైరైపోతాడు ఆర్థికబాధలు మనుష్యుల్ని ఎలా మార్చేస్తాయో అనిపిస్తుంది అనసూయకి అన్నని చూస్తుంటే అనసూయ పెళ్లి ఆ యింట్లోవారికి ఓ సమస్య ఎస్ ఎస్ సి పాసయిన అనసూయ చదువు ఆగిపోతుంది ఆర్థిక యిబ్బందులవల్ల ఆడపిల్లలకి చదువనూ, వ్రాయనూ నేర్పించటానికి బడి పెడ్తారు అనసూయా కనకదుర్గ చిన్నతనంలోనే వైధవ్యం పొందిన స్నేహితురాలు నిర్మల చేత మెట్రిక్‌కు కట్టిస్తుంది అనసూయ భర్త వదిలేసిన సుగుణతో పరిచయమవుతుంది అనసూయకి తన జీవితం గురించి అనసూయకు చెప్పటం మొదలెడుతుంది సుగుణ సుగుణ అక్క సంధ్య రంగారావ్‌ను ప్రేమించిన సంధ్య అతడ్ని నమ్మి తన శీలాన్ని లర్పిస్తుంది నువ్వు నాకు జీవితాంతం ఉంపుడుకత్తెగా వుంటానంటేనే నీ అక్కను పెళ్లాడతానంటాడు రంగారావ్ సుగుణతో తను కోరినట్లు శీలం పోగొట్టుకోటానికి సుగుణ అంగీకరించకపోవటంతో సంధ్యకి పన్నవకుమార్ అనే అతనికీ అక్రమ సంబంధం సృష్టిస్తాడు రంగారావ్ రంగారావ్ వేసుకున్న పథకం ప్రకారం సుగుణకి అతనితో పెళ్లవుతుంది సుగుణ తనని మోసం చేస్తుందేమోనన్న అనుమానంతో ఆమెని మానసికంగా శారీరకంగా హింసించటం ప్రారంభిస్తాడు రంగారావ్ సంధ్యని పెళ్లాడిన రంగారావ్ నిన్ను పెళ్లాడిన రంగారావ్ నేను కాదంటాడు సుగుణతో ప్రక్కింటి పిల్లమ్మ కూతురు అలివేణి తను రవీంద్ర అనే అబ్బాయిని ప్రేమించానని చెప్తుంది అనసూయతో

"అలివేణీ — నువ్వనుకుంటున్నది సరైనది కాదు — వెంటనే ఈ సంగతి మీ అమ్మకి చెప్పు— మీ యిద్దరికీ పెళ్లి ఏర్పాటు చేస్తుంది. నిన్ను పెళ్లాడే వుద్దేశం అతనికి లేనప్పుడు, నువ్వు అతడితో తిరగడం మంచిదికాదు."

అలివేణి ఆశ్చర్యంగా చూసింది "అతన్ని చూడడం మానీడమా? ఎలాగంటున్నావే ఆ మాట నువ్వు? నన్ను పెళ్లి చేసుకున్నా మానినా, అతను మరెవ్వరినీ ప్రేమించలేడు అతడు నన్ను ప్రేమించినంతకాలం నాకు మరే కోరికా లేదు"

ఈ ప్రేమ అన్న మాట విని విని నాకు విరాకు కలిగింది ఇంత బుద్ధితక్కువగా ఎలా ప్రవర్తిస్తోంది మనిషి? "చూడు అలివేణీ! ఈ కబుర్లు నాకు చెప్పకు ఆ మనిషి తల్లిదండ్రులెవరో? అతనేం చదివేడో? అతని వుద్దేశం ఏమిటో? ఇవన్నీ తెలుసుకోవాలి నువ్వు మంచి చెడులని గ్రహించే విచక్షణా జ్ఞానం దేవుడు మనిషికి యిచ్చేడు ఆ జ్ఞానం ఉపయోగించక పోతే మనకీ జంతువులకీ ఏం బేధం వుంది? జంతువులు నైజంప్రకారం ప్రవర్తిస్తాయి కాని వాటి జీవితం మన జీవితం అంత అల్లిబిల్లి కాదు మనకి తోచిన విధంగా ప్రవర్తించేస్తే ఈ ప్రపంచంలో బతకలేం ఒక వస్తువ కావాలని బుద్ధిపుట్టగానే మార్కెట్‌కి వెళ్లి అది లాగేస్తే షాపువాడు ఊరుకుంటాడా? ఒక ఆడదానిమీద యిష్టం పుట్టగానే మగాడామెని ఎత్తుకపోతే యింకేమన్నా వుందా? ఒకడిమీద ద్వేషం పుట్టగానే అతడ్ని చంపేస్తే ప్రపంచం ఏమవాలి?"

"నేనెవర్నీ చంపలేదే! ఒక ఆనందమైన స్థితిలో వున్నాను దానివల్ల ఎవరినీ బాధ పెట్టలేదే?"

"నువ్వు అందరిమధ్యా వుంటున్నావు నీ చుట్టూ మానవ సమాజం వుంది అందులోనే నువ్వు వుండాలకదా? సమాజం మెచ్చుకోని పని నువ్వు చేసినప్పుడు ఆ సమాజం నిన్ను మనిషిలా చూడదు"

"అటువంటి సమాజం నా కవసరంలేదు!"

"అలా అంటే అవుతుందా? నీకూ, నీ చుట్టూ వున్న వ్యక్తులకీ మధ్య సామరస్యం పోయినప్పుడు, నువ్వు అనుభవిస్తున్న ఆనందం ఎన్నాళ్లుంటుంది? ఆ ఆనందం పోయేక నిన్ను మెచ్చుకోని మనుష్యుల మధ్య ఎన్నాళ్లుండగలవు?"

"మా ప్రేమ ఎప్పుడూ పోయేదికాదు. అది నా మనస్సులో ఎప్పుడూ వుంటుంది అది వున్నంతకాలం మనసు ఆనందంతో నిండే వుంటుంది!"

"అతని గురించి తక్కిన సంగతులు చెప్పేవు కాదు— మీ యిద్దరికీ ఒకరి సంగతొకరికి తెలియకపోతే పెళ్లి ఎలాగౌతుందే?"

"అవసరం వచ్చినప్పుడు చెప్తాను ఒకరి మనసు ఒకరిదయాక పెళ్లికోసం బెంగెందుకు?"

"పెళ్లి చేసుకొనే వుద్దేశం లేదా?"

"అతనికి ఉద్యోగం దొరకనంతవరకూ పెళ్లి కాదు ఇంత వేగం ఉద్యోగం దొరుకుతుందన్న ఆశ లేదు"

"చదువుకున్నాక ఏదో ఒక వుద్యోగం చెయ్యొచ్చు"

"రిక్షా లాగడం — కూలిపని చెయ్యడం అతని కిష్టంలేదు నాకూ యిష్టంలేదు"

"మెట్రిక్ పాసయివుంటే టైపు నేర్చుకోవచ్చు — యింకెన్నో పనులు చెయ్యొచ్చు"

అలివేణి సందేహించింది "అనసూయా నువ్వు అతని గురించి హీనంగా అనుకోడం నా కిష్టంలేదు నాకు పెద్ద చదువు లేదు అందుకు నేనంటే నీకు యిష్టం పోయిందా? మా నాన్న చదువుకోలేదుట — అమ్మకి అతనంటే యిష్టం తగ్గిందా? మనం ఆశ్రమంలో చూసిన యోగిగారు ఏం చదువుకున్నారు? అతనిలో గొప్పదనం తగ్గిందా?"

"హీనంగా చూడనే కాని అన్ని సంగతులూ దాచకుండా చెప్పు!"

"తొమ్మిదిలో చదువు ఆపేసేడే అతను — అతనికి బొమ్మలు వెయ్యడం యిష్టం పాడుకోడం యిష్టం"

"డబ్బున్నవాళ్లా?"



"కాదు ముగ్గురు అన్నదమ్ములలో యితను ఆఖరివాడు తక్కినవాళ్లు సంసారాలు చేసుకుంటున్నారు తండ్రి కాకినాడలో వుంటున్నాడు అక్కడ వాళ్ల స్వంత ఇల్లుంది కొంచెం భూమి కూడా వుంది"

"ఇతనిక్కడెందుకున్నాడు?"

"అతని పిన్నికి పిల్లలు లేరు ఇతనంటే ఆమెకి ఆపేక్ష అందుకిక్కడ నెలలతరబడి వుంటాడు"

"అతనికీ నీకూ ఎలా పరిచయం అయింది?"

"అతడి పిన్ని ఇల్లు మా పినతండ్రి ఇంటి పక్కనే. ఆమె యింట్లో ఎన్నో పుస్తకాలున్నాయి నేను ఊసుపోకపోతే వాళ్ల ఇంటి కెళ్లి పుస్తకాలు చదువుకుంటూవుంటాను"

"అంటే అక్కడ చూసేవన్నమాట?"

"ఔను అతన్ని చూడగానే"

"ప్రేమించేవు. అతన్ని చూడగానే ఆ భావం ఎందుకు కలిగింది?"

''నే ఎలా చెప్పగలనే? నా మనసుకే తెలీదు!''

''ఆ రవీంద్రని ఒకసారి నేను చూడొచ్చా?''

''ఎందుకు?''

''మాట్లాడ్డానికి నీపట్ల అతని ఉద్దేశం అడుగుతాను!''

''ఉఁహుఁ''

''ఏమిటి ఉఁహుఁ?''

''నువ్వు అతన్ని చూడనవసరంలేదు అది మా యిద్దరిమధ్యా సంగతి ఇప్పటికి నీకు చెప్పిందే ఎక్కువ''

అరవేణి లేచింది నేనూ లేచేను

ప్రేమ అంటే యిలానే వుంటుందా? ప్రేమలో పడితే యుక్తాయుక్తాలు మరిచిపోతారా మనుష్యులు? పై ప్రపంచంతో మరి సంబంధం వుండదా? పిచ్చికీ దీనికీ అట్టే భేదంలేదు. అరవేణికి నేను ఏవిధంగా సాయపడగలనో ఆలోచించేను. నాకు ఏ మార్గమూ కనిపించలేదు. దేవుణ్ణి ప్రార్థించటంతప్ప మరేమీ చెయ్యలేక పోయేను.

* * *

నాలుగురోజుల తరవాత అక్క దగ్గర్నించి ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం రాగానే దానికోసమే ఆత్రంగా ఎదురుచూస్తున్న నాన్న ఆ ఉత్తరాన్ని అందుకొని విప్పేరు. ఆ ఉత్తరాన్ని చదివి, నిట్టూర్చి, గదిలోని చిన్న టేబిలుమీద పడేసేరు.

వదిన ఆత్రంగా అడిగింది — ''ఏం రాసింది స్వరాజ్యం, మామగారూ?'' నాన్న నిట్టూర్చేరు. తరవాత నిర్లిప్తంగా నవ్వేరు. ''నువ్వే చదువుకో తల్లీ...'' అనుకున్న పని జరగలేదని అర్థమయింది. నాకుమాత్రం విచారం కలగలేదు. పెద్ద గండం గడిచినట్టు సంతోషమే కలిగింది. వదిన ఆ ఉత్తరం చదవగానే ఆమె ముఖమూ వివర్ణమయింది.

''అదంతేనమ్మా! దొరకని వస్తువుని ఎంత ఖరీదైనా యిచ్చి కొనుక్కు తీసుకపోతారు. అది లోకరీతి.''

''మరీ యింత విడ్డూరం ఏమిటి మామగారూ? యింకా కిందటివారం ఉత్తరం రాసింది. అప్పుడే ఆ అబ్బాయికి పెళ్ళి నిశ్చయమై పోయిందా?''

''పెళ్ళి కుదరడం ఎంతసేపు? ఉద్యోగం ఉన్న బ్రహ్మచారి, 'నేను పెళ్ళిచేసుకుంటాను' అని మనసులో అనుకున్నా అది వినేసి, మా పిల్లని చేసుకోండని ఎగబడిపోతారు. ఒకడు రెండువేలంటే మరోడు ఐదువేలంటాడు — నేను పదివేలంటే మూడోవాడు పదిహేను వేలంటాడు. మరోడు ఇరవై వేలు తెచ్చి పీటలమీదున్నవాడిని జెబ్బపట్టుక లాగుకపోతాడు. ఇలా ఉందమ్మా కాలం!''

''కట్నం యిచ్చినవాడిని అనా మావయ్యగారూ!''

''వాళ్ళనిమాత్రం అని లాభం ఏముందమ్మా? మగాళ్ళు ప్రపంచంలో తక్కువ అయ్యేరనికాదు ఈ ఆరాటం ఉద్యోగాలున్న పెళ్ళికాని మగాళ్ళు తక్కువ ఉద్యోగంలేని ఏ మగాడు పెళ్ళి చేసుకో గలడు? పెళ్ళికీ — అర్జనకీ లంకె ఇవి కాక కులం, శాఖ పట్టింపులు — ఇంత జీతం తెచ్చుకున్నవాడే కావాలి ఈ హోదావాడే కావాలి అన్న కోరికలు — యిలా ఎంపుళ్ళయ్యేసరికి పెళ్ళికొడు కెక్కడా కనిపించడు మరి''

అన్న చాలా బాధపడతాడని నా బాధ అన్నకి నేనింకా బరువైపోతాను ఈ ఉత్తరం తరవాత అన్న వచ్చే వేళయింది — అక్కడ వుండకుండా దుర్గపిన్ని యింటికి వెళ్ళి, ఆ శుభవార్త (ఆ పెళ్ళి కొడుక్కి మరో పిల్లతో పెళ్ళి కుదిరిన వార్త) చెప్పేను. దుర్గపిన్ని నేను సంతోషించినంత సంతోషించలేదు. ''వాడి ఖర్మ! నిన్ను చేపట్టే అదృష్టం వాడికి లేదు. అయినా ఏమిటే యింత దిగజారిపోతున్నారు మనుష్యులు? నా కప్పుడప్పుడు అనిపిస్తుంది... చిన్నప్పుడు పెళ్ళి చేసేడమే ఉత్తమం అని.''

''బాల్య వివాహాన్ని నువ్వు సమర్థిస్తున్నావా?''

''దానివల్ల కొన్ని నష్టాలు లేకపోలేదు కా ఒక సంగతాలోచించు ఆ చిన్న వయసులో ఆ మగాడు రాజవతాడో, రౌతవతాడో తెలీదుకదా అందుకు కట్నం బాధ అట్టే వుండదు తరవాత రాజయ్యేడనుకో పది వేలు తే పాతిక వేలు తే అనలేదు రౌతే అయ్యేడనుకో పెళ్ళి చేసుకున్న ఆడదానికి చిన్న చూపు వుండదు అతనితో ఆడుతూ పాడుతూ పెరిగి అతడిమీద అనురాగం పెంచుకుంటుంది మమకారం ఎక్కడుంటుందో అక్కడ అంతస్తులు కనపడవే మరో సంగతి పదో ఏటనించీ, పదేళ్ళపాటు పెళ్ళికొడుకు కోసం వెతికినా, పిల్ల పెళ్ళీడు దాటిపోదు ఇప్పుడు పదిహేడో ఏటనించీ వరాన్వేషణ ఆరంభిస్తే ఏడాది కేడాదికీ బెంగా దిగులూ పెరగడం, పాతికేళ్ళు యిట్టే పైన పడడం జరుగుతుంది.''

''నువ్వు కొంచెం అన్నయ్యకి సర్దిచెప్పు పిన్నీ — అన్న కెదురుగా వెళ్ళడానికి భయంగా వుంది. వాళ్ళ కెంత బరువయ్యేనో తలుచుకుంటే పిచ్చెత్తినట్టుంటుంది!''

''పిచ్చిపనులు మాత్రం చెయ్యకు. నీ బతుకు



చెదిరిన కలలు-పగిలిన దృశ్యాలు

నెగిటివ్‌మీద అద్దంపెట్టి దాన్ని పగలగొట్టి ప్రింటువేసి తీసిన ట్రిక్ ఫొటో

—పంపినవారు: ఎస్. శివన్నారాయణ

నువ్వు బతుకుతున్నావు -- నువ్వెవరికి బరువే? నీకు యోగ్యుడైన వాడినిచ్చి పెళ్లి చేసే పూచీ నాది! మీ అన్న నిన్ను ఏమీ అనకుండా నేను చూస్తాగా?''

అన్నయ్య రాగానే పిన్ని మా ఇంటికి వెళ్లింది నేను యిక్కడే వుండిపోయేను అన్నయ్య కేకలు యిక్కడికి వినిపించేయి అక్కనీ, బావనీ, ఆ పెళ్లివారినీ ఎన్ని ఎన్ని మాటలనాలో అన్ని మాటలూ అన్నాడు ''ఈపాటిదానికి అదెందుకు రాయాలి? రాసేముందు వారితో సంప్రదించొద్దూ? సంతకి చీటీ, లచ్చికి గాజులూ అన్నట్టు, ఓచోట ఓ అబ్బాయున్నాడు, వాడికి రెండు చేతులూ, నాలుగు తలలూ వున్నాయి.. మీ కిష్టమయితే చూపులకి పంపుతానూ అని రాసిపడేసింది — నన్నో చవటవెధవని చేసింది కనకరాజుతో అవ్వగురించి మాటాడీసేనుకూడా! ఈ బ్రహ్మచారి వెధవలకన్నా బుద్ధీ జ్ఞానం వుండక్కర్లా? ఎవడు ఎక్కువిస్తే వాడివెంట పరుగెత్తడమే? కుక్కకి, ఎముకముక్క విసురుతే తోకాడించుకుంటూ పరుగు తీసినట్టు!'' ఇలా సాగిపోయింది వదిన ఏదో అనబోతే వదినమీద విరుచుకపడ్డాడు ''కన్నావ్ ఇద్దరు ఆడపిల్లల్ని! దీని పెళ్లి అవగానే వాళ్లకింక వెతకాలి!''

అప్పుడు దుర్గపిన్ని మాటలు వినిపించేయి— ''అలా బెంగ పెట్టేసుకుంటే ఎలా జగ్గూ? అనసూయని తెచ్చుకొనే అదృష్టం వాళ్లకి లేదు పోనీ పిల్లని చూసి, చేసుకోమన్నారంటే నువ్వు బాధపడ్డా అర్థముంది మన పిల్ల సంగతి వాళ్లకి తెలీందీ వాళ్లనని ఏం లాభం? మీకు ముందు తెలియజెయ్యకుండా వాళ్లతో మాట్లాడితే మీరేమంటారో అని జంకి, ముందు మీకు రాసి, మీరు ఔనన్నాక వాళ్లని అడిగింది స్వరాజ్యం దానినని ఏం లాభం? పెళ్లీ అనేసరికి ఎన్నో సంబంధాలు మనం చూస్తాం వాళ్లూ చూస్తారు ఇరుపక్షాలవారికీ యిష్టమయితే పెళ్లి అవుతుంది లేనప్పుడు పీడాపోయ్! నే చెప్తున్నాను విను అనసూయకి రాజాలాటి సంబంధం వెతుక్కుంటూ వస్తుంది చూస్తూ వుండు ఇంకా దానికి పట్టుమని పదహారు నిండలేదు'' అంటూ ఓ పది నిముషాలు గడగడా మాట్లాడేసరికి అన్న మనస్సు చల్లబడింది

''ఏదీ అనసూయ ఎక్కడుంది?'' అన్నాడు గొంతు తగ్గించి ''భయపడి దాగుంది'' ''భయం ఎందుకు?'' ఆ మాట విన్నాక నేను వెళ్లేను

''ఎందుకే అంత భయం నన్ను చూసి? నువ్వేంజేస్తావ్ ఈ పెళ్లికొడుకుల డబ్బు కక్కూర్తిననాలి — రాబోయే పెళ్లాం కూడా డబ్బు తేవాలని ఆశ పడేవాళ్లూ, కక్కూర్తి పడేవాళ్లూ, ఇంక జీవితంలో దేనికోసం కక్కూర్తి పడరే? ఉద్యోగం చేస్తే లంచగొండివాళ్లలో ఫస్టు వీళ్లే అవతారు — వ్యాపారం చేస్తే మోసం చెయ్యడంలో ఫస్టు వీళ్లే అవతారు — ఏ పని చేసినా దగా చెయ్యడంతో వీళ్లే ఫస్టవతారు

దూక చూపి, పీక కొయ్యమంటే ఎగిరి గెంతేసి ముందుకొస్తారు!'' అని అన్నాడు

''చూడు జగ్గూ! నువ్విలా గాభరా పడితే ఏ పనీ కాదు నువ్వు బాధపడడమేకాదు. ఇంట్లో అందర్నీ గాభరా పెడతావ్. నిదానంగా ఆలోచించడం అవసరం నిదానంగా పనులు చెయ్యడం అవసరం — నే చూస్తాలే జగ్గూ అనసూయకి మొగుణ్ణి — నువ్వు నిశ్చింతగా వుండు!'' అంది పిన్ని

చూస్తుందో మాంతుందో కాని, అప్పటికా గండం గడిచేటట్టు చూసింది

15

నా ప్రపంచం ఈ ఇల్లు

ఈ ఇంట్లోనివారంతా ఆ ప్రపంచంలోని వ్యక్తులు — ఇంట్లోని నల్లపిల్లీ, తెల్లపిల్లీ, వీధిలోని కుక్కలూ, గాడిదలూ, యివన్నీ నా ప్రపంచంలోని జీవులు వీటన్నింటితోటీ నా సంబంధం ఉదయం లేచినప్పట్నించి నిద్ర పోయేవరకూ

నేను చూస్తున్నది జ్ఞాన నేత్రం తెరుచుకున్నప్పట్నించీ ఈ ఇంటినీ, దాని గోడలనీ, ఆ మనుష్యులనే, అప్పటికన్నా యిప్పటికీ యిల్లు ముసలదయిపోయింది మనుష్యులు ముసలివాళ్లయిపోయేరు ఐదేళ్ల నేను, పదిహేడేళ్ల ముసలిదాన్నయేను నాన్న నా కళ్ల కెప్పుడూ ముసలిగానే కనిపించేరు అన్నయ్యెప్పుడూ బాధలతో సతమతమయ్యే అన్నయ్యగానే కనిపించేడు

పోనీ శరీరం ముసలిదయితే అయిందికాని, మనసులోనన్నా ఎవరికీ ఒక కొత్త శక్తి, కొత్త ఆలోచన, కొత్త భావం ప్రవేశించలేదు పాత జ్ఞాపకాల బరువు, ప్రస్తుత జీవితంలోని భయం, బాధలు, రాబోయే కాలం యొక్క శూన్యత మనసుని పట్టుకొని వదలలేదు ఎవ్వరూకూడా యిలా కాదు, అలా వుండాలి అని కొత్త ఆలోచనలు చేసే శక్తి వున్నవారు కారు

అందుకే వీరందరివద్యా, కనకదుర్గ నా కళ్లకి ఒక ప్రత్యేక వ్యక్తిత్వం వున్న మనిషిలా కనిపించింది బడి పెట్టాలన్న ఆలోచన రావడం ఏమిటి ఆచరణలో పెట్టింది స్వార్థం లేకుండా, పిల్లలకి కొద్దో గొప్పో జ్ఞానమార్గం చూపడానికి పూనుకుంది మనకి అందుబాటులో వుండే అవకాశాలనీ, వస్తువులనీ, సాధనసంపత్తినీ, మన చుట్టూ వున్నవారికి మంచి కాగేలా ఎలా ఉపయోగించుకోవడమో చూపగల మనిషి ఆమె ఒక్కర్తే

అందుకే దుర్గపిన్నిని చూసినప్పుడల్లా అమ్మ గుర్తుకొస్తుంది అమ్మని నేను చూడలేదు — కాని అమ్మ బతికేవుంటే యిలానే నన్ను ప్రేమించును అనిపిస్తుంది వదిన కూడా నన్ను ప్రేమిస్తోంది కాని వదినకి పరిధులున్నాయి అన్నయ్య, పిల్లలు, సంసారం ఎన్నో అడ్డు అవి కాని దుర్గపిన్ని స్వతంత్రురాలు కనక ఆమె ప్రేమ శక్తివంతమైనది 'నీ కెందుకూ నే వున్నాను నామీద నీ బరువంతాపడీ!'' అనగలిగిన మనిషామె

ప్రతి మనిషిలోనూ దేవుడుంటాడని అంటారు ఆ దేవుడ్ని ఒకసారి మనం చూసినప్పుడు, ఆ దైవత్వపు స్థితినించి కింద నెప్పుడూ జారిపడమంటారు ఆ దైవత్వం ఎప్పుడొస్తుందో మనకి తెలీకుండా వచ్చేస్తుందిట ఒకసారి వచ్చేస్తే ఆ శక్తిని పట్టుకొనే వ్రేలాడతాం సినిమాలకి గాయకురాలిగా పోదామనుకున్న దుర్గపిన్ని, వెళ్లలేదు స్కూలు పెట్టాలన్న బుద్ధి పుట్టింది చదువు సంధ్యలు లేకుండ తిరిగే ఆడపిల్లల మనసులో ఒక చిన్న దీపం వెలిగించాలన్న బుద్ధి పుట్టింది ఆ క్షణం ఆమెలోని దేవుడు బైటకొచ్చేడు ఒక మంచి పని చెయ్యమన్నాడు! చేసింది — ఆ మంచిపని చేసేక మరి వెనక్కెలా వెళ్లగలదు? ఆ మంచి పనిమీద మరికొన్ని మంచి పనులు చేసుకుంటూ వెళ్తుంది కాని మరి వెనక్కి వెళ్లగలదా? మరి సినిమాలకి వెళ్తాం అని అనుకోగలదా? అవన్నీ మరిచే పోయింది

ఇప్పుడామె ప్రపంచం ఈ బడి, అందులోని పిల్లలూ నేనూ ఆమె ప్రపంచంలోని మనిషినే అలానే ఈ ఇంట్లోని అందరూ వారికి ఏ ఆపద వచ్చినా వారి ఆపదలానే చూసుకుంటుంది కాబట్టే నిత్య నూతనంగా మారేది కనకదుర్గే నా దృష్టిలో

స్కూలు నడుస్తోంది నూతనోత్సాహంతో బంగారయ్య భార్యకి దుర్గపిన్ని ఒక శక్తి —

''మీకేం భయం లేదు కొడుకు పుట్టి నాలుగు కాలాలపాటు వుంటాడు!'' అంటూ అభయం యిచ్చింది రుక్మిణికి నిబ్బరాన్ని కలిగించింది అందుకామె దుర్గపిన్నిని వదలదు మనం శక్తికోసం దేవుళ్లని పూజించినట్టే ఆమెకి దుర్గపిన్ని ఒక శక్తి మానసికంగా మనం అంతా ఎంత బలహీనులమో అని అనిపిస్తూ వుంటుంది నాకు ఊత లేనిదే ఒక్క అడుగన్నా ముందుకు వెయ్యలేం నాన్నా, అమ్మా, అన్న, పెళ్లయితే భర్త, పిల్లలూ, దేవుడి పరం, మన నమ్మకాలూ, యివన్నీ ముందుకి ఒక్కొక్క అడుగూ వేయించే శక్తులే నేను ఫలానా శక్తి యొక్క మనిషిని, నా బాగోగులు ఆ శక్తే చూసుకుంటుంది అన్న నిబ్బరం వస్తే జీవితం ఎంత హాయిగా గడిపేవచ్చు! అందుకే చిన్నతనం అంత హాయికొలిపేది ఇరవై దాటగానే, స్వార్థమనే పక్షి ఒక్కొక్క పుల్లా తెచ్చి మనసులో గూడు కట్టుకుంటుంది గుడ్లు పెట్టి, పొదిగి పిల్లల్ని చేస్తుంది

అందుకే రేవతి ఒకనాడు నన్ను ప్రత్యేకంగా పిలిచి, ఒక ముఖ్యమైన సంగతి (ఆమెకి) మాట్లాడినప్పుడు ఆమెమీద నాకు కోపం రాలేదు ఆ సంగతి ఆమె మంచి ఉద్దేశంతోనే ప్రస్తావించింది

ఆరోజు మధ్యాహ్నం ఇంట్లో నిర్మల ఇంగ్లీషు పుస్తకం తిరగవేస్తున్నాను రెండు గంటలయి వుంటుంది అప్పుడు రేవతి సవతి కొడుకు జడ్డివాడొచ్చి, ''పిన్ని పిలుస్తున్నాది'' అన్నాడు, జడ్డిగా నవ్వుతూ పుస్తకం పక్క నుంచి, లేచివెళ్లేను

రేవతి చేగోడీలు వేస్తోంది ''రా అనసూయా!

రా! నాకొంచెం సాయం చెయ్యి" అంటూ ఆప్యాయంగా పిలిచింది చేగోడీలు చెయ్యడం ప్రారంభించేను పీట లాక్కొని

"ఇవాళ విశేషం ఏమిటి పిన్నీ?" అని అడిగేను

"ఏముందే? మా అబ్బాయి పుట్టిన రోజు— వాడికి ఇరవై రెండు వెళ్ళేయి"

సవతి కొడుకుమీద అంత అపేక్ష ఆమె చూపినందుకు ఆనందించేను

"ఏదన్నా పనిలో పెట్టకూడదా పిన్నీ?" అని అడిగేను

"వాడికి పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లోనే చిన్న పనికోసం ప్రయత్నిస్తున్నారే వాళ్ల నాన్నగారు తెలుగు చదవగలడు ఇంగ్లీషు ఏ, బీ, సీ, డీలు వచ్చు. పోస్ట్‌మేన్‌కి కూడా నెలకి మూడు వంద లిస్తున్నారే అనసూయా!"



'భలే అల్లుడు'లో పద్మప్రియ

"మంచిది పిన్నీ. ఏదో ఓ ఉద్యోగం జీవితం గడపడానికి"

"ఔనమ్మా— నాకూ పిల్లలు కలిగే ఆశ లేదు దేనికేమయినా నాకు వీడే దిక్కు! ఉద్యోగంలో చేరుతే ఆ జడత్వం పోతుంది— మంచి బట్టలు వేసుకుంటే వాడి పెర్సనాలిటీ ఎవరికొస్తుందే?"

చేగోడీలు చుట్టడం అయ్యేక, నాకో ప్లేట్లో చేగోడీలూ, మైసూరుపాకూ పెట్టింది

"నా వొంతు పొట్లంలో పెట్టే పిన్నీ తరవాత తింటాను"

"నీ మనసు నాకు తెలుసే నీ మేనగోడళ్ల వంతు వేరే కడతాను"

"ఇవి చాలు పిన్నీ ఇందాకే అన్నం తిన్నానా ఆకలిలేదు" అంటున్నా నన్ను వదలక తినిపించింది.

"నిన్ను చూస్తే నాకెంతో నిండుగా వుంటుందే అనసూయా! క్రితం జన్మలో మనం తల్లీ కూతుళ్లం అయివుంటాం,"

"అది నీ మంచిమనసు పిన్నీ!"

"అందరిపట్లా మరి ఎందు కనిపించదే? యిదొక బంధమే!"

"బంధాలు పెంచుకోవడమూ బాధే పిన్నీ! వద పోయినప్పుడు దుఃఖపడతాం," అనడం నా పొరపాటయింది

"విడిపోని బంధంగా ఎందుకు మార్చుకో కూడదనసూయా?" అని వెంటనే అంది,

"ఎలా పిన్నీ?" ఆశ్చర్యపోయేను

"నువ్వు మా యింటికి శాశ్వితంగా ఎందుకు వచ్చేకూడదే?"

"ఎలా పిన్నీ! నన్ను పెంచుకోవాలని వుందా?" నవ్వేను

"నాకు నిన్ను పెంచుకోవాలనే వుంది నీ పెళ్లి నా చేతులమీదుగా జరిపించాలనివుంది" నా కళ్లలోకి చూస్తూ అంది

"పెంచుకోపిన్నీ! కానిపెళ్లిమాటే ఎత్తకు!"

"ఎందువల్లే?"

"మిమ్మల్నందర్నీ వదిలిపోవాలిగా?"

"ఓహ్! అదా! ఎక్కడికీ వెళ్లనవసరంలేని సంబంధం చూసేనుగా?"

నవ్వు ఆగిందికాదు "నువ్వుకూడా నా పెళ్లి బాధ్యత నెత్తిన వేసుకున్నావా?"

"నేను హాస్యం ఆడడంలేదు నామాట వింటావా?"

"చెప్పు పిన్నీ"

"నిన్ను నాదగ్గర వుంచుకొని కంటికి రెప్పలా చూసుకుంటాను మాకు మా ఊళ్లో భూములున్నాయి— ఇళ్లూ వున్నాయి అతను రిటైరయ్యేక సలభై వేలు వస్తుంది అదంతా నీకేకదా దక్కుతుంది?"

"నాకా! మీ ఆస్తి నాకెలా దక్కుతుంది? అది మీ అబ్బాయికి వెళ్తుంది"

"నే చెప్పున్నదేమిటి మరి? వాడికి వెళ్తే నీకు వెళ్లినట్టేకదా?"

"నన్ను పెంచుకొని నీ ఆస్తిని సగం సగం పంచుతావా?" వింతగా చూసేను

రేవతి గొంతు తగ్గించింది "ఔను నిన్ను నా కోడలిగా చేసుకుంటాను!"

నా ముఖంలో నా అదరిపాటు, ఆశ్చర్యం చూసింది రేవతి నేను ఆ మాటలు విని హడలి పోయేను ఆ జడ్డివాడిని పెళ్లి చేసుకోవడమా! భగవాన్! ఇలా శాసిస్తున్నావా? నేను జడ్డిగాడి భార్యగా జీవితం గడపడమా!

రేవతి నా చేతులు పట్టుకుంది ప్రాధేయ పూర్వకంగా "ఈ జడ్డివాడితో జీవితం గడపడం ఏమిటి? అని అనుకుంటున్నావు కదూ? నా మాటలు నీ మనస్సుని గాయపరిచేయికదూ? వాడు కాస్త తెలివితక్కువవాడేకాని సౌమ్యుడు బుద్ధిమంతుడు వాడికి ఉద్యోగం వచ్చేకే పెళ్లి చేస్తాను వాడితో సుఖపడతావు పువ్వుల చూసుకుంటాడు నీ చెప్పుచేతలలో వుంటాడు నువ్వు గీసిన గీటు దాటడు నీకు కోడంటికం నేను పెట్టనని నీకు తెలుసు కూతురిలా చూసుకుంటాను ఆస్తిలో సగం నీ పేర రాయించి, పెళ్లి ఖర్చులన్నీ పెట్టుకొని ఘనంగా పెళ్లి జరిపిస్తాను మావాడికి సంబంధాలు రాకకాదు— నిన్నుతప్ప మరొకర్ని కోడలిగా చేసుకోవాలనేలేదు నాకు నీతో సంప్రదించేక మీవాళ్లతో మాట్లాడదామని నా ఉద్దేశం నీ పెళ్లి గురించి మీవాళ్లెంత హైరాన పడుతున్నారో చూస్తున్నావుకదా?"


నేను మెల్లగా ఆమె చేతులు విడిపించుకొని తల వంచుకున్నాను ఇటువంటి పరిస్థితిని ఎదుర్కోవాలని ఏనాడూ ఊహించలేదు నేను 'ఔనూ' అంటే చేజేతులా నా జీవితం నాశనం చేసుకున్నట్టే 'కాదూ' అంటే రేవతికి కోపం, ఈ ప్రశ్న అడగడానికి ఎలా మనసొప్పిందో ఆమెకి? నా కష్టాలు తప్పిద్దామని సదుద్దేశమా, ఆమె స్వార్థమా?

రేవతి యింకా యిలా అంది "కనకదుర్గ మహదేవాన్ని పెళ్లాడింది దానికేం తక్కువయింది? హాయిగా వుంటోంది మావాడు మహదేవంకన్న చాలా నయం ఈ అద్దె కొంపలోంచి పోదాం— ఈ ఊళ్లోనే పదివేలకి ఒక మంచి ఇల్లు అమ్మకానికుంది అది కొనిపిస్తాను ఒక భాగంలో మీ అన్నా, వదినా, పిల్లలూ, మీ నాన్నగారూ అద్దె లేకుండా వుండొచ్చు ఆ యిల్లు చాలా పెద్ద పెంకుటిల్లు ఆరు గదులు వంటా భోజనాలకి వేరే ఏర్పాట్లు అన్నీ వున్నాయి దానికి రిపేర్లు కొద్దిగా చేయించి, కరెంటు పెట్టుకుంటే యింక అడగక్కర్లేదు!"

ఈ విపత్తులోంచి తప్పించుకొనే దారి కనిపించలేదు ఎందుకంటే, ఈమేకాని యీ సంగతి, ఈ సుందరదృశ్యం అన్నయ్యముందు వుంచేసరికి, వాళ్లు వెంటనే కాకపోయినా, మరో ఏడాదీ రెండేళ్లలో నాకే సంబంధమూ కుదరకపోతే ఒప్పేసుకోవచ్చు. అన్న సరే అనేస్తే నేనెలా కాదనగలను? నా సంతోషంకన్న, నాన్న, అన్న, వదినల యొక్క ఆనందం నాకు ముఖ్యం అని నేననుకుంటాను నా బరువుని వాళ్లకెలా తప్పించడమో ఆలోచిస్తాను ఈమె చూపిస్తున్న స్వర్గం ఊహామాత్రమే నని వారికి తోచదు ఐహిక సంపదలముందు మరే పరమసత్యమూ కనిపించదు డబ్బూ, ఇళ్లూ వాకిళ్లూ, బీరువాలనిండా బట్టలూ వుంటేనే చాలని మాటికి తొంభైతొమ్మిదిమంది అనుకుంటున్న యీ లోకంలో, డబ్బుంటే తక్కిన సుఖాలు వాటంతట అవే వస్తాయి అని అన్నా, నాన్నా అనుకోవచ్చు

నేను జవాబివ్వలేదు రేవతి అంది "నే అన్నానుకదా అని మొహమాటపడి ఒప్పేసుకోకు— అలా అని తొందరపడి కాదనీ అనకు ఆలోచించు ఈ మాట అన్నానని ఎవ్వరికీ చెప్పకు నిన్ను వలలో వేసుకుందుకి ఎత్తు వేస్తున్నానని అందరూ అనుకోవచ్చు"

[ఇంకా వుంది]



సంధ్యను చూసి చాలారోజులయింది

ఇది మార్చి నెల – ఆఖరువారం. ఫిబ్రవరి మొదటివారంలో అనుకుంటాను – సంధ్యవేళ, ఇలాగే, ఒక్కదాన్నే కాలేజి నుంచి రావాల్సిన శ్రీవారికోసం ఎదురుచూస్తూ కూర్చున్నాను పోర్టికోలో కారు ఆగిన శబ్దం అయింది ఆ శబ్దం సుపరిచితం పిక్చర్ ప్రారంభంలో చూపే సింహగర్జనపట్టి యం జి యం వారి పిక్చరని తెల్సుకున్నట్లుగా, లేదూ, ప్రసారం ప్రారంభంలో రెండు నిమిషాలసేపు విన్పించే సిగ్నేచర్ ట్యూన్ వల్ల ఆలిండియా రేడియో ప్రసారమని పోల్చుకునే విధంగా – ఆ ఆగిన కారు ఎవరిదో చూడకుండా తెల్సుకోవచ్చు

ఆ వచ్చిన కారు చంద్రశేఖర్‌గారిది అందులో వచ్చినవారు చంద్రశేఖరం, సంధ్య కాని ఇంట్లోకి వచ్చినది మాత్రం సంధ్య

సంధ్యను డ్రాప్‌చేసి చంద్రశేఖరం వెళ్ళిపోయాడు

"గుడ్ ఈవెనింగ్ మేడమ్!" విష్ చేసింది సంధ్య తెల్లని పలువరస తళుక్కుమంది

ఇందాకటినుంచీ మసకమసకగా వెలుగుతున్న నలభైవాట్ల డే లైట్ ట్యూబ్ కాంతివంతమయింది

సంగీతానికి మొక్కలు ఏపుగా పెరుగుతాయి అని ఎక్కడో చదివినట్లు గుర్తు రెండింతలు కాంతివంతమయిన ఈ డే లైట్ ట్యూబు చూస్తుంటే లైట్లు నవ్వులజల్లుకు రెస్పాండవుతాయేమో ననిపిస్తుంది

సంధ్య కంపెనీ అంటే నేను అందుకే ఇష్టపడతాను ఎల్లప్పుడూ మొహం కళకళలాడుతుంది ఫైనల్ బి ఏ చదువుతోంది విద్య విజ్ఞానంకొరకు అన్న ఉద్దేశంతో చదివే పిల్ల రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీరుగారి కూతురు చీకూ చింతాలేని జీవితం

"రా, సంధ్యా! కూర్చో!"

ఎదురుగా సోఫాలో కూర్చుంది

"చంద్రశేఖర్ లోపలికి రాకుండా వెళ్ళేడేం?" అని అడిగాను

"ఇప్పుడే ఆఫీసు నుంచి ఇంటికి వెళ్తున్నాడు దోవలో కన్పించాడు నేనిలా మీ యింటికి బయల్దేరానంటే డ్రాప్ చేస్తానని లిఫ్ట్ యిచ్చాడు మాష్టారింకా రాలేదా?"

"రాలేదు కాలేజీలో ఏదో మీటింగు వుంది ఆలస్యంగా వస్తామన్నారు"

"అవునవును స్టాఫ్ అసోషియేషను మీటింగుందిట ఈరోజు"

"అసలు సంగతి తప్పిస్తున్నావ్! పెళ్ళి మాటేం జేశావ్?"

"ఈ పరీక్షలయింతర్వాతనే పెళ్ళి ప్రసక్తి"

"ఇంకెంత? రెండునెలల్లో పరీక్షలయిపోతాయిగా! నువ్వు నిర్ణయించుకుని మీవాళ్ళకు చెప్తే వాళ్ళు ప్రయత్నంలో వారుంటారుగా!"

"నిర్ణయమా?" ఎంతో తేలికగా అన్నది సంధ్య

నా కర్థంకాలేదు వివాహ మనేది సంధ్యకెంతో తేలికయిన విషయంలాగా కన్పిస్తున్నది మారేళ్ళ జీవితంలో పెళ్ళి తాలూకు ప్రాముఖ్యం తెలియకనా? లేక జీవిత భాగస్వామిని ఎన్నుకునే బాధ్యత తాలూకు విలువ గుర్తించకనా?

చంద్రశేఖర్, భాస్కర్ – వీరిద్దరిలో ఎవరో ఒకర్ని నిర్ణయించుకోవాలి సంధ్య తల్లిదండ్రులు అభ్యుదయభావాలు కల తల్లిదండ్రులు వర నిర్ణయం సంధ్యకే వదిలేశారు

చంద్రశేఖర్ ఒక ప్రైవేటు కంపెనీకి మేనేజరు పొడవుగా, పొడవుకుతగ్గ లావుగా, అంతేకాక పచ్చగానూ వుంటాడు ఆస్తిపాస్తులు బాగా వున్నవాడు నలగని మాటు, చెరగని తల, రోల్డ్‌గోల్డ్ ఫ్రేము కళ్ళజోడు, మాటాడే తీరు- అతని ఉద్యోగానికీ, హోదాకూ తగ్గట్టుగా వుంటాయి

భాస్కర్ బక్కపల్చగా వుంటాడు వామనఛాయ బి ఇ మెకానికల్‌లో యూనివర్శిటీ ఫస్ట్‌గా వచ్చాడు జూనియర్ ఇంజనీరుగా గవర్నమెంట్ సర్వీసులో వున్నాడు ఆస్తి అంటూ ఏమీలేదు వృత్తికి ఇంజనీరయి మెసిలేది యంత్రాలతోనయినా సాహిత్యమంటే చెవికోసుకుంటాడు మార్కెట్టులోకి కొత్త పుస్తకం వస్తే కొనకుండా ఊరుకోడు పట్నంలో సాహిత్య సమావేశం జరుగుతున్నదంటే హాజరుకాకుండా వుండడు

వీరిద్దరూ సంధ్యను ప్రేమిస్తున్నారు, వివాహం చేసుకోవాలని వాంఛిస్తున్నారు

సంధ్యను సుఖపెట్టే తాహతు యిద్దరికీ వుంది

ఆమెతో తూగగలవారేను యిద్దరూ.

ఆమె స్నేహం పొందుతున్నారు ఇద్దరూనూ ఆమె కలిసిమెలిసి వుంటున్నది ఇద్దరితోనూ

సంధ్య తల్లిదండ్రులకు యిద్దరి మీదా సదభిప్రాయమే

ఇది నా కొక్కదానికేకాదు తెలిసిన అందరూ ఎరుగున్న విషయమే

కాని

సంధ్య, వీరిద్దరిలో ఎవరిని వివాహం చేసుకునేది నా కొక్కదానికేకాదు తెలియనిది, ఎవ్వరికీ అర్థంకానిది

ఈ వర నిర్ణయం సంధ్యతో పరిచయం వున్న మా అందరికీ సమస్య

కాని

సంధ్యకి ఇదో సమస్యలాగా కన్పించటంలేదు కనీసం ఏకవర్ణ సమీకరణంలాగా కూడా తోచటంలేదు ఒకటీ, ఒకటీ రెండు అన్నంత సులభంగా వుంది సంధ్యకు అంత ధైర్యం ఎక్కడినుంచి వచ్చిందో నా కర్థంకావటంలేదు

ఈ రెండు నెలల్లో సంధ్య కన్పించలేదు పరీక్షలకు చదువుకుంటున్నదేమో, డిస్టర్బ్ చేయటం ఎందుకని నేనూ వాళ్ళింటికి వెళ్ళలేదు

చంద్రశేఖర్ జాడలేదు సామాన్యంగా చంద్రశేఖర్ ఒంటరిగా ఎన్నడూ మా యింటికి రాడు వెంట ఎవరో ఒకరుండాలి – కామన్ ఫ్రెండ్ ఆ ఫ్రెండ్ సంధ్య ఒక్కతే మాకు సంధ్య పరీక్షలు కారణాన యింట్లో నుంచి బయటికి రావటమేలేదు చంద్రశేఖర్ తను ఒక్కడే రావటానికి బిడియం ఒకసారి యీ విషయంలో నొచ్చుకున్నాడుకూడాను – బిడియాన్ని గర్వమనుకుంటున్నారని ఒక్కొక్కరి తత్వమే అంత నేను ఈ విషయంలో అతన్ని తప్పుపట్టను అతనికి గర్వమెంతమాత్రమూ లేదు సధ్యంతో మా యింటికి చాలాసార్లు

వచ్చాడు తనొక ఆఫీసరుననిగాని, ఆస్తిపరుడనని గాని గుర్తుంచుకొనేవాడుకాదు స్నేహితుడుగా మాట్లాడేవాడు

భాస్కర్ అసలు మా యింటికి ఇంతవర కెన్నడూ రాలేదు క్రితం ఉగాదినాడు, ఆకాశవాణి రసజ్ఞులయిన ఆహూతుల సమక్షంలో కవి సమ్మేళనం ఏర్పాటుచేస్తే శ్రీవారితో నేనూ వెళ్ళాను అక్కడ ఆకాశవాణి ఆవరణలో సంధ్య భాస్కర్‌ని పరిచయం చేసింది అనాటినుంచి అలాగే ఎక్కడో సాహితీ సభల్లోనో, సాంస్కృతిక సమావేశాల్లోనో కన్పిస్తూవుంటాడు భాస్కర్ సన్నగా చిరునవ్వు విసురుతూ విష్‌చేస్తాడు చక్కగా వినసొంపుగా మాట్లాడుతాడు లోతైన ఆలోచన వున్నవాడు ఈమధ్య భాస్కర్‌కూడా కన్పించలేదు క్యాంప్ కేమయినా వెళ్లాడేమో! అప్పుడప్పుడు ఫీల్డు వర్క్ వుంటుంది అతనికి!

సంధ్య విషయం తెలిసే అవకాశమే చిక్కలేదు

కాలేజినుంచి శ్రీవారింకా రాలేదు ఆరు గంటలయింది.

గుమ్మంలో స్కైకిలేదో ఆగింది ఒక కుర్రవాడు చీటీ తెచ్చియిచ్చాడు కాలేజీలో ఏదో కాంపిటేషను నిర్వహిస్తున్నారుట, శ్రీవారు ఎనిమిది గంటలకిగాని రారని కబురు

రెండు గంటల వ్యవధి వుంది సంధ్యను చూసివద్దామని బయల్దేరాను

"గుడ్ ఈవెనింగ్ మాడమ్!"

వెనకకి తిరిగిచూస్తే చంద్రశేఖర్

ఆ వెనక సంధ్య

"రండి! రండి!" ఆహ్వానించాను

వారిద్దరూ లోపలికి వచ్చారు

సంధ్య నా పక్కనే సోఫాలో కూర్చుంది చంద్రశేఖర్ ఎదురుగా కూర్చున్నాడు

"మీ ఇంటికనే బయల్దేరాను సంధ్యా! పరీక్షలు బాగా వ్రాశావా?"

"మాష్టారు చెప్పలేదా?" ఎదురు ప్రశ్న వేసింది సంధ్య

"మాష్టారు చెప్పారనుకో అయినా మాష్టారు చెప్పటంలోనూ, నువ్వు చెప్పటంలోనూ తేడా లేదూ?"

"అయితే సరే — బాగానే వ్రాశాను"

"క్లాసు వస్తుందా?" నవ్వి ఊరుకున్నది సంధ్య సమాధానంగా

చంద్రశేఖర్ టీపాయ్‌మీది వీక్లీ చేతిలోకి తీసుకుని కార్టూన్స్ చూస్తున్నాడు

"పరీక్షలంటూ వాయిదా వేస్తూ వచ్చావ్ పరీక్షలయిపోయినాయికదా అనే — మీ యింటికి బయల్దేరాను సంధ్యా!" మెల్లగా సంధ్యతో అన్నాను

సంధ్య చెక్కిళ్ళలో గులాబీలు, కళ్ళలో మెఱుపులు

సిగ్గుపడుతూన్న సంధ్యను చూస్తే వరనిర్ణయం చేసుకున్నట్లుగా కన్పిస్తున్నది

ఆ నిర్ణయమేదో తెల్సుకోవాలని ఉత్కంఠ!

కాని చంద్రశేఖర్ యిక్కడ వుండగా ఎలా అడిగేది?

అందుకు ఒక ఉపాయం ఆలోచించాను

"చంద్రశేఖర్‌గారూ! మీరు మా లైబ్రరీ చూడలేదుకదూ! రండి" చంద్రశేఖర్ని మా స్టడీ రూముకు తీసికెళ్లాను

విశ్వకవి రవీంద్రులు, నాటక చక్రవర్తి షేక్స్పియర్, నవలా సార్వభౌముడు సోమర్సెట్‌మాం కథాస్రామాట్ ఓహెన్రీ — ఒక్కొక్కరి రచనలూ పట్టిచూస్తున్నాడు చంద్రశేఖర్

మరొక రాక్‌లో—ఆధునిక ఆంధ్ర సాహిత్యం— బుచ్చిబాబు, బాపిరాజు, విశ్వనాథ, మల్లాది, శ్రీపాద, రాచకొండ, కొడవటిగంటి — రచనలు

"మాడమ్! ఈ పుస్తకాలన్నీ ఊరికేనే తిరగేయాలన్నా ఇది సమయంకాదు మరొకసారి వస్తాను" చంద్రశేఖర్ మాటల్లో అశక్తత, అనాసక్తత రెండూ వెల్లడి అయాయి నా ఉద్దేశమూ అతను ఇప్పుడు అవన్నీ చదవాలని కాదు ఒక్క అయిదునిమిషాలు సంధ్యతో ఒంటరిగా మాట్లాడే అవకాశం కావాలని

"అయితే! ఇదిగో మేము ఆలిండియా టూర్‌కి వెళ్లినపుడు తయారుచేసిన ఆల్బమ్ ఇది చూస్తూ వుండండి ఈలోగా కాఫీ తెస్తాను" అని ఆల్బమ్ ఇచ్చి డ్రాయింగ్ రూములోకి వచ్చాను ఇప్పుడు సంధ్య అభిప్రాయం తెల్సుకోవచ్చు

సంధ్యను కూడా కిచెన్‌లోకి తీసికెళ్లి అడిగాను

"స్వయంవరం అయిందా సంధ్యా!"

సంధ్య సిగ్గుల పెళ్లికూతురయింది మాట్లాడలేదు

"చదువుకున్నదానివి నువుకూడా అలా సిగ్గుపడతావేం సంధ్యా! అందులో నీ నిర్ణయం కూడానాయను."

"అది చెప్దామనే వచ్చాను — మాడమ్!"

అయితే - చంద్రశేఖర్ని ఎన్నుకున్నదా సంధ్య అందుకనే యిద్దరూ కల్సి వచ్చారా?

అవును — ఒకవిధంగా చూస్తే చంద్రశేఖర్ మెరుగు ఆస్తి బాగా వుంది కాబట్టి నగలూ, నాణేలూ పెట్టుకోవచ్చు మంచి ఉద్యోగం కాబట్టి నౌకర్లూ, చాకర్లూ వుంటారు కారు వుంది కాబట్టి హుషారుగా షికార్లు చేయవచ్చు

భాస్కర్‌కి ఆస్తిలేదు, నౌకర్లున్న ఉద్యోగం కాదు, కారు లేదు మరేమి చూసి భాస్కర్‌ని వరిస్తుంది సంధ్య!

ఇలాగా ఆలోచించివుంటుంది సంధ్య

అదే అడిగాను సంధ్య దగ్గర నాకు చనువు వుంది కాబట్టి

"మీరు పెద్దలు మీముందు నేను విపులంగా చెప్పకూడదనుకొండి అయినా మీరు అడిగారు కాబట్టి చెప్తున్నాను నగలూ — నాణేలూ, నౌకర్లూ — చాకర్లూ, కార్లో షికార్లుకాదు నేను కోరుకునేది"

అక్కడ ఆగింది సంధ్య తను కోరుకునేది ఏమిటో చెప్పలేదు అదేమిటో నేను గ్రహించక పోలేదు

"అవును — సంధ్యా! నగలూ నౌకర్లూ కాదు ఆడది కోరుకునేది వాటన్నిటికంటె భర్త ప్రేమ, భర్త మనసు ముందు కావాల్సినవి చంద్రశేఖర్ ఈ రెండూ ఈయగలవాడు" నా మనసులో మాట వ్యక్తం చేశాను

"ఈయలేడని నేననను నాకోసం, నా సుఖం కోసం, ఎంతయినా ఖర్చు పెట్టగలడు, నన్నెంత గానో ప్రేమిస్తున్నాడు కాని ఆ ప్రేమకు వెనుక"

ఎందుకో సంధ్య సూటిగా చెప్పలేకపోతున్నది

సంధ్య ఎవర్ని నిర్ణయించుకున్నది? చంద్రశేఖర్ని కాదా? కానిపక్షంలో భాస్కర్ని వివాహమాడ నిశ్చయించుకున్నదా? కథ మొదటికి వచ్చింది

సంధ్య చంద్రశేఖర్ ప్రేమని అనుమానిస్తున్నది స్పష్టంగా చెప్పమన్నాను

"చంద్రశేఖర్ ప్రేమ వెనుక అనురాగం లేదు అధికారం వుంది"

సంధ్య చంద్రశేఖర్ని సరిగా అర్థం చేసుకో లేదేమో అనిపించింది ఆఫీసులో వున్నంతవరకే అతను ఆఫీసరు బయటికి వచ్చాక సబార్డినేట్సుతో సాటి మానవుడిలాగా ప్రవర్తిస్తాడు అది నేను చూశాను చాలామంది చెప్పగా విన్నాను

సంధ్య యిక్కడ పొరపడ్డదేమో?!

సంధ్య అటువంటి అభిప్రాయానికి ఎలా వచ్చిందో చెప్పమని అడిగాను

"చెప్తాను మాడమ్! మీరు నే చెప్పేది విని నా అభిప్రాయం సరి అవునో కాదో, మీరు చెప్పాలి"

"అలాగే"

* * *

సాయంత్రం అయిదు గంటలవుతుండగా ఫోన్ మోగింది ఫోన్ ఎత్తితే అవతల చంద్రశేఖర్!

"సంధ్యా! ఒక పావుగంటలో వచ్చేస్తున్నా రెడీగా వుండు"

"ఏమిటి? విశేషం?"

"నువ్వు నాతో వస్తున్నావ్! రెస్ట్ ఇన్ పర్సన్"

చంద్రశేఖర్‌తో వచ్చిన చిక్కే యిది వివరం చెప్పడు

తయారయింది సంధ్య అన్నట్లుగానే పావుగంటలో వచ్చాడు చంద్రశేఖర్ ఫ్రెంటు డోరు తీశాడు లోపల కూర్చున్నది సంధ్య

దారిలో చంద్రశేఖర్ మాట్లాడలేదు ఆఫీసులు, కాలేజీలు, స్కూళ్ళు వదిలే సమయం కావటాన రోడ్డు రద్దీగా వుంది చేయి స్టీరింగుమీద, దృష్టి రోడ్డుమీద

పది నిమిషాల తర్వాత కారు పక్కగా పార్క్ చేశాడు దిగి గార్డెన్‌లో కూర్చున్నాం

"సంధ్యా! ఇవ్వాళ ఏ విషయమూ నువ్వు తేల్చిచెప్పాలి"

బహుశా — ఇందాకటి నుంచి చంద్రశేఖర్ పెళ్లి విషయమే ఆలోచిస్తున్నాడు

"పరీక్షలు కానీయండి!" సంధ్య ధ్యాస

[33 వ పేజీ చూడండి]



'యమ గోల'లో ఎన్. టి. ఆర్.

శశి మూవీస్ తొలి చిత్రం

ఈమధ్య ఒకరోజున వాహినీ ఎవిమిడో ఫ్లోర్‌కు వెళ్ళాను. అక్కడ దర్శకుడు హేమాంబరధరరావు కనిపించారు.

తెలుగు చిత్రమా? ఒరియా చిత్రమా? అని అడిగాను. ఈలోగా చిత్ర నిర్మాత శశిపాల్‌గారు వచ్చి ... తెలుగు చిత్రమే అని రిప్లయ్ యిచ్చారు.

శశి మూవీస్ ప్రారంభించిన తొలి చిత్రంలో చంద్రమోహన్, నాగభూషణం, శరత్‌బాబు, సురేష్, వంకాయల సత్యనారాయణ, ఈశ్వరరావు, సారథి, జంపన పరశురామయ్య, రాజశ్రీ, రోజారమణి, రమాప్రభ, ఫణి, విజయలక్ష్మి ముఖ్య పాత్రధారులు.

ఆదుర్తి నరసింహమూర్తిగారి కథ ... మాటలు, సత్యం సంగీతం, లోక్‌సింగ్ ... నాగరాజన్ ఛాయాగ్రహణం, సి. హెచ్. సుబ్బారావు ఎడిటింగు, ఎస్. గోపాల్ సహ దర్శకత్వం శశి మూవీస్ చిత్రానికి ముఖ్య సాంకేతిక సారధులు.

ఒరియాలో పేరు

దర్శకుడు హేమాంబరధరరావుగారు రూపొందించిన పునర్‌మిలన్ (ఆడపడుచు) చిత్రానికి ఒరియాలో అత్యధిక ప్రజాదరణ లభించింది.

ఇప్పుడాయన అదే భాషలో "రక్తసంబంధం" చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు.

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ కొత్త సంవత్సరంలో భారీ తారాగణంతో ... వర్ణ చిత్రాన్ని ప్రారంభించబోతూంది.

అగ్రనటుడితో హేమాంబరధరరావుగారికి ఒక చిత్రం తీయాలన్న తలంపు చాలాకాలంగా వుంది. ఆ కోరిక ఇలా తీరుతుందేమో!

విజయకుమార్ మొదటి చిత్రం

కీ. శే. అమరగాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావుగారి పెద్దకుమారుడు చిరంజీవి ఘంటసాల విజయకుమార్ సంగీత దర్శకత్వం నిర్వహించిన టి. జి. కె. ఫిలిమ్స్‌వారి "వస్తాడే మా బావ" చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రంలో దేశ సంరక్షణ కోసం పాటుపడే దేశోద్ధారకుడిగా, దేశసేవకుడిగా మురళీమోహన్ నటిస్తున్నారు. ఎదురైన కష్టాలన్నింటిని చిరునవ్వుతో స్వీకరించి, కష్టాల్లో వున్నవారికి ఓదార్పు చెప్పి వూరడించే వుదాత్త హృదయురాలిగా రోజారమణి నటిస్తున్న ఈ చిత్రంలో కాంతారావు, గిరిబాబు, రావి కొండలరావు, రాధాకుమారి, చిట్టిబాబు, గిరిజారాణి, విజయవాణి, ప్రేమ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.

ద్వివేదుల విశాలాక్షి సంభాషణలు వ్రాసిన ఈ చిత్రానికి పి. యస్. ప్రకాష్ కెమెరా సారధ్యం వహించారు. టి. జి. గోపాలకృష్ణ దర్శకత్వంలో రసవత్తరంగా రూపొందిన ఈ చిత్రం అతిత్వరలో ఆంధ్రా అంతటా విడుదలవుతుందని తెలుస్తోంది.



'అడవి రాణి'లో కె. ఆర్. విజయ





నటరత్నతో నందమూరి వాగ్వివాదం

నటరత్న, నందమూరి అన్నదమ్ములు. అనుకోకుండా ఒకరోజు నటరత్న యింటికి నందమూరి వెళ్ళారు. అన్నయ్యను చూడగానే మురిసిపోయాడు తమ్ముడు. సాదరంగా ఆహ్వానించాడు. ఇంతకాలం తాను సంపాదించిన సిరిసంపదల్ని గూర్చి, అనుభవిస్తున్న భోగభాగ్యాలను గూర్చి తన అన్నయ్యతో చెప్తాడు. ఈ సుఖాలను, సంపదలను ఇద్దరం కల్సి అనుభవిద్దాం అని మనస్ఫూర్తిగా తన అన్నయ్యను ఆహ్వానిస్తాడు తమ్ముడు. "ఈ సంపదలు భోగభాగ్యాలన్నీ మోసం, దగా వీటితో సంపాదించినవి. ఈ పాపిష్టి డబ్బును నేను ముట్టుకోను. పుణ్యమూర్తి మన అమ్మ అంతరాత్మని ఈ పాపిష్టి డబ్బుక్రింద ఏనాడో సమాధి చేసావ్" అంటూ ఆవేశంగా తన తమ్ముడ్ని నిందిస్తాడు అన్నయ్య. తన అన్నయ్య మాటలను సహించలేని తమ్ముడు బిగ్గరగా గర్జిస్తూ "అవు! నిజమే! నేను మోసగాణ్ణే! అవినీతిపరుణ్ణే! మరి నువ్వెందుకొచ్చావ్! దుష్టశక్తులకు భయపడి, నా నీడన తలదాచుకోడానికొచ్చావ్! నాది పాపపు సొమ్మంటూనే పాలు పంచుకోడానికొచ్చావ్!" అంటూ మాటిపోటి గాటలతో తన అన్నయ్యను రెచ్చగొట్టాడు తమ్ముడు. తమ్ముడి అనాలోచిత ఆవేశానికి ఆగ్రహించుకున్నా, మళ్ళీ తమాయించుకుని, "నీకన్నా, ముందు పుట్టినందుకు, నువు చేసిన తప్పు నేను చెయ్యలేక పోతున్నాను. ఈరోజు మన పుట్టినరోజు. వస్తాను" అంటూ తమ్ముడికని తెచ్చిన నగం మిఠాయిని టేబిల్‌పైన పెట్టి వెళ్ళడాని కుపక్రమిస్తాడు అన్నయ్య. స్వీట్సీ, అన్నయ్యను మార్చి, మార్చి చూస్తూ, కన్నీటితో "అన్నయ్యా!" అని రోదించాడు తమ్ముడు. "నా యింటి తలుపులు నీ ఒక్కడికోసమే కాదు. దగాపడిన ప్రతి తమ్ముడికోసం తెరిచేవుంటాయ్! గుర్తుంచుకో!" అంటూ వెళ్ళిపోయాడు అన్నయ్య.

నటరత్న, నందమూరిల నడుమల సాగిన పై వాగ్వివాదం ఆదర్శ చిత్ర వారి "మా ఇద్దరి కథ" చిత్రంలోనిది. సూపర్‌స్టార్ ఎన్. టి. ఆర్. ద్విపాత్రాభినయం ప్రత్యేకాకర్షణగా గల యీ ఈస్ట్‌మన్ కలర్ చిత్రం కె. రంజిత్‌కుమార్, కె. గోపాలక్రిష్ణలు నిర్మిస్తున్న ఈ భారీ వర్ణ చిత్రంలో మంజుల, జయప్రద నాయికలు. ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, రాజబాబు, హలం, ప్రభృతులు తదితర పాత్రధారులు. గోపీ, చక్రవర్తి, కళాధర్, నాయని మహేశ్వరరావు సాంకేతిక నిపుణులుగా పని చేస్తున్న ఈ చిత్రానికి నందమూరి రమేష్ దర్శకత్వం వహించారు.

త్రిమూర్తులుగా ప్రభాకరరెడ్డి రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య

త్రిమూర్తులనగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులని అందరికీ తెల్సు. బ్రహ్మ జన్మ కారకుడని, విష్ణువు వృద్ధికారకుడని, మహేశ్వరుడు సంహారకుడని చెబుతూ వుంటారు. ఈ త్రిమూర్తుల లీలలు కోకొల్లలు. "మా ఇద్దరి కథ"లో విష్ణు, బ్రహ్మ, మహేశ్వరులుగా ప్రభాకరరెడ్డి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య నటిస్తున్నారు. త్రిమూర్తులనబడే వీరు వారి, వారి పనుల్లో నిష్ణాతులు. ఈ ముగ్గురిలో ఒకతను ఆలోచనలు పుట్టిస్తాడు. మరొకతను ఆ ఆలోచనలను ఆచరణలో పెడ్తాడు. ఇంకొకతను ఆ ఆచరణను పరిపూర్తి చేస్తాడు. త్రిమూర్తులనబడే ఈ ముగ్గురిలో ఒకాయన చేపల వ్యాపారస్తుడు. మరొకాయన పెద్ద పారిశ్రామికుడు. ఇంకొకాయన ఫాక్టరీ యజమాని. ఆషాడభూతి వేషాలు వేస్తూ, దేశోద్ధారకులవలె నటిస్తూ, దేశాన్ని దోచుకు తినడమే ఈ త్రిమూర్తుల లక్ష్యం.



విజయా—మాధవీ పిక్చర్స్‌లో అక్కినేని, జయచిత్ర



'గంగా—యమునా—సరస్వతి'లో రోజారమణి

ఆనందడోలికల్లో రామకృష్ణ చంద్రకళ

"సిరిగిరి పచ్చన నీ నడి చెప్పన. నువ్వూ, నేను ఒకటైతే, నూరేళ్ళు పచ్చన" అంటూ రామకృష్ణ, చంద్రకళ పాడుతూ, ఆడుతూ కన్పించారొకరోజు. ఎంతో చనువుగా వారిద్దరూ అలా ప్రేమగీతాలు పాడడం చూచిన నేను వీరిద్దరెప్పుడు ప్రేమికులయ్యారా! అని ఆలోచించ సాగాను. అసలు ఈ ప్రేమ కథ ఏమిటో తెల్సుకుందామని హీరో రామకృష్ణను సమీపించాను. "ఏమండోయ్! సరసం చాలా జోరుగా సాగుతున్నట్టుందే" అంటూ నవ్వుతూ ప్రశ్నించాను. "అయ్యోరామ! మీరనుకున్నట్టు ఈ శృంగారం నిజంకాదండి. శశికళా చిత్ర వారి 'జీవితంలో వసంతం' చిత్రంలో నేను, చంద్రకళ ప్రేమికులుగా నటిస్తున్నాం. ఆ చిత్రంలోని ప్రేమఘట్టాల్లో ఒకటే ఇపుడు మేం పాల్గొన్న శృంగార సన్నివేశం" అంటూ అసలు కథను వివరించారు రామకృష్ణ.

ప్రభ, చంద్రకళ అక్కచెల్లెండ్రుగా నటిస్తున్న ఈ చిత్రం జూలై 14వ తేదీ శ్రీ ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా విడుదలౌతుందని తెలుస్తోంది. యు. యన్. వి. పాణి తొలిసారిగా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మహిళలను ఆకట్టుకునే సెంటిమెంట్స్ చాలా వున్నాయి. చంద్రమోహన్, రాజబాబు, రమణమూర్తి, కేశవరావు, జయమాలిని, రాజేశ్వరి, సుధ, వాణి మరియు కళావాచస్పతి జగ్గయ్య తదితర పాత్రలను పోషించిన ఈ చిత్రానికి భమిడిపాటి మాటలు, వెంకటరత్నం ఛాయాగ్రహణం, చక్రవర్తి సంగీతం, తోట కళ, కన్నన్ కూర్పు సమకూర్చారు. బి. వి. రెడ్డి నిర్మించిన ఈ సోషియో సెంటిమెంటల్ చిత్రానికి గాదె అంజిరెడ్డి నిర్వహణ.

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి!

సినిమా

దాసరి చిత్రంలో సైకిల్ పురాణం

ప్రజాదర్శకుడు దాసరి నారాయణరావుగారి దర్శకత్వంలో యస్. వి. యస్. ఫిలిమ్స్ నిర్మిస్తున్న "జీవితమే ఒక నాటకం" సెకండ్ షెడ్యూల్ జూన్ 17 న కె. ఆర్. విజయ గార్డెన్స్‌లో ప్రారంభమైంది. కొంత అవుట్ డోర్‌లో కొంత ఇన్‌డోర్‌లో జరిగే ఈ షెడ్యూల్ జూలై 10 వరకూ జరుగుతుంది. దాంతో చిత్రం పూర్తవుతుంది. ఆగష్టులో తారకరామా ద్వారా విడుదలౌతుంది. ఈ చిత్రంలో సత్యనారాయణ సైకిల్ పురాణం చెప్తారు. పౌరోహిత్యం వృత్తిగా జీవించే సత్యనారాయణకు సైకిలొకటి వుంటుంది. ఆ సైకిల్ పాతబడిపోయేసరికి అతని కొడుకు చంద్రమోహన్ ఆ సైకిల్‌ను అమ్మి, కొత్తది కొనమని చెప్తాడు. ఆ సమయంలో ఆ సైకిల్‌కు, తనకు గల అనుబంధాన్ని చెబుతూ, జీవితంలో జరిగే కొన్ని సంఘటనలను సైకిల్‌తో, అందలి వస్తువిభాగాలతో పోలుస్తూ జీవిత సత్యాన్ని ప్రబోధిస్తాడు. సత్యనారాయణ చెప్పిన ఆ సైకిల్ పురాణం ఏమిటి? జీవితానికి సైకిల్‌కు గల పోలికలేమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే దాసరి నారాయణరావుగారు రూపొందిస్తున్న "జీవితమే ఒక నాటకం."

సత్యనారాయణతోపాటు షావుకారు జానకి, చంద్రమోహన్, ఈశ్వరరావు, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య, నాగేష్, ప్రభాకరరెడ్డి, ప్రభ, దీప, భాను (న్యూ ఫేస్) ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.


దాసరి నారాయణరావు స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం సమకూరుస్తున్న ఈ చిత్రంలో ఇతివృత్తమేమన: "మంచివాడికి ఆశలంటూ వుండవు. ఒకవేళ పొరపాటున ఒక సజ్జనుడిలో ఆశలంటూ మొలకెత్తిందంటే అది యెన్నో ప్రమాదాలకు, ప్రళయాలకు దారితీస్తుంది."

రమేష్‌నాయుడు, కె. యస్. మణి, భాస్కరరాజు, బాలు సాంకేతిక నిపుణులుగా పని చేసే ఈ చిత్రానికి యం. చంద్రశేఖర్ నిర్మాత. యం. విజయకుమార్, యం. జీవన్‌కుమార్, యం. వెంకటరమణకుమార్ సహనిర్మాతలు.



'పిల్లరికొట్టు చిట్టెమ్మ'లో ఒక దృశ్యం




ఆకర్షణీయమైనది.
నాజూకయినది.
టూ-టోన్డ్. ఉషా
స్ట్రీమ్‌లైన్డ్—అదే స్థాయి
ధరలలోని ఇతర కుట్టు
మిషన్‌లను అధిగమించే
ఉత్తమ కుట్టు మిషను.
ఇతరులు సాటిరాలేని
లక్షణాలు. 5 ఏరడ్ల
గేరంటీ కూడా.




సులువుగా డార్నింగ్ చేసేందుకు, బట్టపై ఒత్తిడిని త్వరితంగా మార్చుకొనేందుకు పేచ్ డార్నర్.



ఫీడ్-డాగ్ స్థానాన్ని తేలిగ్గా మార్చుకొనేందుకు 3 స్థానాలు గల డ్రాప్ ఫీడ్.



డయల్-రకం స్టిచ్ రెగ్యులేటర్. దీనికి ముందు కుట్టును, వెనుక కుట్టును కంట్రోలు చేసే స్టిచ్ కంట్రోలు, లాకింగ్ ఏర్పాటు ఉంటాయి.



తక్కువగా ఉండే దారం పురి సరిచేసుకునేందుకు థ్రెడ్ టెంక్షన్ అడ్జెష్టర్.

ఉషా **స్ట్రీమ్‌లైన్డు** ప్రతి అంశాన్ని బట్టి ఉత్తమ మిషను

మహేష్ చిత్రంలోని పాటలు

లావణ్య పిక్చర్స్ బ్యానరుపై మహేష్‌గారు నిర్మించిన "గంగ—యమున—సరస్వతి" చిత్రం పూర్తయింది. ఈ చిత్రం జులై 2న విజయా ద్వారా విడుదలవుతుంది. మహేష్‌గారు లోగడ నిర్మించిన తన రెండు చిత్రాలకు కథను మాత్రమే వ్రాసారు. ఈ చిత్రానికి కథతోబాటు తానే మాటలు వ్రాయడం, దర్శకత్వం వహించడం మహేష్‌గారు చేపట్టిన క్రొత్త బాధ్యతలు. ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రులు ఎలాంటి కష్టాలను ఎదుర్కోవలసివస్తుందో తెలియచెప్పే ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలున్నాయి. ఆరు పాటలను ఆరుగురు రచయితలు వ్రాయడం ఒక విశేషం.

"ఆనాడు అలిగింది సత్యభామా
ఈనాడు అలిగింది ఈ భామా
ఎలా అలుక తీర్చావో, ఎన్నిపాట్లు పడ్డావో
వివరంగా చెప్పవయ్యా గోపాలక్రిష్ణ."





'భలే అల్లుడు'లో ఒక దృశ్యం

సినిమా

బాలు, సుశీల పాడిన ఈ పాట మురళీ మోహన్, రోజారమణిలతో చిత్రీకరించారు.

"నిదురపో నీవైనా చిట్టితల్లి
కలలుగనే పసితనం రాదు మళ్ళి
నీకంటా నాకంటా కన్నీళ్ళు
ఎవరమ్మా లాలిపాట పాడేవాళ్ళు."

ఈ పాటను గోపి వ్రాశారు. రామకృష్ణ పాడారు.

"ఆనందమానందము, అదిరా నా అందము." ఈ పాటను రంగస్వామి వ్రాశారు. యల్. ఆర్. ఈశ్వరి పాడింది. జయమాలినిపై చిత్రీకరించారు.

"చిట్లపేక దండకం." ఈ పాటను ముత్తలూరు రామారావు వ్రాశారు. మాడా, సాక్షిరంగారావు, బాలకృష్ణ, మోదుకూరి సత్యం ప్రభృతులు ఈ దండకంలోని పాత్రధారులు, గాయకులు.

మరొక హాస్యగీతాన్ని కొసరాజుగారు వ్రాశారు.

సంగీత దర్శకుడు చక్రవర్తిగారి సంగీత సారథ్యంలో పై పాటలన్నీ చక్కటి స్వరాలు కూర్చుకున్నాయి.

అమరదీపంలో జయసుధ వంటు?

ఒకరోజు వాహినీ స్టుడియోకు వెళ్ళాను. మూడవ ఫ్లోర్ ముందు జయసుధ పసుపు రంగు కారు కన్పించేసరికి, ఏదో విశేషం వుంటుందని వూహించింది నా మనసు. తిన్నగా ఫ్లోర్ లోపల కడుగెట్టాను, అప్పుడే పొయి రాజేసి వంట చేస్తోంది జయసుధ. పొయ్యిమీద ఎసరు పెట్టి, ఏదో విషయాన్నిగూర్చి దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు

కల్పించింది. ఇంతలో ప్రభాకరరెడ్డిగారు గుమ్మంలో ప్రత్యక్షమయ్యారు. తన కూతురు వాలకం చూచి ఏం చెప్పాలో అర్థంగాక కాసేపు సందిగ్ధావస్థలో పడ్డారు. వెంటనే తమాయించుకుని "అమ్మా! ఆవేశంలో అదృష్టాన్ని దూరం చేసుకుంటున్నావేమో. మరొకసారి ఆలోచించమ్మా" అంటూ చెప్పదలచుకున్న విషయాన్ని రెండు ముక్కల్లో చెప్పి ముగించారు. జయసుధను వరించిన ఆ అదృష్టం ఏమిటి? అంతటి అదృష్టాన్ని కాదని జయసుధ ఆలోచించడానికి గల కారణం ఏమిటి? అనే విషయాలు బోధపడాలంటే గోపీకృష్ణ మూవీస్‌వారి "అమరదీపం" వర్ణచిత్రం చూడాల్సిందే.

ఆరుద్ర గీతం

జూన్ మాసంలో ఈ చిత్రంలోని అన్ని పాటలు ప్రసాద్ స్టుడియోలో రికార్డ్ చేయడం జరిగింది. ఆచార్య ఆత్రేయగారితోపాటు ఆరుద్రగారు కూడా ఈ చిత్రానికిగాను ఒక హుషారైన పాటను రచించారు.

"అంతలేసి అందాలు దాచుకున్న అమ్మాయి
అడిగింది కాదనక నాకింత పారేస్తే
అరిగిపోతావా! తరిగిపోతావా"

అనే పల్లవితో మొదలయ్యే ఈ పాటను గాయకుడు రామకృష్ణ బలే జోరుగా పాడారు. హీరో కృష్ణంరాజుగారు, మరి కొంతమంది మగువలు పాల్గొనే ఈ గీతానికి మాంచి కిక్ నిచ్చే మ్యూజిక్‌ను యిచ్చారు సంగీత దర్శకుడు సత్యం.

కోరికలు పెంచుకోవడం అందరికీ చేతనవుతుంది. కానీ పరిస్థితుల్నిబట్టి ఆ కోరికలను త్యజించి, మరొకరి జీవితంలో వసంతం కురిపించాలనే సదుద్దేశ్యం ఎందరికి వుంటుంది? ఏ కొందరికో మాత్రమే అది సాధ్యమవుతుంది. "బంధం—బంధుత్వం—బాధ్యత" ఈ మూడింటినీ సమాన దృష్టితో చూచి తన జీవితానికో పరమార్థాన్ని సంపాదించుకున్న ఒక వుదాత్త, విశాల హృదయుడి గాథే "అమరదీపం". ఆ వుదాత్త, విశాల హృదయుడిగా కృష్ణంరాజుగారు నటిస్తున్న ఈ భారీ వర్ణచిత్రంలో మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, సారథి, మాడా, సాక్షి రంగారావు, జయసుధ, జయమాలిని, మాధవి, యూన్సీ ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి వి. యస్. ఆర్. స్వామి, జంధ్యాల, భాస్కరరాజు, రామచంద్రయ్య, యం. రామారావు, సత్యం వరుసగా కెమెరా, మాటలు, కళ, కూర్పు, ప్రొడక్షన్స్, సహకార దర్శకత్వం శాఖలను నిర్వహిస్తున్నారు. లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలయ్యే ఈ చిత్రానికి యు. వి. సూర్యనారాయణరాజు నిర్మాత; జయకృష్ణ నిర్వహణ.



'పంచాయతీ'లో విజయనిర్మల, కృష్ణ

విద్వాన్‌ప్రసాద్ తొలి ప్రయత్నం

గుంటూరు ప్రాంతీయులు విద్వాన్‌ప్రసాద్ తన తొలి ప్రయత్నంగా ఒక చక్కటి కథను తెర కెక్కించారు. ఆ కథకు వెండితెర రూపమే "ఆణిముత్యాలు". ఇరవై రెండు రోజుల్లో, రెండు షెడ్యూల్స్‌లో పూర్తయిన ఈ చిత్రంలో చంద్రమోహన్, కొమ్మినేని, సారథి, సాక్షి రంగారావు, యం. రంగారావు, రామకుమార్, రోజారమణి, విజయవాణి, పద్మజ్యోతి, కోటేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి, కృష్ణ, వెంకటరాజు, ప్రేమ (నూతన నటీనటులు) ముఖ్య పాత్రలను పోషించారు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం విద్వాన్‌ప్రసాద్ నిర్వహిస్తున్న ఈ చిత్రానికి జి. కె. రాముగారు ఛాయాగ్రహణం, బి. గోపాలం సంగీతం సమకూరుస్తున్నారు.



'జీవితంలో వసంతం'లో ఒక దృశ్యం

నల్లమలై అనుభవాలు

జయభేరి ఆర్ట్ పిక్చర్స్ బ్లాక్ అండ్ వైట్ సినిమాస్కోప్‌లో నిర్మిస్తున్న ''దేవతలారా! దీవించండి'' చిత్రం షూటింగ్ జూన్ 1 నుంచి 10 వరకూ నల్లమలైలో జరిగింది. అవుట్‌డోర్ విశేషాలేమిటో తెల్సుకుందామని తిలక్ స్ట్రీట్‌లో వున్న వారి ఆఫీస్ కెళ్ళాను. గిరిబాబు, నిర్మాతలు మాగంటి వెంకటేశ్వరరావు, అప్పంగి నాగేశ్వర రావు, వై. శేషగిరిరావు, జి. జి. సత్యనారాయణ రావు కూర్చొని మాట్లాడుకుంటూ ''హలో! రండి! మాంచి టైమ్‌లోనే వచ్చారు. నల్లమలై విషయాలే మాట్లాడుకుంటున్నాము'' అన్నారు గిరిబాబు. చెప్పండి అన్నాను నేను. ఒక్కొక్కరు తమ, తమ అనుభవాలు చెప్పసాగారు.

''ముందుగా మా చిత్రంలో నటించిన నటీనటులందరికీ, టెక్నీషియన్లందరికీ కృతజ్ఞతలు చెప్పుకోవడం మా ధర్మంగా భావిస్తున్నాము. ఎందుకంటే ఆ అడవుల్లో సరిగ్గా నీళ్ళు దొరక్క, సరైన భోజనాలు కల్పించే వసతులు లేక మేం కష్టపడుతూంటే, ఎలాంటి అసంతృప్తిని వెల్లడించక, వున్నదాంతోనే సర్దుకుపోయి తమ పూర్తి సహకారాన్ని అందచేసారు.'' అన్నారు నల్గురు నిర్మాతలు.

''గిరిబాబుగారు నల్లమలైకి జ్వరంతోనే వచ్చారు. సన్నివేశాల్లో పాల్గొన్నారు. దిగోబా అనే అడవిజాతివారితో పోరాడే భయంకర దృశ్యాలను, వార్నుంచి తప్పించుకునే సమయంలో ఎదురొకన్న విపత్కర పరిస్థితులను, తన శక్తికి మించి చేశారు గిరిబాబు. గిరిబాబు సాహసాన్ని కొనియాడారు నిర్మాతలు.

''ఎత్తయిన కొండలపైకి ఎక్కడానికి త్రాళ్ళు పట్టుకుని వరుసగా పైకెక్కేవారు. ఆ త్రాడు ఏమాత్రం జారినా ఏ అగాధంలోనో పడిపోతారు. అలాంటి భీకరమైన, ప్రమాద భరితమైన సన్నివేశాలలో ఎంతో నేర్పుగా, ఎంతో జాగ్రత్తగా నటించారు రంగనాథ్, ఇంద్రమోహన్, హరిబాబు, ఈశ్వరరావు, రంగారావు, మాడా ప్రభృతులు. అహోబిలంలో మకాం పెట్టాము. అహోబిలానికి అయిదారు



'రాజా రమేష్'లో ఒక దృశ్యం

సినిమా

మైళ్ళ దూరంలోనే షూటింగ్ లొకేషన్. ఉదయం మూడు గంటలకల్లా లేవడం, అయిదు గంటల కంతా అందర్నీ లేపి వారికి కావలసిన వసతులను కల్పించి ఆరుగంటల కంతా షూటింగ్‌కు వెళ్ళడానికి రెడీ చేసేవాళ్ళము. ఆర్టిస్టులు కానివ్వండి, టెక్నీషియన్లు కానివ్వండి బద్ధకం లేకుండా హుషారుగా, చాలా స్పీడుగా వర్క్ ఫినిష్ చేసేవారు. మా చిత్ర దర్శకుడైన కొమ్మినేని శేషగిరిరావుగారు చాలా పట్టుదలతో, దీక్షతో ఈ చిత్రానికి పని చేసారని ఘంటాపథంగా చెప్పగలుగుతున్నాం. మా చిత్రానికి ఫస్ట్ హీరో దేవరాజ్‌గారే. తన కెమెరాతో వారు తీసిన షాట్స్ చూస్తుంటే, సాహసం దేవరాజ్ గారి సావాసమేమో అన్పించింది'' అంటూ షూటింగ్ విషయాలను వివరించారు నిర్మాతలు.

అహోబిలం వింతలేమిటి! అని నేనడిగిన ప్రశ్నకు యిలా జవాబు చెప్పడం మొదలెట్టారు. ''అహోబిలంలో కోనేరులాంటి వసరొకటుంది. ఆనాడు లక్ష్మీనరసింహస్వామి హిరణ్యకశిపుని చంపి, వాళ్ళంతా రక్తపుమరకలతో వస్తుంటే లక్ష్మీదేవి ఏమిటీ వైపరీత్యం అని ప్రశ్నించిందట. వెంటనే నరసింహస్వామి రక్తసిక్తమైన తన హస్తాలను అక్కడున్న నీటిలో కడిగారట. ఆ సంఘటన జరిగి కొన్నివేల సంవత్సరాలైనా ఆ నీరు మాత్రం చేతులోకి తీసుకుంటే ఎర్రగా కన్పిస్తుంది ఇప్పటికీ. అహోబిలంలో కోతుల బాధ ఎక్కువ. ఉదయం ఆరుగంటల నుంచి తొమ్మిది వరకు కోతులు, తొమ్మిది పన్నెండు వరకు కాకులు, పన్నెండునుంచి మూడు వరకు కుక్కలు ఇలా మార్చి, మార్చి ఒక్కొక్కటి వచ్చి మా పనులకు విఘ్నం కల్గిస్తుండేవి. (వంట పనులు) ఉదయం లేవగానే అన్ని పనులతోబాటు వాటిని కాపలాకాయడానికి కూడా ఒకతన్ని పెట్టి మరీ వెళ్ళేవాళ్ళం.''

జులై మొదటివారంలో తడలో జరిగే షూటింగ్‌తో ఈ చిత్రం పూర్తవుతుందని దర్శకులు కొమ్మినేని శేషగిరిరావు తెలియచేసారు. తారకరామా విడుదలచేసే ఈ చిత్రంలో ప్రభ, జయమాలిని, విజయలక్ష్మి తదితర పాత్రల్లో కన్పిస్తారు. ఈ చిత్రానికి జంధ్యాల మాటలు, చక్రవర్తి సంగీతం, రంగారావు శిల్పం, కందస్వామి కూర్పు సమకూరుస్తున్నారు.

కృష్ణ చిత్రానికి శేఖర్ దర్శకుడు

''జీవనతీరాలు'' చిత్రాన్ని నిర్మించిన మారుతీ కంబైన్స్ అధినేత గోపాలకృష్ణ ఆగస్టు నుంచి తలపెట్టిన కొత్త చిత్రానికి కృష్ణగారిని నాయకుడుగా ఎంపిక చేశారు.


ఈ చిత్రానికి జి. సి. శేఖర్ దర్శకుడు. ముఖ్య పాత్రలను కృష్ణంరాజు, రావుగోపాలరావు, రాజబాబు పోషించగలరని, నిర్మాత చెప్పారు.

మారుతి కంబైన్స్ నిర్మించనున్న కుటుంబ గాథా చిత్రంలో, లక్కీ జయప్రద నాయికగ నటిస్తుందని, దర్శకుడు శేఖర్ చెప్పారు.

సంవత్సరానికి రెండు చిత్రాలను మారుతీ అధినేతలు నిర్మించే నిర్ణయాన్ని తీసుకున్నారు. శేఖర్‌కు మారుతిలాంటి మంచి సంస్థ లభించడం శుభావహం.

— శ్రీనివాస్

'జీవితమే ఒక నాటకం'లో



'ఇంద్ర ధనస్సు'లో





★][★][★][★][★ 'మా యిద్దరి కథ' లో సన్నివేశం ★][★][★][★][★

డుపుమీదే వున్నది పెళ్ళి గురించి ఆలోచించే వ్యవధి ఎక్కడిది?

ఇంకెంత పదిరోజుల్లో మొదలవుతున్నాయి కదా? సంధ్య అభిప్రాయం తెల్సుకోవాలని అతనికి తహతహ

అవును — పదిరోజులంటే 240 గంటలు

'అయ్యబాబోయ్! అన్నిగంటలే ఆగలేను సంధ్యా! నువ్వు నాదానివి త్వరగా నువ్వు నాదానివి కావాలి'

'అని ఎవరు అన్నారు?'' చంద్రశేఖర్ ఆవేశానికి అడ్డుతగిలింది సంధ్య

''నేనంటున్నాను''

''మీరంటే సరిపోయిందా?'' కావాలనే ఎలదీసింది సంధ్య

''మరింకెవరనాలి? మీ మమ్మీ, డాడీ కి ఇష్టమంటేనే నీకేమో నేనంటే ఇష్టమేగా? అందుకనే నువ్వు నాదానివి అంటున్నాను''

ఎంత అధికారం?

ఆ మాటకువస్తే ఈయనకా అధికారం ఎవరిచ్చారు? కాస్త చనువుగా, స్నేహంగా వున్నంతమాత్రాన ''నువ్వు నాదానివి'' అంటాడా?

స్వయంవరం

[25 వ పేజీ తరువాయి]

ఈ అధికారం సంధ్య సహించలేకపోయింది

ఇది జరిగిన మూడోరోజున —

పరీక్షలకు చదివి చదివి బోర్‌గా వుండటంతో ఫ్రెండ్ రాధ దగ్గరకని బయల్దేరింది సంధ్య

కార్నర్ బుక్‌స్టాల్ దగ్గర మాగజేన్స్ తీసుకుంటున్నాడు భాస్కర్

''ఎక్కడికి సంధ్యా! బయల్దేరావ్?'' భాస్కర్ పలకరించాడు

చెప్పింది

''మై గుడ్నెస్! నేను మీ యింటికే బయల్దేరాను''

''ఓహో! అలాగా రండి వెళ్దాం''

''మరి — ఫ్రెండు దగ్గరకు వెళ్లవా?''

''అంత అర్జంటు పనేమీ లేదులెండి కాస్త ఛేంజ్ కోసం బయల్దేరాను''

''అయితే ఇంటికెందుకు — హోటల్లో కాఫీ తీసుకుందామా?''

''పదండి''

''థాంక్యూ''

ఇద్దరూ హోటల్ పైన రూఫ్ గార్డెన్లో ఒక చివరగా ఖాళీగా వున్న బల్లవద్ద కూర్చున్నారు

బేరర్ వచ్చాడు

''ఏం తీసుకుంటావ్ సంధ్యా! స్వీటా హాటా?''

''ఇంటిదగ్గర యిప్పుడే టిఫిన్ తీసుకుని బయల్దేరాను ఏదయినా కూల్‌డ్రింక్ తీసుకుంటాను''

భాస్కర్ రెండు కోకోకోలా ఆర్డర్ చేశాడు

''అదేమిటి, మీరు టిఫిన్ తీసుకోండి''

''నువ్వేది తీసుకుంటే నేనూ అదే తీసుకుంటాను నీ యిష్టమే నా యిష్టం''

బేరర్ వెళ్లిపోయాడు

''సంధ్యా! ఈరోజు మా నాన్నగారు ఉత్తరం వ్రాశారు'' ఇది చాలా తరచుగా వినే ప్రారంభమే!

''అయితే — నన్నేం చేయమంటారు?'' చిలిపిగా ప్రశ్నించింది సంధ్య

''నన్నేం చేయమంటావో చెప్పగలవా అని అడుగుతున్నా'' భాస్కర్ కంఠంలో అర్థింపు ధ్వనించింది

''ఏ విషయమో చెప్పకుండా ఎలా?'' భాస్కర్ నోటిమీదుగా ఆ విషయమేమిటో చెప్పించాలని సంధ్య వుద్దేశం

''అదే అదే. మన పెళ్లి విషయం ఈ వేసవిలో చేయాలంటున్నారు.''

''పరీక్షలు కానీయండి'' మూడు రోజుల క్రితం చంద్రశేఖర్‌కి చెప్పినట్లుగానే ఈరోజు భాస్కర్‌కీ చెప్పింది

''పరీక్షలు అయినతర్వాతనే పెళ్లి కాని ముందుగానే అభిప్రాయం చెపితే వాళ్ళ ప్రయత్నంలో వాళ్ళు వుంటారు''

బేరర్ డ్రింక్స్ తెచ్చి, టేబుల్‌మీద వుంచి, వెళ్లిపోయాడు.

''తీసుకో — సంధ్యా!'' ఒక బాటిల్ సంధ్య ముందు వుంచాడు భాస్కర్

సంధ్య 'డ్రింక్' త్రాగుతూ సమాధానం ఏం

స్వ యం వ రం


చెప్పాలా అని ఆలోచిస్తున్నది భాస్కర్ దిగంతానికి చూస్తున్నాడు

''సంధ్యా! ఒక్కసారి వెనక్కితిరిగిచూడు''

వెనక్కితిరిగి చూసింది.

రాగహృదయంతో తనను చేరిన సూర్యునికి సంధ్యాకాంత స్వాగతం పలుకుతోంది క్షణానికొక రంగు నింపుకుంటూ సంధ్యాసుందరి కొత్త అందాలు దిద్దుకుంటోంది - చాలా అందంగా, మనోజ్ఞంగా వుంది ఆ దృశ్యం

''ఆ భాస్కరుడు ఏమంటున్నాడో వినపడిందా సంధ్యా!''



ఏమిటి? భాస్కర్‌కి ప్రకృతి అందాలు దర్శించే సహృదయమేకాక, వాటి భాష అర్ధమయే సున్నిత మనసూ వుందా?

''మీరు ఇంజనీరు యంత్రాల భాషే కాక, ప్రకృతి సందేశమూ మీకే తెలియాలి''

''నేను నీవాడిని సంధ్యా! నీ హృదయాకాశంలో ఇంత స్థానమియగలవా — అని అర్ధిస్తున్నాడు ఆమె అంగీకరించి, హృదయానికి హత్తుకుంది అదిగో చూడు.. చూడు మాడు ఇంట్లోకి వెళ్లి తలుపులు కూడా వేసుకున్నారు''

ఇప్పుడు సూర్యుడూ లేడు. సంధ్యాసుందరీ లేదు ఆకాశాన అక్కడక్కడ నక్షత్రాలు మిణుకు మిణుకు మంటున్నాయి

ఎంత భావుకుడు భాస్కర్?

ఎంత సున్నితంగా తన మనోభావం వెలిబుచ్చాడు!

నువు నాదానివి — అని చంద్రశేఖర్ అంటే—

నేను నీవాడిని — అంటున్నాడు భాస్కర్

* * *

సంధ్య ఉద్దేశం నాకిప్పుడు పూర్తిగా అర్ధమయింది

చంద్రశేఖర్ — నీవు నాదానివి — అనటంలో అధికారంతో కూడిన ప్రేమ వుంది ఆ అధికారం సంధ్య సహించలేదు

భాస్కర్ — నేను నీవాడిని - అంటున్నాడు అంటే అతను చూపిస్తున్నది అధికారంకాదు, అనురాగం సంధ్య కోరుకునేది అలాంటి మాట, అలాంటి హృదయం

ఎంత సున్నితం ఈనాటి కన్నెమనసు!

ఎంత సుబద్ధం ఈ కాలపు యువతి ఆలోచన!!

అనురాగంతో కూడిన ప్రేమకోసం ఆస్థిపాస్థులు, నగలూ — నాణాలూ, నౌకర్లూ వదులుకున్నది నేను నీవాడిని — అన్న ఒక్కమాట ఇచ్చిన తృప్తీ, సుఖమూ, శాంతీ ఆమెకు మరేవీ ఈయలేకపోయాయి

కాఫీ మూడు కప్పులలో పోసి, ట్రేలో వుంచి డ్రాయింగ్ రూమ్‌లోకి తెచ్చాను

చంద్రశేఖర్ కూడా అక్కడికి వచ్చాడు

కాఫీ తీసుకుంటూ - ''మీ ఆల్బం బాగుంది తీరికగా వస్తాను'' అన్నాడు

''థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్ మా ఇంటి తలుపులు అతిధులకు తెరిచేవుంటాయి.''

''సంధ్యా! యిక వెళ్దాం పద!'' అన్నాడు చంద్రశేఖర్

చంద్రశేఖర్ కంఠంలో—సంధ్య అన్నట్లుగా అధికారమే ధ్వనించింది ఇదే భాస్కర్ అయితే ''సంధ్యా! యిక వెళ్దామా?'' అనేవాడేమో! నా మనసులోని భావం గ్రహించిన సంధ్య, అది నిజం అన్నట్లుగా, తల ఊపింది.

వారిద్దరూ వెళ్లిపోయారు

భాస్కర్ని వరించిన సంధ్య, మరి చంద్రశేఖర్‌తో కలిసి ఈరోజు మా ఇంటికి వచ్చిందేమిటి? అన్న సందేహం కల్గింది.

అప్పటికే కారు కదిలిపోయింది

సీ రి య ల్

తమసోమా జ్యోతిర్గమయ



ఎం.పి. ఆర్. రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

శివరావుగారు చెప్పిన విషయాన్ని ఆ సాయంత్రం ఇంటిలో చెప్పింది, సుజాత!

"వాడి యిష్టం. వాడుయిష్టపడితే, మధ్యనాకు అభ్యంతరందేనికి." అన్నాడు, చలపతిరావు!

మరీబొత్తిగా బట్టల కొట్టులో ఉద్యోగమేమిటి? నాకుమాత్రం యిష్టంలేదు." అంది కామాక్షమ్మ!

"బట్టలకొట్టయినా, బంగారం కొట్టయినా వకటే! నెలకు మూడొందలు ఊరికే రమ్మంటే వస్తుందా! ఇదేం కూలిపని కాదుగా, కష్టపడిపోవాలని భయపడ్డానికి. నాకు యిష్టమే!"అన్నాడు రామం!

కామాక్షమ్మ మాత్రం సమాధానపడలేకపోయింది..." నువ్వేదో ఎమ్మే చదివి పెద్ద ఆఫీసరువౌతావని ఆశపడ్డాను. ఎటూ గతిలేనట్లు చివరకు కొట్టులో గుమాస్తావనా? దానికేమన్నా ఎదుగా, బొదుగా?" అంది!

"ఇప్పటికీ బి. ఏ. పాసవ్వడమే గగనంగా ఉంది. ఎమ్మే చదివి... ఆఫీసరైపోవాలంటే ఉత్తమాట. ఎమ్మే చదివినవాడికి కనీసం చిన్న గుమాస్తా ఉద్యోగమయినా రావడం లేదీ రోజుల్లో! ఇప్పటికి ఏదోవకటి. దీనికంటే మంచి ఛాన్సు రాకపోదు. అది వచ్చిననాడు దీన్నెలానూ మానేస్తాను..." అన్నాడు రామం ఆమెకు నచ్చచెపుతూ!

మొత్తంమీద యిష్టంగానో,అయిష్టంగానో. . ఆవిడకూడా అంగీకరించింది.

"థేంక్స్... సుజీ! మాధవరావుగారితో కాకపోయినా, కనీసం శివరావుగారితోనైనా చెప్పి మొత్తంమీద నాకు పని కల్పించావు" అన్నాడు రామం... ఆ తరువాత ఎవరూ లేకుండా చూసి చెల్లెలితో!

"ఇది నా రికమండేషన్ కాదు. ఆయనే కబురంపి మరీ చెప్పారు"

"ఎలా తెలిసిందబ్బా, నే నంటూ ఒకడిని ఉన్నానని ఆయనకు?"

"రజనిచెప్పివుంటుంది.అసలీవిషయాన్ని నిన్న శివరావుగారు బాబ్జీతో చెప్తున్నప్పుడే నీ గురించి ఆయనకు చెప్పాలని నోటివరకూ వచ్చింది నాకు. కానీ ఎందుకో చిన్నతనమనిపించి మానేశాను. ఆ మధ్య మాటల్లో నీ ఉద్యోగ ప్రయత్నాల గురించి రజనితో మాట వరసకి అన్నాను. ఆ మాట గుర్తుంచుకొని తనే వాళ్ల నాన్నగారితో చెప్పి ఉండాలి"

"ఐసీ..."అని భుజాలు ఎగరేసి" బాబ్జీ అన్నావు అతనెవరు?" అంటూ అడిగాడు రామం!

"బాబ్జీ అంటే"అని తడబడి "ఆరోజు మనింటికి వచ్చారే విక్టర్! ఆయనే! అతను వాళ్ల ఫామిలీ ఫ్రండుతే" అంది సుజాత.

ఇంతలో మురళి వచ్చాడు.

"అన్నయ్యకో ఉద్యోగం దొరికింది" చెప్పింది సుజాత!

"మైగాడ్..." అని ఆశ్చర్యపోయి ... "ఎక్కడ దొరికింది. ఈ భూమ్మీదే? ఇంతకూ జీతమెంత? క్వార్టరిస్తారా? కారు, నౌకర్లు, చాకర్లు ..."

"ఆగరా అగ్గిరాముడా!" రామం నవ్వాడు." అంత పెద్ద ఉద్యోగానికి నేనేదో మంత్రిగారి బావమరిదినో, అల్లుడునో అనుకున్నావేమిటి, బోడి బి. ఎ. ఫైల్డ్ గాడికి అప్పణంగా అందివ్వటానికి! ఉద్యోగం బట్టలకొట్టులో. జీతం మూడువందలు. కొట్టు శివరావు గారిది."

"అంటే సేల్స్‌మన్ వనా?" అని నిరుత్సాహపడిపోయి "హీరో వేషం వేద్దామని ఆశపడితే ఎక్స్ట్రా వేషం దొరికినట్లయింది, చివరికి." అన్నాడు మురళి.

"ఏమిట్రా డైలాగులు చెప్తున్నావ్?" రామం నవ్వాడు.

"ప్రాక్టీసు చేస్తున్నాను, అగ్రజా! పరిషత్‌కి కట్టాం, ఆశీర్వదించు."

"అదెక్కడ..."

"ఆంధ్రుల రాజధానీ నగరమైన భాగ్యనగంలో. ఆ మధ్య వో కవిగారు హటాత్తుగా అస్తమిస్తే ఆయన పేర, కొత్తగా వెలసిన పరిషత్ యిది."

"కవిగారు అస్తమిస్తే ఆయన స్మారక చిహ్నంగా ఏ కవిసమ్మేళనమో, కవితాగోష్టి వంటిదో పెట్టాలిగాని నాటకపోటీలేమిటి" అన్నాడు రామం!

మురళి నవ్వేశాడు. 'కవులకు, రచయితలకు, నాటకకర్తలకు, నటులకు, సాంకేతిక నిపుణులకు, వీళ్లమధ్యఆట్టేతేడాల్లేవు మనవాళ్ల దృష్టిలో! పత్రికలో ఎవడిదైనా కథ పడితే 'ఏరా కవీ' అంటూ పిలుస్తారువాడ్ని స్నేహితులు. నేను కవినికాను, రచయితనని వీడూ చెప్పడు. మేకప్ చేసేవాడిని, లైట్లు తగిలించేవాడిని కూడా నాటకాలరాయుళ్లే అనేస్తారు జనాలు. మనవాళ్లకు జనరలైజేషన్ ఎక్కువ, ఎలా అయినా! ఇకపోతే... ఇటువంటి చిన్నచిన్న విషయాలు నువ్వడగనూరాదు, నేను చెప్పనూ కూడదు..." అన్నాడు.

"నాటకం పేరేమిటి?" అడిగింది సుజాత!

"ఒకే వరలో రెండు కత్తులు..."

"జానపదమా?"

జరిగినకథ 5: చలపతిరావు,కామాక్షమ్మలకు సుజాత ఒక్కతే కూతురు. సుజాత పెద్దన్న రామం ఉద్యోగంలేక, చిన్నన్న మురళి నాటకాల పిచ్చితోను తిరుగుతుంటారు. సుజాత, అరుణ, రజని క్లాస్‌మేట్స్. అరుణ టెన్నిస్ ఆడే శేఖర్‌ని ప్రేమిస్తుంది. తన పెళ్లికి కట్నంకోసం ఇల్లమ్మాలనుకోవటంతో అసలు పెళ్లే చేసుకోనంటుంది సుజాత. పరధ్యానంగా నడుస్తూ బస్సు కింద పడబోతున్న సుజాతని రక్షిస్తాడు విక్టర్. మిమ్మల్ని అరుణని ప్రేమించినంతకంటె గాఢంగా ప్రేమిస్తున్నాను మీకోసం ఏదైనా చేస్తానన్న శేఖర్‌ని చీవాట్లేస్తుంది సుజాత. విక్టర్, సుజాతా సన్నిహితులవుతారు.

తమసోమా జ్యోతిర్గమయ

''పచ్చి సాంఘికం! హాస్యం, విషాదం, శృంగారం, లాజిక్కు, మేజిక్కు పుష్కలంగా వున్నాయి నాటకంలో! నవరసభరిత మన్న మాట.''

''కొంపతీసి నువ్వే వ్రాశావా?'' కళ్ళు పెద్దవిచేసి అడిగింది సుజాత.

''నేను నాటకాలు వ్రాసేరోజు రాకపోదు కానీ ఈ మా 'ఒకే వరలో రెండుకత్తులు'



నాటకాన్ని మాత్రం వో చేయితిరిగిన రచయిత వ్రాశాడు. ఆ రచయిత అనామకుడు. అంటే అర్థం పేరులేనివాడనికాదు. 'శరత్ చంద్ర' అనే దివ్యమైన కలంపేరు. వరహాలావనే సిరిగల అసలుపేరు ఉన్నాయి. లేనిదంతా అదృష్టమే కాబట్టి అతనికి పేరు రాలేదు. అందుకని ఈ ఊళ్ళోగాని, చుట్టుపక్కలగాని ఏపనీ లేనివాడో పరిషత్‌ను స్థాపిస్తే విదిగా మా రచయితగారికి సన్మానం ఏర్పాటు చేస్తాం. సన్మానంలో కప్పటానికి దుశ్శాలువ, పూయటానికి గంధం. వెలిగించడానికి హారతి పాపం మా వరాలావే తెచ్చుకుంటాడు. అది వేరే విషయం. కానీ మా ప్రత్యర్థులున్నారూ... వాళ్లేమో వరాలావుగారిని 'కాపీ నాటకాల రచయిత' అంటారు. ఓర్వలేని మనుషులు'' అన్నాడు, మురళి!

''చాలా బావుంది'' అంది, సుజాత!

''అయితే మీ సమాజానికి ప్రత్యర్థులు కూడా ఉన్నారా?'' అడిగాడు రామం!

''చాలామంది'' మురళి నవ్వాడు ''ఈ ఒక్క ఊళ్ళోనే ఎన్ని నాటక సమాజాలున్నాయో తెలుసా? వందకు పై చిలుకు. ఒక సమాజానికి ... ఇంకో సమాజానికి పడదు ఒకే సమాజంలో ఉన్నవాళ్లకు, వాళ్ళలోవారికి పడదు వీళ్ళ కొట్లాటలు, కీచులాటలు చూస్తే అసలు నాటకాన్ని ఎలా వేయగలుగుతున్నారని ఆశ్చర్యం వేస్తుంది. అదొక విచిత్రంలో ఏకత్వం! ఇక సమాజం సంగతి. అందులో కొందరికి మొహాన రంగేసుకొని, నటుడైపోవాలనే సర్దా! మరికొందరికి కలెక్షన్లమీద సరదా! పొరపాటున నాటకంలో హీరోయిన్ పోర్షను ఉంటే అందరూ హీరోవేషంకోసం ఎగబడ్డం! భలే గమ్మత్తుగా ఉంటుందిలే! ఈ బాధలు పడలేక కొందరు కేవలం స్త్రీ పాత్రలేని నాటికలే ఎన్నుకుంటారు. నౌకరు పాత్రలు, ముసలి పాత్రలు ఎవరూ అంగీకరించరు. అందరికీ కులాసా వేషాలే కావాలి. లేదంటే. కనీసం తాగుబోతు పోర్షనయినా అయిఉండాలి! ఇహ. ఒక్కసారి ఏక్టుచేస్తే. ఆ తరువాత వాడొక మహా నటుడని అనుకుంటాడు. ఒకరిమాట వినడు. ఏదైనాతగవొస్తే. సమాజం నుండి విడిపోయి, తనొక కొత్తసమాజాన్ని స్థాపించి పారేస్తాడు''

''కొత్త సమాజాన్ని స్థాపించాలంటే. మనుషులు దొరుకుతారా?''

''కొల్లలు. పనిపాటులేని వాళ్ళంతా చేర్తారు. వేషం కావాలంటూ! వాళ్లనటనకు జనాలు చప్పట్లే కొడతారో, చెప్పులే విసురుతారో అనవసరం. నాటకసమాజంలేని గ్రామం లేదీ ఆంధ్రదేశంలో! ఎంతచిన్న పల్లెటూరైనా సరే. అక్కడ కరెంటు, కుళాయి, నుయ్యి ఆ ఊరికో రోడ్డు లేక పోయినాసరే. విదిగా నాటకసమాజంమాత్రం ఉండి తీర్తుంది.'' అన్నాడు, మురళి!

''నాటకాలంటే అంత యింటరెస్టు ఉన్నవాడివి. మరీ ఘోరంగా తిడుతున్నావు నాటక సమాజాలను.'' రామం అన్నాడు!

''ఇంటరెస్టుంది కాబట్టే ఈగోల. చెడు ఎక్కడఉన్నా ఉపేక్షించకూడదు. అది నా పాలసీ.'' అన్నాడు మురళి, బింకంగా!

అందరూ నవ్వుకున్నారు!

* * *

ఎప్పుడో ఆ కాలేజిలో పనిచేసి రిటైరయిన మాష్టరుగారు పోయారని తెలిసి మొదటి పీరియడ్ అయిన తరువాత సంతాప సూచకంగా ఆ నాటికి క్లాసులు నిల్పొందు చేశారు

''ఇప్పుడేం దారి? ఇంటికి వెళ్తే తోచి చావదు'' అంది అరుణ

''తోచి చావడమేగా నీక్కావలసింది అయితే సినిమాకు పోదాం'' అంటూ ప్రతిపాదించింది రజని.

కానీ సుజాత అంగీకరించలేదు ''ఈ రోజు కాలేజిని సంతాప సూచకంగా మూశారు. సినిమాలు, షికార్లు కొట్టడానిక్కాదు. నేను రాను'' అనేసింది నిష్కర్షగా.

''దీనికి సినిమాల పిచ్చి మరీ ఎక్కువై పోతున్నాది. సందు దొరికితే చాలు, సినిమా! ఇంకేం పని పాటు లేదు'' అంటూ అరుణ చిరాకు పడింది.

రజని కిలకిల నవ్వింది. ''నీ వంటి పనులు అందరికీ ఉండొద్దూ. నా కంత సౌభాగ్యం యింకా కలగలేదు. అందుకే సినిమాలు చూసి తృప్తి పడుతున్నాం.'' అంది.

''చాల్లే వాగుడు. సమయం, సందర్భం అక్కర్లేదా!'' అని సుజాత కసురుకుంది.

తపఃసోమా జ్యోతిర్గమయ

"బాగానేఉంది వరస. ఈ మధ్య నీకూ కూడా చిరాకెక్కువౌతున్నాది. కని పెట్టాన్లే" రజని పరిహాసంగా అంది.

"ఏమిటే కనిపెట్టావ్?" అరుణ కుతూహలంగా అడిగింది.

"దానికి పనిలేదు దాని నాలికకు వ లి లేదు. ఏదో వాగుతూనే ఉంటుంది. కో కాదుగ." అంది సుజాత రజనివైపు వి గే సేలా చూస్తూ.

"కోపాలు చా ించి నా మాట వినండి ముగ్గురం కలిసి మా యింటికి పోదాం సాయంత్రం వరకూ హాయిగా చదువుకో వచ్చు" అంది రజని.

"నేను రెడీ" సుజాత తన సమ్మతిని తెలిపింది.

"కానీ. " అని చిన్నగా నాన్చి "నేను రాలేనే" అంది అరుణ.

"ఏం ఏదైనా సినిమా ప్రోగ్రామా ?" సుజాత అడిగింది.

"సినిమాకయితే! రజని అడిగినప్పుడే సరేననేదాన్ని. కొద్దిగా పని ఉంది."

రజని, అరుణ వైపు క్షణం కన్నార్పకుండా చూసి "సరే నీ యిష్టం" అని సుజాతతో "రావే పోదాం" అంది

అరుణ వాళ్ళిద్దరికి 'టాటా' చెప్పి లేడీస్ వెయిటింగ్ రూం వైపు వెళ్ళిపోయింది.

"బహుశా శేఖర్‌కోసం ఆగి ఉంటుంది" అంది సుజాత రజని సరసనే నడుస్తూ.

"కాదు. అతనీరోజు కాలేజీకి రానేలేదు"

"మరి ఎందు కాగినట్లు?"

రజని ఏదో చెప్పబోయి "సర్లే! అవన్నీ మనకెందుకు?" చూపు పక్కకు తిప్పుకుంది.

రజని ఏదో తననుండి దాస్తున్నదని సుజాత గ్రహించింది "మనమధ్య దాపరికాలేమిటి? అది నాకూ స్నేహితురాలే" అంది.

"రహస్యం కాదు అప్రియం. వింటే బాధపడతావు!"

"బాధపడేంత పెద్ద విషయమా?"

"అనే నా అభిప్రాయం. అయినా దాపరికం దేనికిగాని విను! ఇప్పుడు అరుణ శేఖర్ గదికి వెళ్తుంది."

"నిజం?"

"దానిగురించి చెడు ప్రచారం చేయడం

నాకు సర్దా అనుకున్నావేమిటి? మన క్లాస్ మేట్స్ బేగం, సుభాషిణి నాతో చెప్పారు. తరువాత నేనూ కనిపెట్టి చూశాను. నీతో కూడా చెప్పి నిన్ను బాధ పెట్టడం దేనికని నీతో చెప్పలేదు. ఇప్పుడు స్టూడెంట్స్ అందరూ ఇళ్లకు వెళ్ళిపోయిన తరువాత తను గుట్టుగా వాడి గదికి వెళ్తుంది. మనకు తెలిసినదానికంటే దాని ప్రేమ చాలా ముందుకు వెళ్లిందనే నా అనుమానం'' అంది రజని చిన్నగా నిట్టూర్చి!

కొన్నిక్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

''మనం చాలా పొరపాటు చేశాం రజనీ! వాడొక లోఫర్ అని తెలిసిననాడే వాడిసంగతి మనం అరుణకు చెప్పి ఉండవలసింది. అప్పుడది బాధపడుతుందేమోనని మానేశాం. ఇప్పుడేమో పరిస్థితి చెయిజారి పోయింది'' గొంతు పెగల్చుకొని అంది సుజాత!

''లేదు సుజీ! ఆనాటికే అరుణ మన మాట వినే పరిధి దాటిపోయింది. అదొక వెర్రి ఆకర్షణలో ఉంది. ఎవరిమాట వినదు చెప్పినా చెడేది మనమే! ఇదంతా ఆలోచించే నేనానాడు అరుణకు ఈ విషయంచెప్పలేదు. ప్రేమే అను లేదా ఆకర్షణగాని,వ్యామోహం గాని చాలా బలీయంగా ఉంది అరుణకు వాడిమీద !నీకు ఈనాటి వరకు, నాకుకొన్ని రోజుల క్రితంవరకు తెలీదుగాని, అందరికి తెలుసు వీళ్ల విషయం.'' అంది రజని !

ఇద్దరూ మౌనంగా యిల్లు చేరారు.

ముందు హాలులో కూర్చొని నిరంజన్, విక్టర్ ఏదో మాట్లాడుకున్నారు.

సుజాతను చూడగానే విక్టర్ మొహం వికసించింది.

''హలో... బహుకాల దర్శనం ...'' అన్నాడు పలకరింపుగా !

సుజాత చల్లగా మందహాసంచేసి, విక్టర్ వైపునుండి చూపు మరల్చుకొని ''పదవే నీ గదికి పోదాం...'' అంది రజనితో !

విక్టర్ చిన్నగా మూలిగి, ఏదోఅన్నాడు. అతనన్నదేదో వినిపించకపోయినా నిరంజన్ గట్టిగా నవ్వేశాడు.

వాళ్లేదో తమగురించే మాట్లాడుకుని నవ్వుకుంటూన్నట్లు అనుమానంవేసి ఆడ పిల్లలిద్దరూ ఉడికిపోయారు !

''ఏమిటి మీ ఉద్దేశం ...'' అంటూ ఉక్రోషంగా పైటచెంగు నడుమున బిగించింది రజని !

''అలా గట్టిగా అడుగు ...'' సుజాత సపోర్టు !

''వెనుకటికి మీలాంటివాడే ఏదో అంటే, భుజాలు తడుముకున్నాట్ట! మీ గురించే మాట్లాడుకోవడానికి... మాకు వేరే పనేం లేదనుకున్నావా ?'' అన్నాడు విక్టర్!

''బాగా చెప్పావ్ !'' నిరంజన్ అతని మాటలకు వంతపాడాడు.

''మీరిద్దరూ నన్ను చూసి నవ్వుకో లేదూ ?'' రజని తీక్షణంగా అడిగింది.

బుద్ధిమంతుల్లా అడ్డంగా తలలాడించారు ఇద్దరూ !

''అయితే నన్నుచూశా ?'' సుజాత అడిగింది.

''ఎంతమాట! అంత ధైర్యం ఎవరికుంది. నామట్టుకు నాకు లేదు.'' అని నిరంజన్‌తో... ''నీకో ?'' అంటూ అడిగాడు విక్టర్ !

''నాకసలే లేదు'' నిరంజన్ టక్కున అన్నాడు.

''అలా రండి దారికి. మీ వెటకారమంతా మా చదువులగురించేగా! మహా మీరే చదివారు. గొప్ప చదువులు...'' అంది రజని సాగదీస్తూ!

విక్టర్ మాట్లాడకుండా నిరంజన్ వైపు చూచి 'ఏమిటి సంగతన్నట్లు...' తలాడించాడు.

''ఈవాళ కాలేజిలో, దాన్నెవడో ఏదో అనుంటాడు. ఆ కోపం మనమీద చూపిస్తున్నాది.మధ్యమనకెందుకు గొడవ.'' అన్నాడు, నిరంజన్!

రజని ఈ మాటలతో మరింతరెచ్చి పోయింది.

''నన్ననేవాడు యింకా పుట్టలేదు.'' రోషంగా, అంది!


''ఓహో; మాకు తెలీదులే...''అన్నాడు విక్టర్. వచ్చేనవ్వును పెదాలమధ్య బిగించి.

వాళ్లిద్దరూ. తమని ఆటపట్టిస్తున్నారని అర్ధమయింది, సుజాతకు!

''పదవే, పోదాం. వీళ్లతోమనకేమిటి?'' అంది.

''వీళ్ల అంతుతేల్చిగాని కదలను.'' అంటూ వాళ్లెదురుగా, సోఫాలోకూర్చుంది, రజని!

ఏంచేయాలో తోచక, నిలబడిపోయింది. సుజాత!



...మియా కూర్చోండి. మిత్రుండుకు సపోర్టు...'' అన్నాడు, విక్టర్!

"అదినాకు సపోర్టు రానక్కర్లేదు.'' రజని కోపంగా అంది.

"విన్నారుగా మీస్నేహితురాలి ఉవాచ! చివరికి ఆవిడకు మీ మీద కూడా నమ్మకం లేదు.'' విక్టర్ కవ్వింపుగా అన్నాడు.

"నమ్మకు, 'డివైడ్ అండ్ రూల్'అని. మనిద్దరి మధ్యతగవు పెట్టాలని బాబ్జీ ఎత్తు! అతనివమాటలు నమ్మకు.'' అంది, రజని!

"నమ్మిచెడిన వారులేరు.'' విక్టర్ సుజాతవైపు చూసి అన్నాడు.

సుజాత, నవ్వును బలవంతాన ఆపుకుని. చూపును యింటిచూరుమీద నిలిపింది.

"పిల్లివాళ మనతో కోరి తగువుతేవాలని చూస్తున్నారు. ఆడపిల్లలు. వాళ్లతో మన కేమిటి? పోదాం..రా!'' అన్నాడు,నిరంజన్!

"మనంసద్దుద్దేశంలోనే వెళ్లినా,వీళ్లలా అనుకోరు. ఓడిపోయి పారిపోయామను కుంటారు. కూర్చో!'' అన్నాడు, విక్టర్!

కానీ, నిరంజన్ వినలేదు... "ఏమో, బాబూ! నాకుటైమయింది. సమయానికి షాపు తెరవకపోతే. ఖాతాదార్లు వేరే కొట్టు చూసుకుంటారు. వస్తా.'' అనిలేచి, డ్రస్ చేసుకోవడానికి లోపలికివెళ్లాడు.

"ఈవాళ నీకు ఆఫీసు లేదా?''నిరంజన్ వెళ్లగానే అంది రజని. "మేం వచ్చేసరికి కాచుక్కూర్చున్నావ్?''

"శలవులో ఉన్నా ఇంకా! ఏదీనిన్ననేగా ఊరినుండి వచ్చాను. ఓసారి మీనాన్నగారిని చూడాలనిపించింది, వచ్చాను నీ కోసం రాలేదు?''

"నిజంగా నాన్నగారి కోసమే ?''

"లేక ఇంత అర్ధాంతరంగా మీరు కలే ఎగ్గొట్టి వస్తారని నేను కల గన్నానా ?'' అన్నాడు విక్టర్. తరువాత దొరికిపోయినట్లు నాలిక కొరుక్కున్నాడు, ఎవరూ చూడకుండా తల పక్కకు తిప్పి.

కానీ...రజని చూడనే చూసింది. "చల్లకొచ్చి ముంత దాయడమంటే యిదే నట !'' అంది నవ్వి.

సుజాతకు ఎటూ పాలుపోలేదు.

"కూర్చోవే ! ఎంతకని నిలబడతావు, పాపం'' అని, సుజాత రెక్కపట్టి తన పక్కనే కుర్చోపెట్టుకుంది రజని.

తమసోమా జ్యోతిర్గమయ

"దీనికీమధ్య చిరాకు, కోపం ఎక్కువౌ తున్నాయి. ఎప్పుడూ లేంది, పరధ్యానం ఒకటి. అడిగితే కారణం చెప్పడంలేదు నాకు. నువ్వయినా అడిగి తెలుసుకో'' అంది విక్టర్‌తో.

సుజాత రజని వైపు కోపంగా చూసింది." నువ్విలా మాట్లాడితే నేను వెళ్లిపోతాను.'' అని లేవబోతే రజని ఆమె చేయి పట్టుకుంది.

"మా బుజ్జివికదూ ! అలా అలిగి వెళ్లి పోకు. తరువాత నువ్వెళ్లిపోవడానికి కారణం నేనేనని ఎవర్తైనా నన్ను తిట్టుకుంటారు'' అంది విక్టర్ వైపు చూసి నవ్వి.

ఇంతలో బట్టలు మార్చుకొని వచ్చాడు నిరంజన్.

"నేను వెళ్తున్నాను. సాయంత్రం షాపు వైపు రా.'' అన్నాడు విక్టర్‌తో.

బ్రెడ్ హల్వా

కావలసిన వస్తువులు : నాన్ రొట్టి ముక్కలు 6, పంచదార పావుకిలో, పాలు పావు లీటరు, డాల్డా 150 గ్రాములు, తగినంత ఎండు ద్రాక్ష జీడిపప్పు, కాస్త మిఠాయి రంగు.

తయారుచేయు విధానము : మొదట రొట్టెను చిన్న తునకలుగా చేసి వుంచు కోవాలి తరువాత దళసరిగావున్న వెడల్పాటి గిన్నెలో మనం తీసుకొన్న డాల్డాలో సగభాగం వేసి వేడి చేసిన తరువాత తునకలుగా చేసిన రొట్టెను అందులో వేసి ఎరుపు రంగు వచ్చే వరకు వేయించాలి వాటిని తీసి ముందుగా కాచివుంచిన (పావు లీటరు) పాలలో వేసి నానబెట్టాలి. పావు కిలో పంచదారని ఒక కప్పు నీరు పోసి లేతపాకం తయారు చెయ్యాలి. వేడిగావున్న పాకంలో కొద్దిగా మిఠాయి రంగు వెయ్యాలి. పాలలో నానబెట్టిన బ్రెడ్‌ను పాకంలో వేసి మిగిలియున్న డాల్డా కొద్ది కొద్దిగా వేస్తూ దగ్గర పడేవరకూ త్రిప్పుతూ వుండాలి ముందుగా వేయించి పెట్టుకొన్న ఏండు ద్రాక్షను, జీడిపప్పును అందులో వేసి బాగా కలపుకోవాలి

— శ్రీమతి సాయిలీల చక్రవర్తి

నిరంజన్ వెళ్లిపోయిన తరువాత "క్షణంలో వస్తాను. మీరు మాట్లాడుతూ ఉండండి'' అని సుజాత వైపు చూసి "ఇదే అదననుకొని పారిపోయేవ్. కాళ్లు విరగొట్టి బాయిలర్‌లో పారేస్తాను జాగ్రత్త'' అని నవ్వి లోనికి వెళ్లింది రజని.

"వట్టి మొండి'' సుజాత విసుక్కుంది.

"ఎవరు నేనా ?'' విక్టర్ కంగారు పడ్డాడు.

"కాదులెండి...'' అని నవ్వి "బాగా సాగిందా, ప్రయాణం ?'' అని అడిగింది.

"బాగా జరిగినట్లే'' అని సుజాతవైపు సూటిగా చూసి "మీకు నా మీద బాగా కోపంగా ఉంది కదూ ?'' అని అడిగాడు.

"నాకు ఎవరి మీదా కోపం రాదు.''

"బ్రతికించారు'' అని తృప్తిగా గాలి పీల్చుకొని "ఊరికి వెళ్లానన్న మాటేగాని మనసంతా యిక్కడే ఉంది.'' వోరగా చూస్తూ అన్నాడు.

అతని మాటలుఒకవైపు సంతోషాన్ని కలిగిస్తున్నా మనసులో మాత్రం బెదురుగానే ఉంది.

విక్టర్ ఆమెవైపు సూటిగా చూసి అన్నాడు: "ఒక్కమాట అడుగుతాను నిజం చెప్తారు కదూ!''

సుజాత తలెత్తి ఏమిటన్నట్లుచూసింది

"అదే...'' అని క్షణం తటపటాయించి "అదే... అదే...'' అంటూ నీళ్లునమిలాడు

అతని అవస్థకు ఆమె చిన్నగా నవ్వు కుంది. అది గమనించి అన్నాడు విక్టర్. . "నాకు నోటమాట రావటంలేదు. అది మీకు నవ్వులాటగా ఉంది.''

"ఏదో చెప్పబోతూ ఆపేశారు...'' సుజాత గుర్తు చేసింది.

"అదే...'' అని మళ్లీ అని "ప్లీజ్... అర్ధం చేసుకోలేరా?'' అన్నాడు.

"ఊహు...'' సుజాత తలాడించింది.

"కాస్త ప్రయత్నించండి...''

సుజాత రెప్పలు తాటించి, ఆలోచిస్తు నట్లు అభినయించి, అంది "ప్రయత్నిం చాను. ఊహుఁ''

"ఒక్క పిసరుకూడా'' అభ్యర్థించాడు.

"రవ్వంతయినా అర్ధం కావటంలేదు'' అని నవ్వింది.

"గట్టి చిక్కే వచ్చి పడింది'' విక్టర్

తలగోక్కున్నాడు. "మీకెలా చెప్పాలో తెలీడంలేదు, నాకు"

"చూడండి. ఒక్కమాట" సుజాత అంది.

"మిమ్మల్నే చూస్తున్నానులెండి. ఆ మాటేదో చెప్పండి."

"అదే..." సుజాత సిగ్గుపడింది. "మీరు నన్నలా మన్నించకండి. నాకు అదోలా ఉంది"

విక్టర్ ఎగిరి గంతేసినంత పని చేసి చుట్టూ చూసి సర్దుక్కూర్చున్నాడు. "ఆహా ఎంత సౌభాగ్యం. అర్థంకావటంలేదంటూనే అర్థం చేసుకున్నారు. ఇహ నాకు నిశ్చింత. ఇంతకాలం ఒకటే మధన. మీ మనసు తెలీక..."

అది ఎద్దన్నాను.

"ఒక్కసారిగా మార్చలేను. ప్రయత్నిస్తాను" నవ్వి "మొన్న దేవుడికి దండం పెట్టుకున్నాను. నా కోరిక నెరవేరితే కొబ్బరికాయ కొడతానని. సాయంత్రం చేయాలావని!" అన్నాడు.

సుజాత సిగ్గుపడి తలదించుకుంది. "మీరు దేముడికి కొబ్బరికాయ కొడతారా" అడిగింది.

"ఎటూ మనం తినేదేగా... కొడితే ఏం పోయింది" అన్నాడు విక్టర్!

"ఏమిటి కొట్టడమంటున్నావ్! కొంప దీసి మీరిద్దరూ అప్పుడే తగూపడలేదు కదా" అంటూ వచ్చింది రజని. ట్రేలో బిస్కత్తులు... కాఫీ కప్పులతో!

"ఇదంతా దేనికే..." అంది సుజాత ఇబ్బందిగా!

"అంతా నీవక్కర్తికే కాదులే! మాకూ వాటా వుంది. కబుర్లు చెప్పక కానియ్ ముందు." అంది రజని సుజాత సరసనే కూర్చుంటూ!

విక్టర్ రెండు బిస్కత్తులు అందుకొని "నావాగాలంగా మీకెందుకు ట్రైం వేస్టు. నేను వెళ్తానుగాని మీరు చదువుకోండి" అంటూ లేచాడు.

"వెళ్లొచ్చులే! ముందు కాఫీ తీసుకో" అంది రజని!

"అయ్యో కాఫీ తాగకుండా వెళ్తానా" అని కప్పు అందుకొని ఒక్క గుక్కలో ఖాళీచేసి "నాన్నగారితో చెప్పు... వచ్చి వెళ్లానని." అని గుమ్మంవైపు రెండడుగులు వేసి వెనక్కి తిరిగి.

"వెళ్తాను" అన్నాడు సుజాతవైపు చూసి.

"వెళ్తానుకాదు ... 'వెళ్లొస్తాను' అనాలి" అంది రజని.

సుజాత మౌనంగా తల ఊపింది.

విక్టర్ వెళ్లిపోయిన తరువాత స్నేహితురాళ్లిద్దరూ అనాలోచితంగా నవ్వుకున్నారు.

"ఎందుకే ఆనవ్వు" అడిగింది సుజాత!

"పాపం. వెళ్లలేకపోయాడు ఉండమనలేకపోయావా ?"

"ఏడ్చావులే... నోర్మూయ్యి!"

రజని నవ్వింది "నోరు మూసుకునే... అంతా చూశానులే!"

"ఏమిటి చూశావు నీ బొంద!"

"కొబ్బరికాయలు కొడతానంటున్నాడేమిటో సంగతి వరమిచ్చేశావా ?"

సుజాత తెల్లబోయి చూసింది.

"అలా తెల్లబోకు. అదొక్కటే వినపడింది నాకు. మిగిలినవేం వినలేదులే!" అని ఆగి... "ఇదెక్కడికి దారితీస్తుందో చూడాలి" అంది స్వగతంలా!

"నీ కబుర్లకేంగాని పద నీ గదిలోనికి. చదువుకుందాం" అంది సుజాత!

"చదివితే తలకెక్కుతుందంటావా ?"

"ఎందుకు ఎక్కదు ?"

"ఏమో నీకే తెలియాలి. అయినా ఇప్పుడు నాకు పుస్తకం ముట్టాలని లేదు. వాటి గొడవ అలా ఉంచు. ఏమంటారు నీ గురువుగారు" అడిగింది రజని. సుజాత మెడ చుట్టూ చేయివేసి.

"నువ్విలా మాట్లాడితే నేను వెళ్లిపోతాను." సుజాత కటువుగా అంది.

రజని నిట్టూర్చింది. "ఏం స్నేహాలో ఏమిటో! మనసు విప్పి చెప్పుకోరు కదా! అంతా దాపరికమే" అని "అయితే నా మీద నీకూ నమ్మకం లేదన్న మాటే" అంది.

"నిన్ను నమ్మకపోతే నన్ను నేనే నమ్ముకోలేనే!" సుజాత రజని బుగ్గ మీద చిటిక వేసి అంది.

"కబుర్లకేంలే. అందరూ చెప్తారు" రజని మూతి ముడుచుకుంది.

"మా బంగారు కొండవి కదూ" సుజాత బ్రతిమాలింది.

"అయితే చెప్పు. ఎంతవరకూ వచ్చింది బండి."

సుజాత సిగ్గుపడింది..."నీకు తెలీదా?" అంది.

"తెలుసులేవోయ్! అతగాడితో చిలకలా కబుర్లుచెప్పి నీ సిగ్గంతా నా దగ్గరే ఒలకబోస్తున్నావ్!" అంది పరిహాసంగా రజని.


సుజాత స్నేహితురాలి కళ్లలోకి చూసి పేలవంగా నవ్వింది.

రజని సుజాతను తన రెండు చేతులతో పెనవేసి అంది.

"నిన్ను నిజంగా అభినందిస్తున్నానే. నీ ధైర్యానికి నా జోహార్లు! అంతేకాదు... విక్టర్ అంటే ఎవరనుకున్నావ్ శేఖర్లాంటివాడు కాడు. విక్టర్కు వ్యక్తిత్వముంది, మంచి మనసుంది. అన్నిటికి మించి పరిపూర్ణమైన మానవత్వముంది. నీ నిర్ణయం ముందు కల్లోలం లేపుతుంది, నీ చుట్టూ. ధైర్యంగా ఎదిరించు. ఒక్క అడుగు కూడా వెనక్కి వేయకు. ఈ నాటి యువతరానికి ప్రతీకగా నిలిచి నీ ఆదర్శాన్ని సార్థకం చేసుకో. నీకు నా సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుంది."

సుజాత రజని వైపు తన్మయంగా చూస్తూ తృప్తిగా గాలి పీల్చుకుంది.

రామం బట్టలకొట్టు పనిలోచేరి రెండు నెలలు కావస్తున్నది. మురళి నాటకాలంటూ అసలు యింటిపట్టున ఉండటమే లేదు. వెనుకింటి డాబా అబ్బాయిగాని, శేఖర్ గాని ఈ మధ్యలో ప్రేమ పాఠాలు చెప్పే ప్రయత్నాలు చెయ్యలేదు. శేఖర్ ఏమీ జరగనట్లే



అరుణతో మామూలుగానే ఉంటున్నాడు.
'దగ్గరపడుతున్నాయి పడిపోయాయి' అనుకున్న పరీక్షలు రానే వచ్చాయి. వచ్చినంత వేగంగానూ వెళ్లిపోయాయి. గాలి దుమారం తగ్గినట్లు విద్యార్థులంతా తేలిక పడ్డారు.
అంతా బాగానేఉన్నా ఎండలు మాత్రం మండిపడుతున్నాయి.
పగలంతా ఇళ్లలో దాక్కొని, సాయంత్ర కాగానే చల్లగాలికోసం జనాలు సముద్ర తీరాన్ని చేరుకుంటున్నారు గుంపులు గుంపులుగా!

తమసోమా జ్యోతిర్గమయ

అటువంటి సాయంత్రాలలో ఒకనాటి సాయంత్రం.

అంతటా ఒకటే రొద. సందడి.

తినుబండారా లమ్ముకునేవారి కేకలు చిన్నపిల్లల కేరింతలు, తల్లుల హెచ్చరికల పెద్దవాళ్ళ పలకరింపులు, చిన్నవాళ్ళ పరిహాసాలు.

వీటన్నిటికీ కొంచెం ఎడంగా ఇసుకలో కూర్చున్నారు, విక్టర్... సుజాత!

గాలికి చిలిపిగా ఆమె వదనం మీద పారాడుతున్న ముంగుర్లను తదేకంగా చూస్తున్నాడతను.

ఇసుకలో వేళ్ళు దూర్చి, అర్ధనిమీలిత నేత్రాలతో ఆలోచిస్తున్నదో, అవలోకిస్తున్నదో తెలిని స్థితిలో ఆమె.

మాటలే కరువైనట్లు వారిద్దరి మధ్య అలముకున్న మౌనం.

సాయంకాలపు నీలి నీడలు క్రమేపి చిక్కబడుతున్నవేళ... బిల, బిలమంటూ బీచ్ లైట్లు ఒక్కసారిగా వెలిగాయి.

తలెత్తి తనవైపే తదేకంగా చూస్తున్న విక్టర్‌ను చూసి పల్చగా నవ్వింది సుజాత.

''ఇంతసేపటికి గుర్తువచ్చానన్నమాట'' నవ్వాడు.

''మర్చిపోయినదెపుడు ?''

కొన్ని క్షణాలపాటు ఒకరి చూపులలో వొకరు—

''ఇంకా. ఒకసంవత్సరం. అంటె మూడువందల అరవై అయిదు రోజులు. ఆగాలి'' అతను నిట్టూర్చాడు.

''ఒక్కసంవత్సరమేగా!'' గాలికి ప్రాణం వచ్చి గలగలమనట్లు నవ్వింది.ఆమె!

''నాకు క్షణమొక యుగంలా ఉంది...''

''ఎన్నియుగాలైనా. క్షణాల్లా గడిచి పోతాయి నాకు, మీసన్నిధిలో!''

''అలాగా...''నవ్వాడు...

''చీకటిపడింది. ఇకవెళ్దాం...''సుజాత అంది, కూర్చున్నచోటినుండి ఒక్కపిసరు కదలకుండా.

''వెళ్దాం. కానీ. ఒక్కషరతు...''

''ఆజ్ఞ...''

''మళ్ళీ రేపుయిదే వేళకు. రావాలి.''

''వస్తాను, వీలుపడితే నేనే వచ్చేస్తాను. మీయింటికి!''

సమస్య

ఆ వైపు —
ప్రేమా, ప్రేయసీ, కన్నీళ్ళూ
ఈ వైపు —
అమ్మా, నాన్నా, కన్నీళ్ళూ
మరో వైపు —
అందం, ఆనందం, స్వర్గం
ఇంకో వైపు —
కట్నం, ఆశా, నరకం
ఎవరిని వదులుకోను ?
ఎవరిని ఎన్నుకోను ?

— దిగదారి కోదండరామయ్య

''మానాన్నగారిని అతిమించి తనాన్ని అపార్థం చేసుకోకండి. కోపంవస్తే ఆయన్ని ఆపడం కష్టం...''

''అంటే. క్రరపుచ్చుకు నావెంటపడతారంటావా?''

''కచ్చితంగా చెప్పలేను. పోనీ. వోసారి టెస్టు చేసి మాడకూడదూ!''

''ఇప్పుడేవద్దులే...''విక్టర్ అన్నాడు. ''ఆరోజు ఎలానూ వస్తుంది. ముందే తొందరెందుకు.!''

''ఆరోజు ఎప్పుడు వచ్చినా. నాకు భయంగానేఉంది...''

''మొత్తం మీద ఆడదాన్ననిపించుకున్నావు.''

''ఆడపుట్టుకపుట్టి ఇంకేమని పించుకోను?''

ఇద్దరూ నవ్వుకున్నారు.

''చీకటి పడింది .''మళ్ళీగుర్తుచేసింది, సుజాత!

''లైట్లువెలుగుతున్నాయిలే...''

''నేను వెళ్ళాలి...'' అని. ... నవ్వి ...
''వెళ్దామా.''అంటూ లేచింది.

''వోకే. నేను రెడీ!'' విక్టర్ కూడా హుషారుగా లేచాడు.

సుజాత ఆశ్చర్యపోయింది. ''ఎక్కడికను కుంటున్నారు?''

''నీయిష్టం.. ఎక్కడికయినా సరే!''


''నేను మాయింటికి. మీరు మీగూటికి'' నవ్వింది.

''అంతేనా '' విక్టర్ నీరుగారిపోయాడు.

ఆమెను బస్సెక్కించి, ఒ స్కూటరు స్టార్టుచేశాడు... (ఇంకాఉంది

డాబా ఇల్లు

ప్రయాగ రామకృష్ణ



-సన్నగా చీకటి.

వరండాలోకి నడిచి గోడ పట్టుకు నిలువుగా వున్న చువ్వమీద చేతులానిచ్చి చూస్తూ నిలబడింది రత్న.

ఎదురుగా ఎంత పెద్ద మేడో.

ఇంటిముందు కావాలని ఎవరో నిలబెట్టినట్టు అంతెత్తు పెరిగిన అశోక వృక్షాలు, గుప్పెట్లల్లాంటి కార్లు.

చాలసేపు అలాగే చూస్తూ నిలబడింది రత్న.

'నాన్నారు ఇప్పుడే వస్తాను ఒక్క క్షణం ప్లీజ్'

రత్న అటే చూస్తోంది అతను కారులోంచి కిందకు దిగి లోపలికి వెళ్తూ వాళ్ల నాన్నగారితో అంటున్నాడు

'ఉంటారులే హడావిడేం లేదు నువ్వు ముందు టిఫిన్ చేసి వెళ్ళువుగాని రా' అంటోంది వాళ్లమ్మ మేడమీద నుంచి.

ఆ అబ్బాయి పేరు 'రవి' కాబోలు.

నిన్న ఎవరో ఆ పేరు పెట్టి పిలుస్తున్నారు

'రత్నా, నడిమింట్లో ఇంకా దీపం పెట్టలేదూ' అమ్మ వంటింట్లోంచి అరుస్తోంది

'వస్తున్నాను అమ్మా' అంటూ వెళ్ళి లాంతరు ముందేసుకుని తుడుస్తోంది

'ఎంచక్కా రవీ వాళ్లింట్లో అంతే ఇంటినిండా దీపాలే' మనసులోనే అనుకుంది రత్న

రత్న గుండెల్లో గుబులు.

ఏవేవో ఆలోచనలు

అమ్మ నాన్న తనుగాక ఇంకా ముగ్గురు పిల్లలు. నాన్నగారికి నాలుగునెలలకోసారి జీతం ఇస్తారు అదేం ఉద్యోగమో మరి నాన్నగారు మంచివాడని అందరూ అంటారు కాని, మూణ్ణెల్లకో ఊరు మారుస్తుంటారు అయన్ని ఏ ఊళ్ళోనూ శాంతంగా జీవితాన్ని గడపనివ్వరు. నాన్నగారు మొన్నటివరకు కనగాల స్కూలుకి హెడ్మాస్టర్‌గా వుండేవారు. ఇప్పుడు మళ్ళీ ఇంతలోనే మార్పు. ఏ ఊళ్ళోనూ సొంతంగా ఒక్క సంవత్సరమైనా పని చెయ్యనివ్వడంలేదు ఆయన్ని.

ఓ ఊళ్ళో మునసబునుంచి పారిపోవాల్సొచ్చింది. వాళ్ళబ్బాయిని పాస్ చేయించనందుకు.

మరో ఊళ్ళో అయితే స్కూల్లో పేకాటాడుకోనివ్వడంలేదని ఆ ఊరి మోతుబరి రైతులంతా కలిసి పట్టుబట్టి పట్నమెళ్ళి నాన్నగారిని ట్రాన్స్‌ఫర్ చేయించారు. ఇలా ఏదో ఒక మిషమీద ... మరిప్పుడిక్కడ్నించి ఇంకెక్కడికెళ్ళాలో ...

వీటివేటికి భయపడలేదు నాన్నగారు కాని అమ్మే అంటుంది అప్పుడప్పుడు. 'పోనీ మీకు మాత్రం అంత పట్టుదలేమిటండీ చూసి చూడకుండా పోకూడదూ' అని.

'ఏం చేసేందుకుండాలలా నా బాధ్యతేమిటో నాకుతెలును. పిల్లల్ని తిప్పి...

వలసినవాడ్ని నేను వాళ్ళు నాశనమై పోతూ వుంటే స్తూ పూరుకోలేను. ఈ ఇంగితం వాళ్ళకుండాలి నాకు కాదు'

ఆయన ఆదర్శాలు ఆయనవి

రత్న లాంతరు ముందేసుకుని పొగబారిన గ్లాసు తుడుస్తోంది, తుడిచి లాంతరు వెలిగిద్దామని అగ్గిపెట్టె తీసింది. అందులో ఒకేఒక పుల్లవుంది అదికూడ వెలిగినట్టే వెలిగి ఆరిపోయింది రత్నకేంచేయాలో తోచ లేదు ఇంట్లో ఇంకో అగ్గిపెట్టెకూడ వున్నట్టు లేదు. అలాగే లాంతరుముందేసుకుని కూర్చుంది

వెలిగి ఆరిపోయిన అగ్గిపుల్లమీద కోపం

సమయానికి ఇంకో అగ్గిపెట్టెకూడ ఇంట్లో లేనందుకు కోపం

కరెంటు లైట్లు లేకుండా ఎండా వాన గాలి ఏదిబడితే అది ధారాళంగా ఇంట్లో కొచ్చేటట్టు ఇల్లు కట్టిన ఇందుకు ఇంటాయన మీద కోపం.

తన మీద తనకే కోపం.

తన చదువు మధ్యలోనే ఆగిపోయింది. నిండా స్కూలుఫైనలు కూడ కాకుండానే చదువు మానిపించే రోజున తనేమైనా అనుకుంటుందని బోలెడు కష్టాలు సుఖాలు కలబోసి ఇంత పెద్దకూడిక చెప్పింది అమ్మ. తనేం మాట్లాడలేదు ఎనిమిదవ తరగతితోనే ఆగిపోయింది తన చదువు. ఆగిపోయి కూడ మూడేళ్ళవుతోంది. ఇప్పుడు తనకు పదహారేళ్ళు. ఈ మూడేళ్లనుంచీ తనకు తెలికుండానే జీవితంతో రాజీ పడటం అలవాటైంది.

నాన్నగారు ఈ ఊరు బదిలీ అయివచ్చిన తరువాత రాజారావుగారు ఈ ఇల్లు చూపించారు పాతిక రూపాయలకి. అంతకు మును పెవరూ ఈ ఇంట్లో వున్నట్టులేదు. పాడు బడ్డట్టుంది. కాని, పాతిక రూపాయలకు ఇంతకుమించి మరో ఇల్లేదీ ఈ ఊళ్ళో దొరకదని తేలిన తరువాత ఈ ఇంట్లోనే చేరక తప్పిందికాదు రాజారావుగారు ఇలాంటి ఇంట్లోనే వుంటున్నార్ట ముప్ఫయి రూపాయలు అద్దిచ్చి. 'తప్పదమ్మా సర్దుకోవాలి అంతే' అన్నారు ఆయనా నాన్నగారి స్కూల్లోనే పనిచేస్తున్నారు చేరిన మొదటి రోజునే చూసింది తను ఇంటెదురిడాబాని.

ఈ ఇంటికి ఆయింటికి ఎంత తేడాయో ఆ యింట్లో వుంటున్న రవీవాళ్ళనాన్నగారు పెద్ద ఆఫీసర్ట, రాజారావుగారే చెప్పారు

'ఆయనీ వూరొచ్చి నాలుగేళ్లే అయినా, ఊరు ఊరంతా ఇప్పుడు ఆయన చేతులో వుందిట ఆయన్ను కాదనుకుని ఊళ్ళోనూ, ఊరికి చుట్టుపక్కలా ఏ కాంట్రాక్టరు నాలుగు డబ్బులు చేసుకోలేడ్ట. ఊళ్ళో తోడ్లన్నీ ఆయనవి ఊరి చివర కాలవమీద వంతెనా యనవి ఊరవతల ఊరు రెండుగా చీలిపోయేచోట వున్న సరుగుడు చెట్లాయనవి అయితే సర్కారు నెంబర్లుంటాయి వాటి మొహాన గాటు పెట్టి ఎక్కడో. అందువల్ల అవి ప్రభుత్వంవాళ్ళవని నామకా అనుకోవాలి మనం. కాని, పాపం వాటిని ఆయన తనసొంత

వాటికంటే మిన్నగాచూసుకుంటాడు' రాజారావుగారు యింకా ఏవేవో చాలా చాల చెప్పారు.

'ఇంకా దీపం వెలిగించటం కాలేదుటే'

రత్న ఉలిక్కిపడింది.

'లేదు. అగ్గి పెట్లెలో పుల్లలయిపోయాయి'

'బాగానే వుంది. మరిందాకటి నుంచీ నువ్వేంచేస్తున్నట్లు.'

తనేం సమాధానం చెప్పలేదు వంటింట్లో వున్న కోడుగుడ్డు దీపం తీసుకొచ్చి రెండు గదులకీ మధ్యన మండిగంమీద పెట్టింది.

రత్న వీధిగుమ్మంలోకొచ్చి నిలబడింది. ఎవరన్నా వచ్చి కబుర్లు చెప్తే బాగుండు. పోనీ, తనే వెళితే. ఎదురింటి వాళ్ళింటికెళ్దామనుంది. కాని, ముక్కూ మొహం తెలియకుండా ఎలా వెళ్తాం.

తను చూడనేలేదు రాజారావుగార్ని. ఆయనొచ్చి 'నాన్నగారున్నారా అమ్మా' అని అడిగేంతవరకూ.

'లేరండీ. ఇప్పుడే అలా దేవాలయంవరకూ వెళ్ళొస్తానని వెళ్ళారు'

'సరే' వెనక్కి తిరిగి వెళ్ళిపోతూ 'ఏమిటమ్మా అంత పరధ్యానం' అన్నారు. నవ్వి వూరుకుంది రత్న.

'కూర్చోండి ఇప్పుడే వచ్చేస్తారు.'

'ఆ యిల్లు, ఆ యింటిముందు చెట్లు, పిలిస్తే పలికే నౌకర్లు అంతడబ్బు అదృష్టం కదండీ' అంది ఎదురింటి డాబావైపు చూపిస్తూ రత్న చిన్నపిల్లలా అమాయకంగా.

రాజారావుగారు నవ్వుకున్నారు.

'నిజమేనమ్మా నవ్వుగా రివటలా వుంటాడాయన చూడడానికి కాని కళ్ళతో నవ్వుతున్నాడో, పిడికిలితో ఎదుటివాడి ప్రాణాల్ని బిగిస్తున్నాడో తెలీదు మనకు. నిన్న మొన్నటివరకూ సన్నకారు రైతులకి, కూలీ జనానికి వందలకు వందలు అప్పులిచ్చేది వాళ్ళావిడ. పాపం పుణ్యాత్మురాలు పదిచ్చి వందకు రాయించుకున్నా అవసరాలకు ఆదుకుంటుండేది. ఈ ఊరొచ్చాకనే పంటకాలవ దగ్గర పదెకరాల మాగాణిపొలము రెండెకరాలు మెట్టపొలము కొన్నాడు వాళ్ళాయన ఆవిడ పేరున. ఇప్పుడెవరన్నా అడిగితే అది తన పుట్టింటి పసుపుకుంకుమంటుందావిడ.

అమాయకజన్మం. గొర్రెల్లాంటివాళ్ళు. ఏదిచెప్పినా నమ్ముతారు. నమ్మకం అలాంటిది,

రత్నకు పూర్తిగా అర్థంగాకపోయినా అసలేదో అర్థమైంది. ఈ ఊళ్లోకూడ ఎక్కువరోజులుండొమన్న నమ్మకం సన్నగిల్లుతోంది ఏందుకోనని.

'అమ్మా ఏట్లాగొట్టా డబ్బు సంపాదించాలీ అనుకోవాలేగాని సవాలక్ష మార్గాలు. అలా అనుకునేవాళ్ళు ఏ ఒక్కదాన్నీ విడిచిపెట్టరు ఉచ్చం నీచం తేడా వుండదు వాళ్ళకి. పాపభీతి నీకు నాకు వాళ్ళకేమిటి.'

'నిజమే'

నాన్నగారు ఎంతసేపటికి రాకపోవడంచూసి రాజారావుగారు వెళ్ళిపోయారు.

రత్నకంతా అయోమయంగా వుంది.

గాలి విసురుకి చెట్లు ఆకులు రాలి కింద పడ్డాయి.

ఎండిన ఆకులు కింద పడితే అదోరకమైన చప్పుడు.

లేచి, నడిమింట్లోకెళ్ళింది.

దీపానికి దగ్గరగా వెళ్ళికూర్చుంది.

దీపం వెలుతురులో గోడ మీద తన నీడ తను కదుల్తున్నప్పుడల్లా అదీ కదుల్తోంది.

ఇంతలో మళ్ళీ ఏదో అలికిడి. వెళ్ళి చూసింది — నాన్నగారొచ్చారు.

వస్తూనే అమ్మను పిలిచి నీతినియమాలు పూర్వజన్మసుకృతాలు. అవి ఒకళ్ళు చెప్తే అబ్బేవికావు. ఎవరికివాళ్ళు ఆలోచించుకోవాల్సినవి. పిల్లి పాలు తాగుతూ తననెవరూ చూడలేదనుకుంటుంది. మన బతుకులూ అలాగే యేడ్చాయి. తెలిసికూడ తప్పు చేయడం. తెలిసి చేసినా తెలియక చేసినా ప్రతి తప్పు తన మూల్యం మాత్రం ముక్కు పిండి మరీ వసూలు చేస్తుంది.

అవినీతితో లక్షలు సంపాదించొచ్చు. అస్తున్నవాళ్ళు నీవెంట ఓహో అని వది మంది తిరగొచ్చు. కాని, అదంతా బూటకం వర్షిస్తాయి. చెడు మనిషిని ఇట్టే ఆకర్షిస్తుంది. ఉచ్చులాంటిదది. వేలు లక్షలు సంపాదిస్తాం. కాని ఏమిటి లాభం. వున్నట్టుండి నిన్నూ నీ పరువుని నట్టేట ముంచి ఎంచక్కా ఎగిరిపోతాయని ఏదో ఓ రోజున.

అందుకే నీతిగా బతకండ్రా అనడం.

నీతిగా బతికి తినే ముద్ద పిడికెడే కావచ్చు. పంచభక్ష్య పరమాన్నాలు కాకపోవచ్చు కాని, అదే ఒంటబట్టేది, నిన్ను మనిషిగా నిలబెట్టేది నాన్న ఆవేశంగా చెప్తుంటే రత్న ఆయన ముఖంలోకి చూస్తోంది.

'ఎవరికీ జీతాలు బకాయిలు వుండటానికి వీల్లేదన్నార్ట. ప్రభుత్వం హుకుంకూడ జారీ చేసింది. అందుకు సంబంధించిన కాగితాలేవోకూడ సాయంత్రం టపాలో స్కూలుకొచ్చాయి. ఇంక ఫర్వాలేదు' అన్నారు నాన్న అమ్మతో.

అమ్మను చూడాలప్పుడు మీరు — ఆ కళ్లల్లో ఎంత వెలుగో.

నాన్న భోంచేసొచ్చి చాపమీద కూర్చుని భజగోవింద శ్లోకాలు చదువుకుంటుంటే మళ్ళీ రాజారావుగారొచ్చారు వస్తూనే 'ఇది మీకు తెలుసా? మీ ఎదురింటి ఇంజనీరుగార్ని ఉద్యోగంనుంచి తీసేసార్ట. ప్రభుత్వం వారు పసిగట్టి ఇల్లు సోదాచేస్తే కొంత డబ్బు, బంగారము ప్రామిసరీ నోట్లు, ఇంకేవేవో దొరికాయంటున్నారు. అయినా ఏన్నాళ్ళు సాగుతాయి చెప్పండి ఆటలు' అని వచ్చి దగ్గరగా చాపమీద కూర్చున్నారు.

నిజమే! రాజు తలచుకుంటే దెబ్బలకు కొదావా

మరునాడు తెల్లారి చూస్తే ఎదురింటి డాబా వెలతెలపోతోంది

రోజూ అక్కడ పడిగాపులుగాచే మనుషులేరిప్పుడు

పడిపడి దణ్ణాలు పెట్టేవారు అంతకంటే లేరు.

ఇంటి ముందు కార్లు లేవు; పోలీసు వారు తప్ప

రత్న నవ్వుకుని దభాలున తలుపేసుకుని లోపలికెళ్ళింది.

ఎదురింటి డాబాకన్నా తన ఇల్లే బాగుంది తనకిప్పుడు.

వారఫలం

— మహేష్ —

29–7–1977 శుక్రవారం మొదలు
4–8–1977 గురువారం వరకు

మేషం:— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది.

వృషభం: — నూతన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనంగల వ్యక్తులను కల్సుకొంటారు సాహసిక వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిథునం— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. అలంకార వస్తువులు కొంటారు.

కర్కాటకం.— మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది, వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

సింహం:— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం ఆఖరులో ఫలితంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

కన్య:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది ప్రయాణాలు ఫలిస్తాయి అనవసరమైన ఇబ్బందులు కలుగుతాయి. ఎవరితోను వాద ప్రతివాదాలు తగవు భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

తుల.— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసివస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది

వృశ్చికం:— అనుకూలమైన వార్తలనువింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. విలాస వస్తువులు కొంటారు.

ధనుస్సు:— రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలోను ముఖ్యమైన వ్యక్తులనుకలుసుకొంటారు. మిత్రులకు సహాయం చేస్తారు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మీ మంచితనమేమీకు ఇబ్బందిని కలిగించగలదు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మకరం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో సాటివారిపోటీ తగ్గుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం.— వ్యతిరేకమైన వార్తలనువింటారు. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. నూతన వ్యవహారాలు లాభించగలవు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మీనం:— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో అనుకూల పరిస్థితి ఏర్పడగలదు. స్త్రీలకు కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది విలాస వస్తువులు కొంటారు.

హైదరాబాద్ నోట్ బుక్ — తిరుమల రామచంద్ర

గుర్రపుడెక్క మొక్కపై విశ్వవిద్యాలయం దాడి

హుసేన్‌సాగర్ అందాన్నేకాక, తక్కిన నీటి వనరులకు, పంటలకు ఘోరనష్టం కలిగిస్తున్న గుర్రపుడెక్క మొక్క అంతం చూడడానికి చివరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పూనుకోనవలసివచ్చింది. ఈ కలుపు మొక్కను రూపుమాపే రసాయనిక ప్రక్రియను కనుగొనడానికి రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం దాదాపు మూడున్నర లక్షల వ్యయంతో ఒక పథకం సిద్ధపరచారని జూన్ 30 వ్యవసాయశాఖామంత్రి శ్రీ చొక్కారావు విధానసభ ప్రశ్న సమయంలో తెలిపారు. ఈ పరిశోధన ఫలించాలని ఒకప్పుడు దేశమంతా వ్యాపించిన నాగజముడు నశించినట్టే ఈ గుర్రపుడెక్క మొక్క కూడా నశించాలని అందరూ కోరాలి.

పదహారేళ్ల "రంజని"

అక్కౌంటెంటు జనరల్ ఆఫీసు తెలుగు సాహితీ సమితి రంజని కి 16 ఏండ్లు నిండిన సందర్భంగా రవీంద్రభారతిలో జూన్ 29, 30, తేదీలలో ఉత్సవం ప్రేక్షక శ్రోతృరంజనంగా జరిగింది. తొలి నాటి సభను ప్రారంభించిన అక్కౌంటెంటు జనరల్ శ్రీ ఎన్. జి. సేన్ సంప్రదాయాన్ని కొత్త పద్ధతిలో ప్రదర్శించాలన్నారు. అధ్యక్షత వహించిన అంతర్జాతీయ తెలుగు సంస్థ డైరెక్టరు డాక్టర్ పోణంగి శ్రీరామ అప్పారావు రంజని కృషిని ప్రశంసించారు. ప్రారంభంలో రంజని అధ్యక్షుడు శ్రీ కె. కె మీనన్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ డి వి రావు నివేదిక అందజేసిన పిదప తెనాలి సత్యసాయి నాట్యమండలి వేమన నాటకం ప్రదర్శించింది ఈ నాటక రచయిత, దర్శకుడు శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యంశాస్త్రి విశ్వద (వర్తక) పాత్ర నిర్వహించారు శ్రీయుతులు కె సాంబశివరావు చౌదరి, అనవేమన, టి ఎస్. ఆర్. మూర్తి రాజగిరావు, కె. వి రాఘవరావు వేమన, శ్రీమతి విజయలక్ష్మి రాణీనరసమాంబ. విశ్వద పాత్ర ఎంత బాగా నిర్వహించినా, మగతనం కొట్టవచ్చినట్టు కనిపించింది. స్త్రీలు స్త్రీ పాత్రను ధరించడం సహజమైన ఈ రోజులలో ఇది విడ్డూరంగా ఉంటుంది. కూచిపూడివారి సంగీతివేరః రెండవ నాటి సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహించారు. రంజని దినదినాభివృద్ధి పొందాలని కోరారు. ఈ సందర్భంలో డాక్టర్ దివాకర్ల వెంకటావధానిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని ముఖ్యాతిథి రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఓ. జె. దివాన్ నిర్వహించారు. ఈనాడు గురుపూర్ణిమకావడం, నేటికి నేను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయి సంవత్సరంకావడం విశేషం ఈ విశేష దినంలో అవధానిగారి సన్మాన కార్యక్రమ నిర్వహణం తమద్వారా జరగడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నదన్నారు పిదప ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. తర్వాత శ్రోతలు ప్రేక్షకుల అకస్మాత్తుగా నాలుగు వందల ఏండ్లు వెనుకకు వెళ్లవలసివచ్చింది. కృష్ణరాయల భువన విజయం అవతరించింది కళ్ళెదుట. ప్రేక్షకులు ఆసక్తితో మెడలునిక్కించి చూచారు. ఇంతలో వందిమాగధుల కైవారాలతోవారు కృష్ణరాయలు వెంటదారి చూపుతూ తిమ్మరుసయ్య, అష్టదిగ్గజ కవులు ఏతెంచి భువన విజయం అలంకరించారు. దాదాపు రెండు గంటలసేపు వాద వివాదాలు, మను చరిత్ర అంకితోత్సవం, సమస్యాపూరణం, మున్నగు వాటితో రెండు నిమిషాలలాగ గడిచింది. ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు శ్రీ నూకల చినసత్యనారాయణ కృష్ణరాయల పాత్రను గంభీరంగా నిర్వహించారు తిమ్మరుసయ్యగా డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ పెద్దనగా డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, భట్టుమూర్తిగా శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, పింగళిసూరనగా శ్రీ ఉత్పల సత్యనారాయణాచార్యులు అయ్యలరాజు రామభద్రుడుగా శ్రీ కె. రాజన్నశాస్త్రి ముక్కు తిమ్మనగా శ్రీ అక్కిరాజు రామకృష్ణ, ధూర్జటిగా శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తి, మాదయ్యగారిమల్లనగా శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులు, తెనాలి రామకృష్ణుడుగా డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం చక్కగా అభినయించారు. చివరన రంజని సంస్థవారు కవులను కృష్ణదేవరాయల ద్వారా అర్ఘసూటు పదహార్లతో సన్మానించారు.

ఉపశ్రుతి

అదేమిటి పెద్దనగారు కృష్ణదేవరాయలుకు మనుచరిత్రం అంకితమిస్తూ అచ్చుపుస్తకం అందిస్తున్నారే ? అని ఆశ్చర్య పోయింది 13 ఏళ్ల అమ్మాయి, నూకల అపర్ణ. నీకుతోచిందివాళ్లకు తోచలేదు తల్లీ' అన్నారు పక్కన కూర్చున్న పెద్ద మనిషి.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

VOLTAS

జోలోన్®

కీటకసంహారి/తవిటిపురుగులనాశని

మీ ప్రత్తి పంట పెరుగుదలలో ప్రతి దశయందు ఈ క్రింద చూపబడిన హానికరమైన కీటకములనుండి రక్షణనిస్తుంది.



ఆకుముడత, ఆకు ఎండు మరియు పొలుసు పురుగు

మచ్చల పురుగు, హీలియోథిస్, గులాబి పురుగు, దాసరి పురుగు, పొలుసు పురుగు మరియు ముక్కు పురుగు.

మచ్చల పురుగు, గులాబి పురుగు, హీలియోథిస్, ఆకుచుట్టు పురుగు, దాశరి పురుగు, మరియు ఇతర ఆకుతిస్తు గొంగళి పురుగులు, ఎర్ర నల్లి, బూడిద నల్లి, ముక్కు పురుగు, పొలుసు పురుగు, ఆకు ముడత మరియు తవిటి పురుగు.

జోలోన్ ప్రత్తి పంటను రసం పీల్చే, ఆకునుతినే మరియు ప్రత్తి కాయలను నాశనముచేసే హానికరమైన కీటకముల నుండి శక్తివంతముగా రక్షణనిస్తుంది.

జోలోన్ చాల కాలము నిలిచి పని చేయుట వలన మరియు తెగుళ్లను శక్తివంతముగా అరికట్టుట వలన పొదుపు చేకూరుస్తుంది.

జోలోన్ వివిధ క్రిమికీటకాల సహజ శత్రువులకు హానిచేయదు మరియు తేనెటీగలకు నిరపాయమైనది.

జోలోన 35% ఇసి మరియు 4% పొడి రూపములలో లభిస్తోంది.

మీ అవసరములకు మీ జోలోన్ డీలరును కలుసుకోండి.

®జోలోన్ రోన్-పోలెంక్ ప్యారిస్ ఫ్రాన్స్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్క్



వోల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్
87/డి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003 (ఆం.ప్ర)

జోలోన్‌ను జల్లండి
క్రిమికీటకాల నుండి రక్షించండి.

VT 2285


అతి గాఢంగా పనిచేసే అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్ తామర, గజ్జి, దురదలు,
దద్దురులు ఇంకా ఇతర సాధారణ చర్మరోగాలను
అమోఘంగా నివారిస్తుంది.
ఈ రోజే ఒకటి కొనండి!
అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చ్ రోడ్డు
మద్రాసు 600 004.
మీ చర్మాన్ని
రక్షించుకోండి